



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 4 ఆదివారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 230

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur






## ఆసియా కప్ 2025 నిర్వహణ కష్టమే?




- పహెల్గాం ఉగ్రదాడి తర్వాత భారత క్రీడారంగంపై ప్రభావం
- క్రికెట్ సహా ఇతర క్రీడల్లో ద్వైపాక్షిక సిరీస్లు ఆడకూడదని ఇప్పటికే నిర్ణయం
- క్రికెట్లోనూ ఇరు ఇట్ల మధ్య సిరీస్లు జరగడం లేదు
- ఆసియా కప్ 2025ను వాయిదా వేసే ఛాన్స్ ఎక్కువే
- బంగ్లాదేశ్ పర్యటన కూడా రద్దు చేసే అవకాశం

**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

ఇమ్మూకశ్మీర్లోని పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశమంతా ఆందోళన వ్యక్తమైంది. -ఈ ఘటనలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పాకిస్థాన్ కీలక పాత్ర పోషించిందనే విమర్శలు వచ్చాయి. క్రీడా సంబంధాల పైనా ఆ ఎఫెక్ట్ పడనుందని.. క్రికెట్ సహా ఇతర క్రీడల్లో ద్వైపాక్షిక సిరీస్లు ఆడకూడదని ఇప్పటికే నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. క్రికెట్లోనూ ఇరు ఇట్ల మధ్య సిరీస్లు జరగడం లేదు. ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. ఈ విషయంలో ఐసీసీ రీడా దృష్టిపెట్టాలని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యానించారు. దీంతో ఆసియా కప్ 2025లోనూ భారత్ పాల్గొనడంపై ఇప్పుడు అనుమానాలు వెల్లువెత్తాయి. టోర్నీని వాయిదా వేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. "ఆసియా సాధారణంగా తటస్థ వేదిక పైనే నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంకా షెడ్యూల్ను ప్రతిభించలేదు. బంగ్లాదేశ్ సిరీస్ అనంతరం సెప్టెంబర్లో వేదికను నిర్ణయించే అవకాశం ఉంది. రాజా సమాచారం ప్రకారం ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ పాక్ ఆసియా కప్ సాధారణంగా తటస్థ వేదిక పైనే నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంకా షెడ్యూల్ను ప్రకటించలేదు. బంగ్లాదేశ్ సిరీస్ అనంతరం సెప్టెంబర్లో వేదికను నిర్ణయించే అవకాశం ఉంది. తాజా సమాచారం ప్రకారం ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత్ పాక్ల మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి దశలో నిర్వహించే అవకాశాలు తక్కువే' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి.

**బంగ్లా పర్యటన కూడా రద్దు!**

ఆగస్టులో బంగ్లాదేశ్తో మూడు వన్డేలు, మూడు టీ20లను ఆడేందుకు భారత్ అక్కడికి వెళ్లాల్సిఉంది. అయితే, బంగ్లా పర్యటనకూ టీమ్ ఇండియా వెళ్లే అవకాశం తక్కువేనని సమాచారం. "ఐసీసీ క్యాలెండర్ ఇయర్లో బంగ్లాదేశ్తో సిరీస్ను చోటుంది. కానీ, దానిని కొనసాగించే చాన్సు కనిపించడం లేదు. భారత్కు సంబంధించిన రాష్ట్రాలపై బంగ్లా నేత చేసిన వ్యాఖ్యలే దీనికి కారణమని తెలుస్తోంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.

## డాలర్కు షాక్!

- రోజు రోజుకూ బలపడుతున్న రూపాయి
- అమెరికన్ డాలర్పై తన సత్తా చాటిన రూపాయి
- పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్న విదేశీయులు
- మన షేర్లను విదేశీ పెట్టుబడులు దారులు కొనుగోలు
- భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

డాలర్కు షాక్ ఇచ్చిన రూపాయి.. లాభాల్లో రికార్డు.. కారణాలు ఇవే ఇంకా చెప్పాలంటే, ఏప్రిల్ నెలలో మన దేశం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లను సాధించింది. ఏకంగా రూ.2.37 లక్షల కోట్లు వసూలు కావడం నిజంగా గొప్ప విషయం భారతీయ రూపాయి శుక్రవారం అమెరికన్ డాలర్పై తన సత్తా చాటింది. దేశీయ స్టాక్ మార్కెట్లు మంచి లాభాలతో దూసుకుపోతుండటం, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడు తుండటం, అలాగే భారత్ , అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉండటంతో రూపాయి విలువ ఒక్కసారిగా పెరిగింది. ఇంకా చెప్పాలంటే, ఏప్రిల్ నెలలో మన దేశం రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లను సాధించింది. ఏకంగా రూ.2.37 లక్షల కోట్లు వసూలు కావడం నిజంగా గొప్ప విషయం. ఇది గత సంవత్సరం కంటే 12.6 శాతం ఎక్కువ. ఈ భారీ వసూళ్లు మన ఆర్థిక వ్యవస్థ ఎంత బలంగా ఉందో తెలియజేస్తున్నాయి. దీనివల్ల పెట్టుబడిదారుల్లో మరింత నమ్మకం పెరిగింది. భారత్ అంతేకాదు, విదేశీ పెట్టుబడిదారులు కూడా మన దేశంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏప్రిల్ 30, 2025న విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా రూ.50.57 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. మన దేశీయ పెట్టుబడిదారులు కూడా ఏమీ తక్కువ తినలేదు. వారు ఏకంగా రూ.1,792.15 కోట్ల విలువైన షేర్లను కొన్నారు. ఇది మన ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్నిచ్చింది. ప్రస్తుతం అమెరికా, చైనా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు కూడా సానుకూలంగా ఉండటంతో రూపాయి విలువ మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. వైసీపీ పరిస్థితి మారదా? ఈ అన్ని కారణాల వల్ల శుక్రవారం రూపాయి ఒక్కసారిగా 69 పైసలు పెరిగి, ఒక డాలర్కు రూ.83.85 వద్ద ట్రేడ్ అయింది. అంతకు ముందు రోజు ముగింపు ధర రూ.84.54గా ఉంది. రోజంతా రూపాయి విలువ రూ.83.76 నుంచి రూ.84.0025 మధ్యలో కదలాడింది. మొత్తానికి చూసుకుంటే..మన దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుండడం, పెట్టుబడులు బాగా వస్తుండటంతో రూపాయి తన పరుగును కొనసాగిస్తోంది. డాలర్తో పోలిస్తే రూపాయి బలం పుంజుకోవడం మన దేశ ఆర్థిక భవిష్యత్తుకు చాలా మంచి సంకేతంగా పరిగణించవచ్చు.

## గోవాలో ఘోరం ఆలయంలో తొక్కిసలాట

### ఆరుగురు భక్తుల దుర్మరణం

- గోవాలోని శ్రీలైరాయ్ ఆలయంలో వార్షిక జాతరలో భక్తుల తాకిడి
- తొక్కిసలాటలో 6గురి మృతి..యాభై మందికి పైగా గాయాలు
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్న అధికారులు

2



**పనాజీ-నవభూమిబ్యూరో**

గోవాలోని శ్రీలైరాయ్ ఆలయంలో శనివారం నుంచి వార్షిక జాతర మొదలైంది. లైరా దేవి ఆలయంలో ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పంచమి రోజున జాతర వైభవంగా జరుగుతుంది. పర్యాటక ప్రాంతమైన గోవాలో ఘోరం చోటు చేసుకుంది. ఇక్కడి ఒక దేవాలయంలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఆరుగురు దుర్మణం పాలు కాగా.. యాభై మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా మారింది. ఈ విషాదకర ఉదంతం శిర్గావ్లోని లైరాయ్ ఆలయంలో చోటు చేసుకుంది. ఆరుగురు మరణించటంతో పాటు యాభై మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. దీంతో.. మృతుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. గోవాలోని శ్రీలైరాయ్

## ఏపీలో సీనియర్ సిటిజన్ కార్డులు

- వృద్ధులకు వరమిచ్చిన కేంద్రం!
- 60 ఏళ్ళు నిండిన వృద్ధులకు కేంద్రం సీనియర్ సిటిజన్ కార్డులు
- సిటిజన్ కార్డుతో రైల్వే ప్రయాణంలో రాయితీలు పొందొచ్చు
- ఇక కొన్ని బ్యాంకులు ఆర్థిక సంస్థలు సీనియర్ సిటిజన్లకు
- ప్రత్యేక పథకాలను అందించి, వారికి రాయితీలు అందజేత

2




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

సీనియర్ సిటిజన్ కార్డు.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 60 ఏళ్ల నిండిన వృద్ధులు అందరూ దీని గురించే చర్చిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సేవలు పొందడం కోసం 60 ఏళ్ళు నిండిన వృద్ధుల కోసం గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డును ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇంతకాలం పెద్దగా ప్రాచుర్యం లేని ఈ కార్డు పైన ఇటీవల కాలంలో వృద్ధుల నుండి దరఖాస్తులు వెల్లువగా మారాయి. సీనియర్ సిటిజన్ కార్డుతో ప్రయోజనాలు అసలు ఏమిటి సీనియర్ సిటిజన్ కార్డు.. ఈ కార్డు తీసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఇది వృద్ధులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. కొన్ని రకాల ప్రభుత్వ ప్రయోజనాలు, రాయితీలు పొందడానికి ఉపయోగపడే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు కార్డు సీనియర్ సిటిజన్ కార్డు. ఇక ఈ కార్డును పొందడానికి రాష్ట్ర ప్రభుత్వ వెబ్సైట్లో లేదా సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలి. సీనియర్ సిటిజన్ కార్డు దరఖాస్తు ఇలా దరఖాస్తు ఫారాన్ని పూరించి, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను దానికి జోడించాలి. ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వయసు ధ్రువీకరణ పత్రం, బ్లడ్ గ్రూప్ తదితర వివరాలను ఇచ్చి దరఖాస్తును సమర్పించాలి. అప్లై చేసిన తర్వాత దరఖాస్తును పరిశీలించి, దరఖాస్తులో ఉన్న అన్ని వివరాలను వెరిఫై చేసి సీనియర్ సిటిజన్ కార్డును జారీ చేస్తారు. ఈ కార్డు తో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. సీనియర్ సిటిజన్ కార్డుతో లాభాలివే సీనియర్ సిటిజన్ కార్డుతో రైల్వే ప్రయాణంలో రాయితీలు పొందొచ్చు. రైళ్లలో ప్రయాణం చేసే 60 ఏళ్లు పైబడిన వారికి రైళ్ళలో రాయితీలు లభిస్తాయి. ఇక కొన్ని బ్యాంకులు ఆర్థిక సంస్థలు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక పథకాలను అందించి, వారికి రాయితీలను కూడా ప్రకటిస్తాయి. వాటిని కూడా ఉపయోగించుకోవ డానికి ఈ కార్డుతో వీలవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు కొన్ని ప్రైవేటు ఆసుపత్రులలో సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక రాయితీలు, సేవలు అందుతాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్డులను డిజిటల్ గా ఇచ్చేందుకు చర్యలు ఆరోగ్య వైద్య సేవలలో రాయితీలకు ఈ కార్డు ఉపయోగపడుతుంది. సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వం తీసుకువచ్చే పథకాలు సీనియర్ సిటిజన్లకు ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి. ఇక ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్డులను డిజిటల్ గా అందించడానికి చర్యలు చేపట్టారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్తగా సర్వీస్ ని తీసుకువచ్చి ఈ కార్డును పొందేందుకు వీలు కల్పిస్తున్నారు. 1వ తేదీ నుంచి ప్రభుత్వం సీనియర్ సిటిజన్ కార్డుల కొత్త సర్వీస్ మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాల్లోనూ ఈ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రభుత్వం

## రూ. 5416 కోట్లతో 26 ప్రాజెక్టులు

- సిటీలో మరో ఫ్లైఓవర్.. హైదరాబాద్-విజయవాడ 6 లైన్ల రహదారి
- మీడియా సమావేశంలో వెల్లడించిన కేంద్ర మంత్రి కిషన్రెడ్డి
- తెలంగాణలో 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి రూ.లక్ష కోట్ల ఖర్చు
- మే 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ 26ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని.. అందుకే వాజ్పేయీ హయాంలో ఎన్డీఏ ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దాన్ని నిలిపివేసిందన్నారు. రోడ్ల నిర్మాణంపై రూ. లక్షల కోట్లు ఎందుకని ఆనాడు విమర్శించారని మండిపడ్డారు. 2014లో తెలంగాణలో 2500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉండేవని.. పదేళ్ల తర్వాత అవి 5200 కిలోమీటర్లకు చేరుకున్నాయన్నారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానికి తోడ్పడిందని తెలిపారు. దేశంలోనే తొలిసారి " మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కిషన్ రెడ్డి తెలిపారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. శనివారం హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. అనుసంధానం కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోందన్నారు. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. మే 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తెలంగాణకు వస్తున్నారన్నారు. రూ. 5416 కోట్లతో 26 ప్రాజెక్టులు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరుగనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్, హైదరాబాద్లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. అంబర్పేట ఫ్లైఓవర్

## తెలంగాణలో వర్షాలే వర్షాలు

- రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడి
- రానున్న 3 రోజుల పాటు భారీ వర్షాలు
- ఈదురుగాలులతో కూడిన వర్షం

2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణలో వాతావరణం ఒక్కోసారి ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తనున్నట్లు పేర్కొంది. ఏయే జిల్లాలో వర్షాలు పడనున్నాయో వెల్లడించింది.

రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రేపటి నుంచి మూడు వర్షాలు పడనున్నాయి. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది.

ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం,

## బాధ్యులపై చర్యలకు సర్కార్ సిద్ధం

- సింహాచలం ఘటనపై తిసభ్య కమిటీ విచారణ
- విశాఖ సర్క్యూట్ హౌస్లో దాదాపు 20 మంది విచారణ
- 8 నుంచి 10 మందితో పాటు గుత్తేదారు మీదా చర్యలు

2



**విశాఖపట్నం-నవభూమిబ్యూరో:** సింహాచలం ఆలయంలో జరిగిన దుర్ఘటన పైన విచారణ పూర్తి అయింది. ఘటన పూర్తిగా నిర్లక్ష్యం కారణంగానే చోటు చేసుకున్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో ఏడుగురు మృతిచెందిన ఘటనపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిషన్ ప్రాథమిక విచారణ పూర్తిచేసింది. దుర్ఘటనకు బాధ్యులు ఎవరన్న కోణంలో లోతుగా దర్యాప్తు చేసిన కమిషన్ నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలకు సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో ఈ ఘటన వెనుక కారణాలపైన విస్తు పోయే అంశాలను పొందుపర్చినట్లు సమాచారం. సింహాచలం ఆలయంలో చందనోత్సవంలో జరిగిన అపశ్రుతిపై రెండో రోజూ త్రిసభ్య కమిటీ విచారణ చేసింది. విశాఖ సర్క్యూట్ హౌస్లో దాదాపు 20 మందిని విచారించింది. పట్టణ, పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్కుమార్ అధ్యక్షతన కమిషన్ సభ్యులు ఐజీ ఆకే రవికృష్ణ, జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు దేవదాయశాఖ, సింహాచలం దేవస్థానం, పర్యాటకశాఖ అధికారులతో పాటు సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, అగ్ని మాపక, పోలీసులను విచారించారు. ప్రమాదం ఎలా సంభవించింది? అందుకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరితో మాట్లాడి స్టేట్మెంట్లు నమోదు చేశారు. వారి నుంచి పలు

## పసిడి ధరలు పతనం

- మధుపరులు బంగారం కొనడానికి ఇదే మంచి సమయం!
- మార్కెట్ నిపుణుల అంచనాలకు అనుగుణంగానే పసిడి నేల చూపులు
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న మార్పులు వల్లే బంగారం ధరలు నేల చూపులు

2




**ముంబై-నవభూమిబ్యూరో**

బంగారం కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నారా? అయితే ఇది మీకు నిజంగా ఒక అద్భుతమైన శుభవార్త అనే చెప్పాలి! గత కొంతకాలంగా ఆకాశాన్ని తాకిన పసిడి ధరలు, ఇప్పుడు మెల్లమెల్లగా దిగి వస్తున్నాయి. ముఖ్యంగా గత పది రోజులుగా దేశవ్యాప్తంగా బంగారం ధరలు స్థిరంగా తగ్గుతూ వస్తుండటం కొనుగోలుదారులకు పెద్ద ఊరటనిస్తోంది. దాదాపు నెల రోజుల క్రితం ఉన్న ధరలకు ఇప్పుడు మళ్లీ చేరుకుంటున్నాయి. ధరల తగ్గుదల వెనుక కారణమేమిటి? మార్కెట్ నిపుణుల అంచనాలకు అనుగుణంగానే పసిడి రేట్లు నేల చూపులు చూస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, డాలర్తో రూపాయి మారకం విలువ, ఆయా దేశాల కేంద్ర బ్యాంకుల విధానాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చోటు చేసుకుంటున్న మార్పులు వంటి అనేక అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇటీవల డాలర్ కొంత బలహీనపడటం, అమెరికా ఫెడ్ రిజర్వ్



# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం కీలక ప్రకటన



**హైదరాబాద్-నవభూమి:** పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్‌లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇవాళ(శనివారం) సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.

## పరీక్ష రాసి వస్తుండగా రోడ్డు ప్రమాదం..

### అక్కాచెల్లెళ్లు దుర్మరణం, మలేషియాలో తండ్రి ఆర్తనాదాలు



**నిర్మల్ జిల్లా -నవభూమి:**నిర్మల్ జిల్లా పెంబి మండలం లోతర్య తండాలో హైదరాబాద్‌లో పరీక్ష రాసి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు మృతి చెందడంతో విషాదం నెలకొంది. పేదరికంలో మలేషియాలో ఉన్న తండ్రి కడసారి చూపునకు నోచుకోలేకపోవడంతో మంత్రి కేటీఆర్ చొరవ తీసుకుని ఆయనను రప్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఖానాపూర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ రెడ్డి నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు.నిర్మల్ జిల్లా పెంబి మండలం లోతర్య తండాలో గుండెలు పిండేసే విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌లో ప్రవేశ పరీక్ష రాసి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు బాణావత్ మంజుల(17), అశ్విని(19) దుర్మరణం చెందారు. ఈ దుర్ఘటన వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.మంజుల, అశ్వినిలు తండ్రి రెడ్డి నాయక్, తల్లి సుగుణల ముద్దుల కూతుళ్లు. మంజుల ఇంటర్మీడియట్ చదువుతుండగా, అశ్విని డిగ్రీ పూర్తి చేసింది. మంచి భవిష్యత్తును ఆకాంక్షిస్తూ హైదరాబాద్‌లో జరిగిన %ఖీ-ూజు% ప్రవేశ పరీక్షకు ఇద్దరూ కలిసి వెళ్లారు. పరీక్ష రాసిన అనంతరం తిరిగి స్వగ్రామానికి కారులో బయలుదేరగా, వారి కారు ప్రమాదవశాత్తు కల్వర్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

## పహల్గామ్ దాడి అమెరికాకు తెలిసే జరిగింది.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్-నవభూమి:** పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి గురించి అమెరికాకు ముందుగానే తెలుసని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా నిఘా వర్గాల వద్ద దాడికి సంబంధించిన పూర్తి సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. గతంలో తాను ప్రధాని మోదీ, వైట్‌హౌస్ అనుమతితో పాకిస్తాన్ వెళ్లి ఇరు దేశాల మధ్య సయోధ్య కుదుర్చుతానని పాల్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.కశ్మీర్ అందాలను వీక్షించేందుకు వెళ్లిన పర్యాటకులపై పహల్గామ్‌లో ఉగ్రాదులు దాడి చేశారు. ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనక పాకిస్తాన్ హస్తం ఉందని.. ఆ దేశంతో భారత్ దౌత్య సంబంధాలను తెంచుకుంది. సింధూ జాలల ఒప్పందాన్ని రద్దు చేసుకోవడంతో పాటు మన దేశంలో ఉన్న పాకిస్తానీయులు తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో తాజాగా పహల్గామ్ లో ఉగ్రదాడి గురించి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు.పహల్గామ్ దాడి గురించి అమెరికాకు ముందే తెలుసని కేఏ పాల్ చెప్పుకొచ్చారు. అమెరికా నిఘా వర్గాల వద్ద పూర్తి సమాచారం ఉందని పేర్కొన్నారు. దాడి చేసినవారు, చేసినవారి ఉద్దేశాలు, దాడి వెనక ఉన్న శక్తుల వివరాలన్నీ అమెరికా నివేదికల్లో ఉన్నాయని అభిప్రాయపడ్డారు. గ్లోబల్ పీస్ మిషన్ ద్వారా తాను ప్రపంచ కేఏ పాల్ కోసం కృషి చేశారు. అందులో భాగంగా ప్రధానమంత్రి, వైట్‌హౌస్ అనుమతితో పాకిస్తాన వెళ్లి ఇరు దేశాల మధ్య సంధి కుదుర్చుతానని గతంలో పాల్ మాట్లాడారు. ఇప్పుడు ఆ వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి.పహల్గామ్ దాడి గురించి ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. భారత్ పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యాక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ దాడిపై విచారం వ్యక్తం చేశారు. కశ్మీర్ ఉగ్రదాడి ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశానికి మద్దతుగా తాము ఉంటామని ట్రంప్ తన వ్యక్తిగత సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పొయినవారి ఆత్మ శాంతించాలని ప్రార్థించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తన మిత్రుడు, భారత్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, భారత ప్రజలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని వెల్లడించారు. కానీ, అమెరికాకు తెలిసే పహల్గామ్‌లో పర్యటకులపై దాడి జరిగిందన్న పాల్ వ్యాఖ్యలు సంచలనమయ్యాయి.
క్రైస్తవ మత ప్రచారకుడిగా, ప్రపంచ శాంతిదూతగా సుపరిచితుడైన కేఏ పాల్.. తెలుగు రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2008లో ప్రజాశాంతి పార్టీని స్థాపించారు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థులను నిలిపారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ విశాఖపట్నం లోకసభ స్థానం నుంచి కేఏ పాల్ పోటీ చేసి ఓడిపోయారు. అయితే తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు పాల్ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా భారత్ - పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పాల్ వ్యాఖ్యలు, పాత వీడియోలు వైరల్ అవుతున్నాయి.

## 25 ఏళ్ల వరకు నో డ్రైవింగ్ లైసెన్స్.. మైనర్లు దొరికారంటే జరిగేది ఇదే..



**హైదరాబాద్-నవభూమి:** భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడం చట్టవిరుద్ధం. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు ఏడాది పాటు లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా, జైలు శిక్ష కూడా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు.1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం,18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారు వాహనం నడపడం కరెక్ట్ కాదు. మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనం రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధికారులు ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## ఎవర్నీ వదిలిపెట్టను... అన్ని ఆధారాలున్నాయి: అఘోరి తండ్రి మాస్ వార్నింగ్



**హైదరాబాద్-నవభూమి:**రెండు తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరి ఇష్యూ హాట్ టాఫిక్‌గా మారిన సంగతి తెలిసిందే. మంచిర్యాల జిల్లాకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి అఘోరిగా మారి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాను దర్శించుకున్నారు. ఆ సమయంలో పలు చోట్ల అఘోరి హల్‌చల్ చేసింది. ఆ తర్వాత ఏపీకి చెందిన బీటెక్ స్టూడెంట్ శ్రీవర్షిణిని పెళ్లి చేసుకోవటం, తదనంతర సంఘటనలు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ కలకలం రేపాయి.వీరి అసాధారణ సంబంధం మీడియాలో, ప్రజల్లో చర్చనీయాంశమైంది. వారి వివాహం తర్వాత అఘోరి శ్రీనివాస్‌పై అనేక ఆరోపణలు వచ్చాయి. పూజల పేరుతో భక్తుల నుండి డబ్బు వసూలు చేశారని ఫిర్యాదులు వచ్చాయి. తాను అఘోరి శ్రీనివాస్ మొదటి భార్య అని, అతడు తనను విడాకులు తీసుకోకుండానే శ్రీవర్షిణిని వివాహం చేసుకున్నాడని మరో మహిళ సైతం ఆరోపించింది.ఓ మహిళకు ప్రత్యేక పూజలు చేసి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పి రూ. 9.8 లక్షలు మోసం చేసినందుకు అతడిని అరెస్టు చేశారు. శ్రీవర్షిణిని కౌన్సిలింగ్ సెంటర్‌కు పంపి, తర్వాత ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. అఘోరి శ్రీనివాస్‌ను ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉంచారు. చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అఘోరిపై మోసం, బెదిరింపు, దోపిడీ ఆరోపణలు ఉన్నాయి. కాగా, అఘోరీని చూసేందుకు ఇవాళ తండ్రి, అక్కా బావ చంచల్‌గూడ జైలుకు వెళ్లారు. ములాఖత్‌లో అఘోరీని పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా వల్లే అఘోరీని అరెస్టు చేశారని అఘోరి తండ్రి మండిపడ్డారు. మీడియా ప్రతినిధులను తోసేసి, బెల్లంపల్లికి వస్తే చూసుకుంటామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. తమ వద్ద అన్ని ఆధారాలూ ఉన్నాయని.. ఎవర్నీ వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. తన కొడుకును అకారణంగా జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాను హైదరాబాద్‌లో మీడియాతో ఏం మాట్లాడనని.. బెల్లంపల్లి వస్తే చూసుకుంటానంటూ అక్కడ్నుంచి వెళ్లిపోయారు. అందుకు సబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## వాతావరణ శాఖ కీలక అప్డేట్.. వచ్చే మూడు రోజుల్లు జోరు వానలు..!



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉదయం వేళల్లో ఎండ తీవ్రంగా ఉంటుండగా.. సాయంత్రానికి వాతావరణం ఒక్కసారిగా మారిపోతోంది. పలు ప్రాంతాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని వెదర్ రిపోర్ట్ స్పష్టం చేసింది.ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రత్యేకంగా హెచ్చరించింది. ఈ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు.. ఇప్పటికే కురిసిన అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలు దెబ్బతినడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రానున్న భారీ వర్షాల నేపథ్యంలో పంట నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వాన పడే అవకాశం కూడా ఉండటంతో మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావొద్దని, సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. రానున్న మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు బీభత్సం సృష్టించే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరం.

# పసిడి ధరలు పతనం

(1వపేజీ తరువాయి) వడ్డీ రేట్లపై సంకేతాలు, ఇన్వెస్టర్లు రిస్క్ లేని ఆస్తుల (బంగారం వంటివి) కంటే షేర్ మార్కెట్ల వంటి వాటి వైపు మళ్లడం వంటివి ధరల తగ్గుదలకు కారణాలుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా, ఈ తగ్గుదల కొనుగోలుదారులకు మాత్రం కలిసి వచ్చే అంశం. గత పది రోజులుగా తగ్గుదల ట్రెండ్: పసిడి ధరల్లో తగ్గుదల ట్రెండ్ గత పది రోజుల నుంచి స్పష్టంగా కనిపిస్తోంది. రోజు రోజుకు ధరలు దిగి వస్తున్నాయి. ఒకానొక సమయంలో ఆల్ టైమ్ హై రేట్లకు చేరుకున్న బంగారం, ఇప్పుడు ఆ స్థాయిల నుంచి గణనీయంగా దిగువకు చేరుకుంది. నెల రోజుల క్రితం, 22 క్యారెట్ల బంగారం గ్రాము ధర సుమారు రూ. 8,774 ఉండగా, 24 క్యారెట్ల బంగారం గ్రాము ధర సుమారు రూ. 9,572 వరకు పలికింది. కానీ ఇప్పుడు, కేవలం పది రోజుల్లోనే ధరలు తగ్గి, ఆ స్థాయిల కంటే దిగువకు చేరుకున్నాయి. నేడు దేశవ్యాప్తంగా సగటు ధరలు: దేశవ్యాప్తంగా నేడు 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర సగటున సుమారు రూ. 87,550 వద్ద ట్రేడ్ అవుతోంది. అంటే గ్రాము ధర రూ. 8,755 గా ఉంది. అలాగే, అత్యంత స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర సగటున సుమారు రూ. 95,510 వద్ద ఉంది. ఇది గ్రాముకు రూ. 9,551 అవుతుంది. ఈ సగటు ధరలు వివిధ నగరాల్లో స్వల్పంగా మారతాయి. ప్రధాన నగరాల్లో నేటి బంగారం ధరలు (10 గ్రాములకు): దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఆయా ప్రాంతాల్లోని డిమాండ్, స్థానిక పన్నులు, రవాణా ఖర్చులను బట్టి స్వల్పంగా మారుతుంటాయి. నేడు ప్రధాన నగరాల్లో 24 క్యారెట్లు, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరలు ఈ విధంగా ఉన్నాయి: అహ్మదాబాద్: 24 క్యారెట్లు: రూ.9,556, 22 క్యారెట్లు: రూ.8,760 కోల్కతా: 24 క్యారెట్లు: రూ.9,566, 22 క్యారెట్లు: రూ.8,770 బెంగళూరు: 24 క్యారెట్లు: రూ.9,550, 22 క్యారెట్లు: రూ.8,755 భువనేశ్వర్: 24 క్యారెట్లు: రూ.9,551, 22 క్యారెట్లు: రూ.8,755 చండీగఢ్: 24 క్యారెట్లు: రూ.9,566, 22 క్యారెట్లు: రూ.8,770 ఢిల్లీ : 24 క్యారెట్లు: రూ.9,566, 22 క్యారెట్లు: రూ.8,770 చెన్నై: 24 క్యారెట్లు: రూ.9,550, 22 క్యారెట్లు: రూ.8,755 హైదరాబాద్: 24 క్యారెట్లు: రూ.9,550, 22 క్యారెట్లు: రూ.8,755 విజయవాడ: 24 క్యారెట్లు: రూ.9,550, 22 క్యారెట్లు: రూ.8,755 కేరళ: 24 క్యారెట్లు: రూ.9,550, 22 క్యారెట్లు: రూ.8,755 ముంబై: 24 క్యారెట్లు: రూ.9,550, 22 క్యారెట్లు: రూ.8,755 వెండి ధరలు కూడా దిగివచ్చాయి! బంగారంతో పాటు వెండి ధరలు కూడా నేడు భారీగా దిగివచ్చాయి. ఇది వెండి కొనుగోలుదారులకు కూడా శుభవార్తే. నేడు గ్రాము వెండి ధర రూ.98 వద్ద ఉండగా, కిలో వెండి ధర రూ.98 వేలకు దిగివచ్చింది. పసిడి, వెండి రెండూ ఒకేసారి తగ్గడం అరుదుగా జరుగుతుంది. కొనడానికి ఇదే మంచి సమయమా? రాబోయే రోజుల్లో వివాహాల సీజన్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం బంగారం, వెండి ధరలు తగ్గడం కొనుగోలుదారులకు నిజంగా సువర్ణావకాశం. తమ అవసరాలకు అనుగుణంగా ఈ సమయంలో కొనుగోలు చేయడం ద్వారా కొంత మొత్తాన్ని ఆదా చేసుకోవచ్చు. అయితే, బంగారం ధరలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. మార్కెట్ పరిస్థితులను బట్టి మారుతుంటాయి. ప్రస్తుత తగ్గుదల ట్రెండ్ కొనసాగుతుందా లేదా అనేది మార్కెట్ కదలికలపై ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ, ఆల్ టైమ్ హై రేట్ల నుంచి ప్రస్తుత ధరలు బాగా తక్కువగా ఉండటం సానుకూల అంశం. మొత్తమ్మీద, గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న పసిడి, వెండి ధరల తగ్గుదల ట్రెండ్ కొనుగోలుదారులకు ఆనందాన్నిస్తోంది. ఈ ధరలు మీకు అనుకూలంగా ఉన్నాయని భావిస్తే, కొనుగోలుకు ఇదే మంచి సమయం కావచ్చు. గమనిక: ఈ ధరలు ఉదయం మార్కెట్ ప్రారంభ సమయంలో ఉన్నవి. రోజులో మార్కెట్ కదలికలను బట్టి ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చు. కొనుగోలు చేసే ముందు మీరు ఉన్న ప్రాంతంలోని స్థానిక జ్యువెలరీ షాపుల్లో ధరలను ధృవీకరించుకోవడం మంచిది.

## భీమవరంలో నడిరోడ్డుపై కత్తిపట్టుకుని..

**భీమవరం-నవభూమిబ్యూరో:** మతిస్థి మితం లేని వ్యక్తులు ఎప్పుడు ఎలా ఉంటారో వారికే తెలియదు. వారిని ఎంతకనిపెట్టుకుని ఉన్నప్పటికీ ప్రమాదకర పరిస్థితులను తెచ్చిపెట్టుకుంటారు. తమను తాము హానీ చేసుకోవడమో.. లేక ఇతరులపై దాడి చేయడమో చేస్తుంటారు. ఇలాంటి వాళ్లు రోడ్లపైకి వస్తే జనం పరిస్థితి ఇక అంతే. ఏ క్షణంలో ఏం చేస్తారో తెలియక భయాందోళనకు గురవుతుంటారు. అయితే భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి చేసిన పనితో ప్రజలు వణికిపోయారు. అతడి దగ్గరకు వెళ్లాలంటేనే భయపడిపోయారు. ఇంతకీ అతడు ఏం చేశాడు.. ప్రజల భయాందోళనకు కారణమేంటో ఇప్పుడు తెలుసుకుందాం.
జిల్లాలోని భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై హల్‌చల్ చేశాడు. అతడు చేస్తున్న పని చూస్తి అంతా అవాక్కయ్యారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే అతడు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. అతడి దగ్గరకు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఆ వ్యక్తి చేస్తున్న పనిని చూస్తూ కూడా ప్రజలు, స్థానికులు పట్టించుకోలేదు. చివరకు అందరూ చూస్తుండగానే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. శనివారం ఉదయం నడిరోడ్డుపై వచ్చిన మత్తిస్థిమితం లేని వ్యక్తి తనతో పాటు కత్తిని తెచ్చుకున్నారు. జనాల మధ్యలో నిలబడి తన పీకను తానే కోసుకునేందుకు ప్రయత్నించాడు. ఇదంతా కూడా అక్కడే ఉన్న జనం చూస్తున్నప్పటికీ కూడా దగ్గరకు వెళ్లలేదు. అతడు చేసే పనిని చూస్తూ నిలబడ్డారే తప్ప ఆపే ప్రయత్నమూ చేయలేదు. దీంతో ఆ మతిస్థిమితం లేని వ్యక్తి నడిరోడ్డుపై పీకకోసేసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం అవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. పరిస్థితి విషమించడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఉండికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే సదరు వ్యక్తి తొలుత యనమదుర్రు డ్రైన్‌లోకి దూకగా.. అతడిని పోలీసులు రక్షించారు. ఆ తరువాత మల్టిప్లెక్స్ ఎదుట కత్తితో హల్‌చల్ చేశాడు. కాలు దగ్గర కోసుకున్నాడు కూడా. అనంతరం పీకకోసుకోవడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు పోలీసులు.

## రంగనాయక సాగర్ రిజర్వాయర్ వద్ద విషాదం.. ఇద్దరు మృతి

**సిద్దిపేట-నవభూమి:** రంగనాయక సాగర్ రిజర్వాయర్ వద్ద తీవ్ర విషాదం చోటు చేసుకుంది. సరదాగా ఈతకెళ్లిన ఇద్దరు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. మృతులు వరంగల్‌కు చెందిన మిరాజ్ (15), అర్బాస్ (15)గా గుర్తించారు. వరంగల్‌కు చెందిన రెండు కుటుంబాలు కలిసి హైదరాబాద్‌కు ప్రయాణమయ్యాయి. మార్గం మధ్యలో సిద్దిపేట వద్ద ఉన్న రంగనాయక సాగర్ వద్ద కొంతసేపు విశ్రాంతి తీసుకునేందుకు ఆగారు. ఈ క్రమంలోనే మిరాజ్, అర్బాస్ ఈతకొట్టేందుకు దిగారు. అయితే ఊహించని రీతిలో ఒక్కసారిగా లోతైన నీటిలోకి వెళ్లడంతో మిరాజ్ మునిగిపోగా.. ఆమెను కపాడే ప్రయత్నంలో అర్బాస్ సైతం గల్లంతయ్యాడు.

## ఆలయంలో తొక్కిసలాట

(1వపేజీ తరువాయి) లయంలో ఈ రోజు నుంచి వార్షిక జాతర మొదలైంది. లైరా దేవి ఆలయంలో ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పంచమి రోజున జాతర వైభవంగా జరుగుతుంది. దీనికి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. గోవా నలుమూలల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చారు. ఈ ఆలయంలో దశాబ్దాలుగా ఒక ఆచారం ఉంది. నిప్పుల మీద నడిచే ఈ ఆచారానికి ఈ తెల్లవారుజామున పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. దీంతో.. రద్దీ ఒక్కసారిగా అమాంతం పెరిగింది. భక్తుల మధ్య చోటు చేసుకున్న తొక్కిసలాటతో గందరగోళ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. దీంతో.. ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు. మరణించిన వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. అత్యవసర సేవల సిబ్బంది.. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. జాతర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు వస్తారన్న విషయం తెలిసినప్పటికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయకపోవటం కూడా ఈ విషాదానికి కారణంగా చెబుతున్నారు.

## రూ. 5416 కోట్లతో 26 ప్రాజెక్టులు

(1వపేజీ తరువాయి) ప్రారంభించనున్నట్లు తెలిపారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూసేకరణ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. భూసేకరణ ఆలస్యమైతే.. నిర్మాణం కూడా ఆలస్యమవుతుందన్నారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే.. అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తవుతుందన్నారు.

## ఏపీలో సీనియర్ సిటిజన్ కార్డులు

(1వపేజీ తరువాయి)తీసుకువచ్చిన ఈ సర్వీస్ తో 50 వేలకు పైబడి సీనియర్ సిటిజన్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 85 నుండి 90 శాతం వరకు కార్డులు కూడా అందుకున్నారు. 60 ఏళ్లు పైబడిన వారికి ఎన్నో ప్రయోజనాలను చేకూర్చే ఈ కార్డు వృద్ధుల పాలిట ఒక వరం అని చెప్పక తప్పదు.

## బాధ్యులపై చర్యలకు సర్కార్ సిద్ధం

(1వపేజీ తరువాయి)దస్త్రాలు తీసుకున్నారు. జిల్లా అధికారుల నుంచి ఆరా తీసారు. విచారణ సమయంలో ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ ఈఈ రమణ దానికి హాజరుకాకుండా పనుల నిమిత్తం అరకు వెళ్లిపోయారు. ఇది గుర్తించిన అధికారులు ఫోన్‌లో సంప్రదించగా అందుబాటులోకి రాలేదు. ఆయన తీరును త్రిసభ్య కమిటీ తీవ్రంగా పరిగణించింది. ఇతర మార్గాల్లో ఈఈ రమణకు సమాచారం చేరవేసి వెంటనే వెనక్కి రప్పించారు. ప్రాథమిక విచారణలో గోడ నిర్మాణంలో లోపాలను గుర్తించిన కమిషన్ సింహాచలం ఆలయం, దేవదాయశాఖ, ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ ఇంజినీరింగ్ ఉద్యోగుల మీద గట్టి చర్యలకు సిఫార్సు చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. 8 నుంచి 10 మందితో పాటు గుత్తేదారు మీదా చర్యలు ఉండవచ్చని తెలుస్తోంది. మరోసారి పూర్తిస్థాయి విచారణ జరిపి ఘటన జరగడానికి గల కారణాలు, భవిష్యత్ జాగ్రత్తలపై నెల రోజుల్లోగా మొత్తం నివేదిక సమర్పించేందుకు కమిషన్ నిర్ణయించింది.

## తెలంగాణలో వర్షాలే వర్షాలు

(1వపేజీ తరువాయి)సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

## హైదరాబాద్ బీజేపీ కార్పొరేటర్‌పై కేసు నమోదు



**హైదరాబాద్-నవభూమి:**భారతీయ జనతా పార్టీకి చెందిన కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిపై రాకేశ్ జైశ్వాల్ దాడి చేశారు. దీంతో ఆయనపై బీఎన్ఎస్ యాక్ట్ 132, 352 కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించి, దాడికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై జీహెచ్ఎంసీ కమిషనర్ స్పందిస్తూ.. అధికారులపై దాడులు చేస్తే సహించబోమన్నారు. అధికారులను పిలిచి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసినట్లు అబిడ్స్ పోలీసులు కమిషనర్‌కు చెప్పారు. " కబ్జాకు గురైన 12 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం బంజారాహిల్స్‌లో ఆక్రమణకు గురైన 12 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేస్తున్నారు. శనివారం ఆ స్వాధీనం చేసుకున్న భూమిని మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి పరిశీలించారు. ప్రభుత్వ భూమిని కాపాడిన కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వోలను మంత్రి పొన్నం అభినందించారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురైతే అధికారులకు చెప్పాలని మంత్రి ప్రజలకు సూచించారు.

## బీటెక్ విద్యార్థికి రూ.7.8 లక్షలు టోకరా

హన్మకొండ జిల్లా కమలాపురం మండలం ఉప్పులపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడుకి ఏప్రిల్ నెల 16న ఒక నంబర్ నుంచి వాట్సప్ మెసేజ్ వచ్చింది. అయితే అందులో సూచించిన విధంగా హెూటల్స్‌కు రేటింగ్ ఇచ్చాడు. ఆ తర్వాత టెలిగ్రామ్‌లో ఇచ్చిన టాస్క్‌లు అన్ని పూర్తి చేశాడు. అనంతరం క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే లాభం వస్తుందని యువకుడికి చెప్పడంతో నమ్మిన అతడు.. మొదట రూ.1000 పెట్టుబడి పెట్టాడు. దీనికి మంచి రిటర్న్ వచ్చినట్టు చూపించారు సైబర్ నేరగాళ్లు. దీంతో ఈజీ మనీపై ఆశతో క్రమక్రమంగా రూ.7,83,500 రూపాయలు పెట్టుబడి పెట్టాడు యువకుడు. అయితే, ఎన్ని రోజులకీ డబ్బు తిరిగి రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన యువకుడు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



## పాక్‌పై మరిన్ని ఆంక్షలు.. అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీ నిలిపివేత

**జమ్ము కశ్మీర్:నవభూమి:** పెహల్‌గామ్ ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇస్లామాబాద్‌కు షాకులమీద షాకులిస్తోంది. దాయాది దేశంతో ఉన్న అన్ని సంబంధాలను తెంచుకుంటోంది. ఇప్పటికే పలు ఒప్పందాలను నిలిపివేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా పాక్‌పై పలు కఠిన ఆంక్షలను విధిస్తోంది.తాజాగా పాక్ నుంచి వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల ఎక్స్ఛేంజీని నిలిపివేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వాయు, ఉపరితల మార్గాల్లో వచ్చే మెయిల్స్, పార్శిళ్లపై ఆంక్షలు విధించింది. ఈ మేరకు కేంద్ర కమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందు పాక్ నుంచి వచ్చే అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించిన విషయం తెలిసిందే.పాకిస్థాన్ షిప్‌లు భారత జలాలతోపాటు పోర్టుల్లోకి ప్రవేశించడాన్ని భారత్ నిషేధించింది. ) పోర్టులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ శనివారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'పాకిస్థాన్ జెండా కలిగిన ఓడలు భారతదేశంలోని ఏ పోర్టులోకి ప్రవేశించడానికి అనుమతించబోం. అలాగే భారతీయ షిప్‌లు పాకిస్థాన్‌లోని ఏ పోర్టును సందర్శించకూడదు' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది.జాతీయ భద్రతా సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 'భారతీయ ఆస్తుల భద్రత, సరుకు రవాణా, అనుసంధాన మౌలిక సదుపాయాల ప్రయోజనాల కోసం, భారత షిప్పింగ్ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఈ చర్య తీసుకున్నాం' అని ఆ ఉత్తర్వులో పేర్కొంది. అదేవిధంగా తమ షిప్‌లు కూడా పాక్ జలాలు, పోర్టులవైపు

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 హైదరాబాద్
ఆదివారం
04। మే। 2025

## అకాల వర్షాలకు.. కుటుంబంలోని అందరిని కోల్పోయిన పేద కూలీ



**న్యూఢిల్లీ-నవభూమి:**ఆకస్మికంగా కురిసిన భారీ వర్షం ఒక వ్యక్తి జీవితాన్ని అతలాకుతలం చేసింది. చెట్టు కూలి అతడి ఇంటిపై పడింది. దీంతో కుటుంబంలోని వారంతా మరణించారు. భార్యా పిల్లలు చనిపోయారు. పేద కూలీ అయిన అతడు మాత్రమే బతికిబయటపడ్డాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ విషాద సంఘటన జరిగింది. శుక్రవారం ఢిల్లీలో కుండపోతగా వర్షం కురిసింది. నజాఫ్‌గఢ్‌లోని ఖర?రి నహర్ గ్రామంలో నివసిస్తున్న 30 ఏళ్ల పేద కూలీ అజయ్ ఇంటిపై వేప చెట్టు కూలింది. ఆ ఇంట్లో నిద్రిస్తున్న అతడి భార్య 28 ఏళ్ల జ్యోతి, ముగ్గురు పిల్లలైన ఏడేళ్ల ఆర్యన్, ఐదేళ్ల రిషబ్, ఏడు నెలల ప్రియాంష్ మరణించారు. గాయపడిన అజయ్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యాడు. అకాల వర్షం వల్ల కుటుంబంలోని వారందరినీ కోల్పోయిన అతడు ఒంటరిగా మిగిలాడు.కాగా, ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ జిల్లాకు చెందిన అజయ్ పేద వ్యవసాయ కూలీ. ఢిల్లీలోని ఖరరి నహర్ గ్రామంలోని శిథిలావస్థకు చేరిన చిన్న ఇంట్లో ఐదేళ్లుగా ఒంటరిగా నివసిస్తున్నాడు. పొలంలో పనులు చేసి జీవిస్తున్నాడు. కష్టపడిన డబ్బును సొంతూరిలో ఉంటున్న భార్యకు పంపేవాడు.మరోవైపు అజయ్ ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని సొంత గ్రామానికి వెళ్లాడు. భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి ఢిల్లీలోని గ్రామంలో నివసిస్తున్న ఇంటికి తిరిగి వచ్చాడు. ముగ్గురు కొడుకులకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్న ఉద్దేశంతో వారిని స్కూల్‌లో చేర్పించాడు. ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత మంచి ఇంట్లోకి మారాలని భావించాడు.కాగా, శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పాత ఇంటిపై చెట్టు పడింది. ఆ ఇల్లు కూలడంతో అందులో నిద్రిస్తున్న అజయ్ భార్య, ముగ్గురు పిల్లలు మరణించారు. గాయాలతో బయటపడిన అతడు మాత్రమే ప్రాణాలు దక్కించుకున్నాడు.మరోవైపు కుటుంబ సభ్యులందరినీ అజయ్ కోల్పోవడం చూసి ఇరుగుపొరుగు వారు చలించిపోయారు. వర్షం అతడి కుటుంబానికి తీవ్ర నష్టం కలిగించిందని వాపోయారు. పొలంలో కష్టపడి పనిచేసే పేద కూలీ, ఇతరులకు సహాయం చేసే అతడికి విధి ఇంత దారుణం చేస్తుందని ఎవరూ ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతోపాటు సర్వం కోల్పోయిన అజయ్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు అభ్యర్థించారు.


## ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.. కర్రీ, సాంబార్ సరిగా చేయలేదని..



**న్యూఢిల్లీ-నవభూమి:** తినే తిండికోసం ఓ వ్యక్తి ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను చంపేశాడు. అది కూడా కర్రీ, సాంబార్ సరిగా లేదని ఆమెను పొట్టన పెట్టుకున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని బాగల్కోట్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిసిన వివరాల మేరకు.. కర్ణాటక, బాగల్కోట్ జిల్లా, ముగలఖోడకు చెందిన బీరప్ప పూజారీ కొన్నేళ్ళ క్రితం బెల్గాం జిల్లా, వాడగోల గ్రామంలోని బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంటూ ఉండేవాడు. అక్కడ అతడికి శక్తిత అనే యువతితో పరిచయం అయింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది.వీరి ప్రేమ సంగతి ఇంట్లో వాళ్లకు తెలిసింది. ఒకే కులానికి చెందిన వారు కావటంతో వీరి పెళ్లికి ఇరు కుటుంబాల వారు ఒప్పుకున్నారు. గత సంవత్సరం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. అప్పటినుంచి వీరిద్దరూ ముగలఖోదలోనే ఉంటున్నారు. పెళ్లయిన కొన్ని నెలల పాటు ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. తర్వాతి నుంచి ఇద్దరి మధ్యా చిన్న చిన్న గొడవలు అవుతూ ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఏప్రిల్ 29వ తేదీన కర్రీ, సాంబార్ విషయంలో భార్యా భర్తల మధ్య గొడవ మొదలైంది. కర్రీ, సాంబార్ సరిగా లేదని బీరప్ప భార్యను తిట్టాడు. దీంతో గొడవ మొదలైంది.

ఆ గొడవ కొద్ది సేపటికే తారాస్థాయికి చేరింది. భార్య మాటకు మాట సమాధానం చెప్పటంతో బీరప్ప తట్టుకోలేకపోయాడు. ఆమెను కిందపడేసి గుండెలపై కూర్చొన్నాడు. తర్వాత గొంతు నులిమి చంపేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శక్తిత మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మర్డర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. అతడ్ని విచారిస్తున్నారు. అయితే, కర్రీ, సాంబార్ కోసం ఈ హత్య జరగలేదని పోలీసులు భావిస్తున్నారు. బీరప్పకు వేరే మహిళలతో సంబంధం ఉన్నట్లు సమాచారం అందింది. ఈ కారణంతో ఇద్దరికీ గొడవ అయినట్లు తెలుస్తోంది. అన్ని కోణాల్లోంచి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ముగ్గురు పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య.. పోలీసులకు దొరికిన లేఖ..



**థానే-నవభూమి:** మహారాష్ట్రలోని థానేలో దారుణం చోటుచేసుకుంది. ఒకే ఇంటికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. భర్త ఇంటికి తిరిగి వచ్చే సరికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉరి తాడుకు వేలాడుతూ కనిపించారు. ఈ సంఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మహారాష్ట్రలోని థానే.. భివాండికి చెందిన ఓ వ్యక్తి తన భార్య, ముగ్గురు పిల్లలతో అక్కడి ఓ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. ఆ భర్త నైట్ షిఫ్ట్ చేస్తూ ఉన్నాడు. రోజూ లాగే శుక్రవారం రాత్రి కూడా నైట్ షిఫ్ట్‌కు వెళ్లాడు.శనివారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చాడు. తలుపు లోపలినుంచి లాక్ చేసి ఉండటంతో.. భార్యను పిలిచాడు. స్పందన రాలేదు. తలుపు దగ్గర చప్పుడు చేశాడు. అయినా స్పందన రాలేదు. కిటికీ దగ్గరకు వెళ్లి లోపలికి చూశాడు. అక్కడి దృశ్యం చూసి షాక్ అయ్యాడు. అతడి గుండె పగిలినంత పనైంది. లోపల భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉరి తాడుకు వేలాడుతూ కనిపించారు. అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.తలుపు బద్దలు కొట్టి లోపలికి వెళ్లారు. శవాలను కిందకు దించి పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులకు సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ దొరికింది. దాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే, వారు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారనే దానిపై స్పష్టత రాలేదు. ఇక, ఈ సంఘటనపై సీనియర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారావు ఖరాడే స్పందిస్తూ.. ' ఓ తల్లి ఆమె ముగ్గురు పిల్లలు ఇంట్లో ఉరి తాడుకు వేలాడుతూ కనిపించారు. అక్కడ ఓ సూసైడ్ నోట్ దొరికింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము' అని అన్నారు.

## సల్లేఖన దీక్ష అంటే ఏమిటి?.. మూడేళ్ల వయసులో ప్రాణత్యాగం చేసిన వియానా ఎవరు?



**మధ్యప్రదేశ్- నవభూమి:** ఆ పాప వయస్సు కేవలం మూడేళ్లు. పేరు వియానా. వారిది జైన మతం. జైన మతంలో సల్లేఖన దీక్ష అనేది ఒక ఆచారం ఉంటుంది. చావును ఆహ్వానించడమే ఈ దీక్ష. అలాంటి దీక్షను వియానా తల్లిదండ్రులు తీసుకున్నారు. చావును ఆహ్వానించే ఆ దీక్ష ఏంటో, ఆ పాప తల్లిదండ్రులు ఆ దీక్ష ఎందుకు తీసుకున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. మధ్యప్రదేశ్‌లో ఉండే పియూష్, వర్ష జైన్ వీరిద్దరూ ఐటీ ఉద్యోగులు. వీరికి వియానా అనే మూడేళ్ల పాప కూడా ఉంది. ఆ చిన్నారి గత కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతోంది. దీంతో ఆ మూడేళ్ల బాలిక జైన మత ఆచారమైన సంతార (సల్లేఖన దీక్ష)ను స్వీకరించి స్వచ్ఛందంగా ప్రాణ త్యాగం చేయించారు. వియానా జైన్ అనే చిన్నారి మార్చి 21న సంతార వ్రతం ద్వారా మరణించగా, ఇటీవలే జైన సమాజం బాలిక తల్లిదండ్రులను సత్కరించిన తర్వాత ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్

బ్రెయిల్ ట్యూమర్‌తో బాధపడుతున్న వియానా జైన్‌కు తల్లిదండ్రులు తొలుత ఇండోర్‌లో చికిత్స చేయించారు. ఆ తర్వాత ముంబయిలో సర్జరీ చేయించారు. అయినా చిన్నారి ఆరోగ్యం కుదుటపడలేదు. అంతకంతకూ ఆరోగ్య పరిస్థితి దిగజారడం మొదలైంది. దీంతో వియానా జైన్ తల్లిదండ్రులు జైన ముని రాజేష్ మహరాజ్‌ను సంప్రదించారు. ఆయన చిన్నారి పరిస్థితిని చూసి సల్లేఖన వ్రతం చేయించమని సలహా ఇచ్చారు. అందుకు వియానా తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు అంగీకరించారు. అయితే వియానా సల్లేఖన వ్రతం చేపట్టిన 10 నిమిషాల్లోనే ప్రాణాలు విడిచింది.కాగా, ప్రపంచంలో అతి చిన్న వయస్సులో సల్లేఖన దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన వ్యక్తిగా వియానా జైన్ నిలిచింది. ఈ క్రమంలో ఆమె గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. ఏప్రిల్ 30వ తేదీన జైన సమాజం వియానా తల్లిదండ్రులను సత్కరించింది. దీంతో చిన్నారి సల్లేఖన వ్రతం విషయం బయటపడింది.జైన మతంలో సల్లేఖన దీక్ష ఒక ఆచారంగా వస్తోంది. ఆహారం, నీరు వంటికి తాగకుండా ఉపవాసం ద్వారా స్వచ్ఛందంగా ప్రాణత్యాగం చేయడాన్నే సల్లేఖన దీక్ష అంటారు. సాధారణంగా వృద్ధాప్యం, తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్నవారు మత గురువు వద్ద ఈ దీక్షను తీసుకుంటారు. దీక్ష తీసుకున్న వ్యక్తి ఆహార పానీయాలను మానేస్తారు. సంతార ద్వారా వచ్చే మరణాన్ని సమాధి మరణం, శాంతియుత మరణం అని కూడా అంటారు. సాధారణంగా జైన సన్యాసులు ఎక్కువగా సల్లేఖన వ్రతాన్ని చేపట్టి ప్రాణాలను త్యజిస్తుంటారు.

## ప్రయాణికులపై బస్ ఛార్జీల మోత..



**ముంబై- నవభూమి:**మహారాష్ట్ర రాజధాని ముంబైలో బస్ ఛార్జీలు, బస్ పాస్ ధరలు భారీగా పెరిగాయి. చివరిసారిగా ముంబైలో 2018లో బస్ ఛార్జీలను పెంచగా.. ఇప్పుడు 7 ఏళ్ల తర్వాత పెంచినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇక బృహన్ ముంబై ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్-బెస్ట్ బస్సు ఛార్జీల పెంపునకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఆమోద ముద్ర వేసింది. దీంతో ముంబై నగరంలో నిత్యం ప్రయాణించే 31 లక్షల మంది ప్రయాణికులు ప్రభావితం కానున్నారు. బృహన్ ముంబై ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థకు నష్టాలు పెరుగుతున్నాయనే అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో శుక్రవారం భేటీ నిర్వహించిన తర్వాత బృహన్ ముంబై కార్పొరేషన్ కమిషనర్ భూషణ్ గగ్రాని ఈ బస్సు ఛార్జీలు, బస్ పాస్‌ల పెంపునకు ఆమోదం కల్పించారు.బెస్ట్ సంస్థ ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితి కారణంగా ఛార్జీల పెంపు అనివార్యమని అధికారులు ధృవీకరించారు. కనిష్ఠ ఛార్జీ చాలా కాలంగా రూ.5 ఉందని.. దీని వల్ల సంస్థకు వచ్చే ఆదాయంపై తీవ్ర ప్రభావం పడిందని బెస్ట్ అధికారులు పేర్కొన్నారు. ఇక ఈ ఛార్జీల పెంపునకు ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఎమ్ఎమ్ఆర్టీఏ) నుంచి ఇంకా తుది ఆమోదం రానప్పటికీ.. బీఎంసీ, బెస్ట్ అధికారులు మాత్రం వీలైనంత త్వరగా కొత్త ఛార్జీలను అమల్లోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.ఛార్జీల పెంపు తర్వాత నాన్ ఏసీ బస్సుల కనిష్ఠ ఛార్జీ రూ.5 నుంచి రూ. 10కి పెరగనుంది. ఇక ఏసీ బస్సుల కనీస ఛార్జీ రూ. 6 నుంచి రూ. 12కి పెంచనున్నారు. దీంతో ఈ రెండు టికెట్లు ఒకేసారి రెట్టింపు అయ్యాయి. ఇక గత 10 ఏళ్లలో బెస్ట్ సంస్థకు బీఎంసీ రూ. 11 వేల కోట్లకు పైగా సబ్సిడీలను అందించింది. అయినప్పటికీ బెస్ట్ సంస్థకు నష్టాలు వస్తూనే ఉన్నాయి. తమకు కేటాయించిన బడ్జెట్ పరిమితులను దృష్టిలో పెట్టుకుని ఇకపై బెస్ట్‌కు ఆర్థిక సహాయం అందించలేమని బీఎంసీ తేల్చి చెప్పగా.. ఛార్జీల పెంపు మాత్రమే అందుకు ప్రత్యామ్నాయమని గుర్తించి.. ఈ నిర్ణయం తీసుకున్నారు.


కొత్త ఛార్జీల ప్రకారం.. 0-5 కిలోమీటర్ల వరకు నాన్ ఏసీ బస్సు ఛార్జీలు రూ. 10.. 5-10 కిలోమీటర్ల నుంచి 10-15 కిమీ పరిధిలో ఛార్జీలు రూ. 15 నుంచి రూ. 20కి పెరిగాయి. ఇక 15-20 కిలోమీటర్ల నుంచి 20-25 కిలోమీటర్ల పరిధిలో ఛార్జీలు రూ. 30 నుంచి రూ. 35కి పెరిగాయి. అదే సమయంలో ఏసీ బస్సుల సవరించిన ఛార్జీలు 0-5 కిలోమీటర్ల నుంచి 20-25 కిలోమీటర్ల వరకు వరుసగా రూ. 12, రూ. 20, రూ. 30, రూ. 35, రూ. 40గా వసూలు చేయనున్నారు. మరోవైపు.. 5 కిలోమీటర్ల పరిధిలోని వీక్ బస్ పాస్ ధరలు రెట్టింపు అయ్యాయి. గతంలో రూ.70 ఉండగా.. రూ. 140కి చేరాయి. 10 కిలోమీటర్లు, 20 కిలోమీటర్ల పరిధికి బస్ పాస్‌ల ధరలు రూ. 210, రూ. 420గా ఉన్నాయి.నాన్ ఏసీ బస్సుల నెలవారీ పాస్ ధరలు 5 కిలోమీటర్లు.. 10 కిలోమీటర్లు.. 20 కిలోమీటర్లు పరిధిలో రూ. 800, రూ. 1250, రూ. 2600గా ఉండగా వసూలు చేస్తున్నారు. ఇక ఇదే దూరానికి ఏసీ బస్సులకు రూ. 1100, రూ. 1700, రూ. 3500కి పెంచారు. ముంబై నగర పరిధిలో బస్సుల నెట్‌వర్క్‌ను మరింత పెంచడానికి.. బెస్ట్ సంస్థ నష్టాల బారి నుంచి బయటికి రావడానికి ఛార్జీల పెంపు అవసరమని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ బస్ ఛార్జీల పెంపు పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలపై తీవ్ర భారం మోపుతుందని ప్రయాణికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2019లో అప్పటి బృహన్ ముంబై కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ పరదేశి ప్రజా రవాణాను ప్రోత్సహించడానికి బస్సు ఛార్జీలను తగ్గించడానికి నిర్ణయం తీసుకోగా.. ఇప్పుడు దానికి విరుద్ధంగా బస్ ఛార్జీలను పెంచారు.

## అమెరికాకు రూటు మార్చుకుంటున్న ఎయిర్ ఇండియా



**జమ్ము కశ్మీర్:నవభూమి:**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాక్ ఇరు దేశాలు తమ గగనతలంపై ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. దీని వల్ల భారత్ నుంచి అమెరికాకు వెళ్లాల్సిన విమానాలు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల ఎయిరిండియా నష్టాలు చవిచూసింది. ఈ నష్టాల నుంచి బయట పడటానికి ఎయిర్ ఇండియా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా తమ దారిని మార్చుకుని అమెరికాకు వెళ్లి.. ఖర్చును తగ్గించుకోబో తున్నాయి.ఢిల్లీ నుంచి ఉత్తర అమెరికా నగరాలకు వెళ్లే విమానాలకు, ప్రత్యామ్నాయ మార్గాలను ఎయిర్ ఇండియా అన్వేషిస్తోంది. ఢిల్లీ నుంచి దేశంలోని మరో నగరానికి వచ్చి, అక్కడి నుంచి అమెరికాకు వెళ్లే అవకాశాలను పరిశీలిస్తోంది. ఇలా చేయడం ద్వారా పాకిస్థాన్ గగనతలాన్ని వాడుకోకుండానే తక్కువ ఖర్చుతో అధిక దూరం ప్రయాణించే వీలు ఉంటుందని భావిస్తోంది. ప్రస్తుతం వారానికి 71 విమానాలను ఉత్తర అమెరికాకు ఎయిరిండియా నడుపుతోంది. అందులో 54 సర్వీసులు ఢిల్లీ నుంచే వెళుతున్నాయి.'ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నాం. విదేశీ టెక్-స్టాప్స్ సంఖ్య తగ్గించడం, మరిన్ని నాన్-స్టాప్ సర్వీసులను త్వరలోనే పెంచుతాం' అని ఎయిరిండియా ఎండీ, సీఈవో తమ సిబ్బందికి తాజాగా సమాచారం పంపించారు. అమెరికా వెళ్లే విమాలు అన్నీ అరేబియా సముద్రం మీదుగా, సుదీర్ఘ మార్గాల్లో వెళుతున్నాయి. దీని వల్ల ప్రయాణ సమయం పెరగడంతో పాటు, ఇంధనం కూడా అధికంగా ఖర్చు అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.ఢిల్లీ నుంచి అమెరికా వెళ్లే విమానాలను, ముంబయి లేదా అహ్మదాబాద్‌ను టెక్నికల్ స్టాప్‌గా తీసుకోవాలని భావిస్తోంది ఎయిరిండియా. ఇలా చేయడం ద్వారా ఐరోపా నగరాల్లో ఆపాల్సిన అవసరం ఉండదు. దీని వల్ల ప్రయాణ సమయం, ఇంధన ఆదా అవుతుంది. పాకిస్థాన్ గగనతలం మూసివేత వల్ల ఏడాదికి 600 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.5,200 కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుందని ఎయిరిండియా అంచనా వేసింది. ఈ ఉద్రిక్తతల వల్ల భారతీయ విమానయాన కంపెనీలకు నెలకు రూ.306 కోట్ల అదనపు వ్యయాలు అవ్వొచ్చని అంచనా. పాక్ తన గగనతలాన్ని కేవలం భారత విమానయాన సంస్థలకు మాత్రమే మూసివేసింది. విదేశీ విమానయాన సంస్థలు ఎప్పట్లాగే పాక్ గగనతలాన్ని వాడుకోవచ్చు. కానీ భారత్‌కు సేవలు అందించే ఇతర దేశాల విమానయాన సంస్థలు కూడా పాక్ గగనతలాన్ని వాడుకోకుండా ఉండేలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు సమాచారం. దీని వల్ల పాక్ గగనతలాన్ని వాడుకుంటున్నందుకు ఆ దేశానికి చెల్లించాల్సిన కోట్లాది రూపాయలను పాక్ కోల్పోతోంది. 2019 ఫిబ్రవరిలోనూ భారత్‌తో వివాదం నేపథ్యంలో, గగనతలంపై నిషేధం విధించింది పాక్. కేవలం 5 నెలల కాలంలో ఏకంగా 10 కోట్ల డాలర్లు కోల్పోయింది పాక్.

## మీ పిల్లలు కూడా ఫోన్‌కి ఎడిక్ట్ అయ్యారా




**న్యూఢిల్లీ-నవభూమి:** మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో నిత్యవసరంగా మారింది. చేతిలో మొబైల్ లేకుండా ఇంటి గడప దాటే పరిస్థితులు లేవు. అయితే మొబైల్ ఫోన్‌ను అవసరానికి తగ్గట్టుగా వాడుకుంటే ఎన్ని ప్రయోజనాలున్నాయో.. అతిగా వినియోగిస్తే.. నష్టాలు కూడా ఆ స్థాయిలోనే కలుగుతాయి. పిల్లలు,పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి మీద మొబైల్ దుష్ప్రభావాలు చూపిస్తుంది.దాని నుంచి వెలువడే రేడియేషన్ మన మానసిక, శారీరక ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ కోవకు చెందిన ఘటన ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. రోజుకు 12 గంటల పాటు మొబైల్ ఫోన్‌లో గేమ్స్ ఆడుతూ ఉండటం వల్ల ఓ యువకుడు పక్షవాతం బారిన పడ్డాడు. వెన్నెముక కూడా వంగిపోయింది. ఆ వివరాలు..ఢిల్లీకి చెందిన 19 ఏళ్ల యువకుడికి తాజాగా వెన్నెముక ఆపరేషన్ చేశారు. కారణం సదరు యువకుడు రోజుకు సుమారు 12 గంటల పాటు మొబైల్ ఫోన్‌లో పబ్జీ వంటి గేమ్స్ ఆడుతూ తన గదికే పరిమితం అయి ఉండేవాడు. అలా కాలం గడుస్తున్న కొద్దీ ఈ మొబైల్ గేమింగ్ అలవాటు అతడి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపసాగింది. కొన్నాళ్లకు ఆ యువకుడు బ్లాడర్ మీద నియంత్రణ కోల్పోయాడు. అది కాస్త వెన్నెముక మీద ప్రభావం చూపింది. అలా ఏడాది గడిచేసరికి అతడి ఆరోగ్యం నెమ్మదిగా క్షీణించి చివరకు నడవలేని.. కనీసం మూత్ర విసర్జన కూడా చేయలేని స్థితికి వచ్చాడు.అతడి పరిస్థితి గమనించిన తల్లిదండ్రులు.. వెంటనే యువకుడిని ఆస్పత్రికి తరలించారు. వెన్నెముక సమస్య కావడంతో.. అతడిని ఇండియన్ స్పైనల్ ఇంజ్యూరీస్ సెంటర్(ఐఎస్ఐసీ)కి తరలించారు. అక్కడ డాక్టర్లు ఆ యువకుడి పరిస్థితిని గమనించి.. అతడు తీవ్రమైన కైఫో స్కోలియోసిస్ అనే సమస్యతో బాధపడుతున్నట్లు వెల్లడించారు. అంటే ఈ పరిస్థితిలో వెన్నెముక ముందు భాగం, రెండు పక్కల వంగిపోయి ఉంటుంది.స్కాన్‌లో యువకుడి రెండు వెన్ను ఎముకలు(డీ11, డీ12) ఇన్ఫెక్షన్‌కు గురయ్యి.. చీమును ఉత్పత్తి చేశాయని.. అంతేకాక వెన్నెముక మీద భారం పడి అది వంగిపోయిందని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఐఎస్ఐసీ ముఖ్య వైద్యుడు ఒకరు మాట్లాడుతూ.. ఇది అడ్వాన్స్‌డ్ స్పైనల్ టీబీ. ఇది అత్యంత చాలెంజింగ్ కేసు. గంటల తరబడి మొబైల్‌లో గేమ్స్ ఆడటం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది అని వెల్లడించారు.ఈ కేసు చికిత్స కోసం వైద్యులు స్పైనల్ నావిగేషన్ టెక్నాలజీని వినియోగించారు. యువకుడికి శస్త్ర చికిత్స చేసి అతడి స్పైనల్ కార్డ్, దాని పరిమాణాన్ని సరి చేసి.. అది స్థిరంగా ఉండేలా చేశారు. సర్జరీ ముగిసిన కొన్ని రోజుల తర్వాత.. యువకుడు నెమ్మదిగా కోలుకోసాగాడు. బ్లాడర్ మీద తిరిగి నియంత్రణ సాధించాడు, తిరిగి నెమ్మదిగా నడవసాగాడు. ప్రస్తుతం అతడికి కౌన్సిలింగ్ కూడా ఇస్తున్నారు. త్వరలోనే అతడి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది అంటున్నారు వైద్యులు.మొబైల్ ఫోన్లు వాడుతున్న యువతలో ఎక్కువ సమయం స్క్రీన్ చూడటం, మొబైల్ చూసే సమయంలో శరీరం పోశ్చర్ సరిగా లేకపోవడం వల్ల చాలా మందిలో ఎముకలు, కీళ్ల సమస్యలు తలెత్తుతున్నాయి అని వెల్లడించారు వైద్యులు. అంతేకాక తల్లిదండ్రులు కూడా పిల్లలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ ఉండాలని.. మొబైల్ ఫోన్ వినియోగంలో కట్టడి చేయాలని.. లేదంటే సమస్య తీవ్ర రూపం దాల్చి ఇలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అంటున్నారు. ఇక మొబైల్ అతి వినియోగం వల్ల కొన్ని సందర్భాల్లో క్యాన్సర్ బారిన పడే అవకాశం కూడా ఉందంటున్నారు వైద్యులు.

## దారుణం.. భార్య వివాహేతర సంబంధం.. భర్త ఏం చేశాడంటే..

**కర్ణాటక-నవభూమి:**ఇటీవల కాలంలో వివాహేతర సంబంధాలతో ప్రాణాలు తీస్తున్న సంఘటనలు రోజురోజుకూ పెరిగిపో తున్నాయి. తమ భాగస్వామి ఇతరులతో సంబంధం పెట్టుకున్నారనే కోపం పట్టలేక హత్యల వరకూ వెళ్తున్నారు భార్యభర్తలు. భారత సమాజంలో వైవాహిక బంధాలు విశ్వాసం, నమ్మకంపై ఆధారపడి ఉంటాయి. కానీ ఈ నమ్మకాన్ని పలువురు దుర్వినియోగం చేస్తున్నారు. జీవిత భాగస్వామిని మోసం చేస్తూ అక్రమ సంబంధాలను కొనసాగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఇద్దరూ తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారు. తాజాగా కర్ణాటక రాష్ట్రంలో ఇలాంటి ఘటనే ఒకటి వెలుగులోకి వచ్చింది.

వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక రాష్ట్రంలోని కలబుర్గి జిల్లా ఆళంద తాలుకాలోని మాదన హిప్పర గ్రామంలో శ్రీమంత, సృష్టి అనే భార్యభర్తలు అన్యోన్యంగా జీవించేవారు. శ్రీమంత వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శ్రీమంత, సృష్టి పెళ్లి అయిన దగ్గరి నుంచి ఎంతో అన్యోన్యంగా ఉండేవారు. అయితే సృష్టికి ఇటీవల ఖాజప్ప అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అది కాస్తా అక్రమ సంబంధానికి దారి తీసింది. దీంతో శ్రీమంత వ్యయసాయ పనులకు వెళ్లినప్పుడల్లా వారిద్దరూ కలుసుకునేవారు.ఇదే క్రమంలో గురువారం(మే1) దగ్గరలోని పట్టణానికి వెళ్లాడు శ్రీమంత. ఈ సమయంలో సృష్టిని కలవడానికి ఖాజప్ప వచ్చాడు. అయితే బయటకు వెళ్లిన శ్రీమంత తిరిగి ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో ఖాజప్ప తన భార్య సృష్టితో కలిసి ఉండటాన్ని చూసి తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. కోపంతో రగిలిపోయిన అతను సృష్టి, ఆమె ప్రియుడు ఖాజప్పను కొడవలితో నరికేశాడు. తీవ్రగాయాలైన వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఆ తర్వాత నేరుగా వెళ్లి హిప్పరగి పోలీస్ స్టేషన్?లో శ్రీమంత లొంగిపోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రామసేతు వంతెనపై వాకింగ్..




**చెన్నై-నవభూమి:**రామసేతు వంతెనపై కి.మీ నడిచి వెళ్లి దర్శించుకొనేలా ఆధ్మాత్మిక, సాంస్కృతిక పర్యటన అందించనున్నట్లు నాగపట్టణం నుంచి శ్రీలంకకు నౌకలు నడుపుతున్న 'శుభం' సంస్థ డైరెక్టర్ సుందరరాజన్‌తెలిపారు. ఈ మేరకు నాగపట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... నాగపట్టణం నుంచి కాంగేశన్ హార్బర్‌కు ఫిబ్రవరి 22వ తేది నుంచి మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు ప్రయాణికుల నౌకా సేవలు ప్రారంభించామన్నారు.నౌకలో ప్రయాణికులు 22 కిలోల వరకు లగేజీ తీసుకెళ్లేందుకు అనుమతించామని తెలిపారు. ప్రారంభంలో రూ.9,200లుగా నిర్ణయించిన ఛార్జీ, అనంతరం రూ.8,500లకు తగ్గించగా, ప్రస్తుతం మరో రూ.500 తగ్గించి రూ.8వేలు వసూలుచేస్తున్నామన్నారు. అలాగే, పర్యాటకులను ఆకట్టుకొనేలా సరికొత్త పర్యాటక రాయితీ అందిస్తున్నామని తెలిపారు. ఆ ప్రకారం, రూ.15,000 ప్యాకేజీలో రెండువైపులా ఛార్జీలు, వాహనం, మూడు రాత్రుల బస వసతితో అందిస్తున్నామన్నారు.మరో ప్యాకేజీలో... శ్రీలంకలో ఐదు రాత్రులు, ఆరు రోజు లు బస, ఆహారం, వాహనం తదితరాలకు ఒక వ్యక్తికి రూ.30,000 ఛార్జీ నిర్ణయించామన్నారు. ఈ ప్యాకేజీలో ముఖ్యాంశంగా రామసేత వంతెనపై గంటసేపు నడక, రామాయణంతో సంబంధాలున్న సీతావనం, అశోక వనం, రావణుడి గుహలు, ప్రసిద్ధిచెందిన ప్రాచీన ఆలయాలు, పురాణ ప్రాంతాలు తదితరాలను వీక్షించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇక, పాఠశాల విద్యార్థులకు టిక్కెట్టు ధరలో 10 శాతం రాయితీ, వారితో వెళ్లే ఒక ఉపాధ్యాయుడికి ఉచిత టిక్కెట్ ఇవ్వనున్నామన్నారు.జూన్ మొదటి వారం నుంచి మూడు గంటల్లో శ్రీలంకకు చేరుకొనేలా 250 మంది ప్రయాణికుల సామర్థ్యం కలిగిన మరో నౌకను ప్రారంభించనున్నామని, జూన్ మొదటి వారం నుంచి సరుకుల నౌక ప్రారంభించనున్నా మన్నారు. అలాగే, రామేశ్వరం నుంచి శ్రీలంకకు, నాగపట్టణం నుంచి వేలాంకన్నికి పర్యాటకుల నౌకలు ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. కీలక నేత హతం

**ఛత్తీస్‌గఢ్-నవభూమి:** ఛత్తీస్‌గఢ్ గరియాబంద్ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో డివిజన్ కమిటీ సభ్యుడు ఐతు అలియాస్ యోగేష్ కోర్సా హతమయ్యాడు. ఘటనా స్థలంలో భారీగా ఎస్ఎల్ఆర్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టుల కోసం భారీగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.మావోయిస్టు పార్టీ నిర్మూలనే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ దూకుడుగా కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యమంతా వార్‌జోన్‌గా మారింది. ఈరోజు గరియాబంద్‌లో మావోలకు, భద్రతా బలగాలకు జరిగిన ఎదురు కాల్పుల్లో కీలక మావోయిస్టు నేత హతమయ్యాడు. అతను సెంట్రల్ కమిటీ మెంబర్ మనోజ్ టీం కమాండర్‌గా ఉన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మరోవైపు మావోయిస్టు కీలక నేతలే టార్గెట్‌గా కొనసాగుతున్న ఆపరేషన్ కర్రెగుట్టలు 13వ రోజు కూంబింగ్ కొనసాగుతోంది. బీజాపూర్ - తెలంగాణ సరిహద్దులో ఉన్న నీలంసా రాయి, దోబిగుట్టలను భద్రతా బలగాలు పూర్తి స్థాయిలో ఆక్రమించాక అక్కడి నుంచి కర్రెగుట్టలు చేరాలంటే మరో 45 కిలోమీటర్లు ట్రెక్కింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 | హైదరాబాద్
ఆదివారం
04। మే। 2025





## ఆ శాఖ ఉద్యోగులకు మంత్రి సీరియస్ వార్నింగ్.. విషయం ఏంటంటే..



**చెన్నై- నవభూమి:** విధులను బహిష్కరించి ఆందోళనలో పాల్గొనే అంగన్?వాడీ ఉద్యోగులపై చట్టపరమైన చర్యలుంటాయని మంత్రి గీతా జీవన్ హెచ్చరించారు. తమిళనాడు అంగన్వాడీ ఉద్యోగులు, సహాయకుల సంఘం ఆధ్వర్యంలో మే నెలంతా వేసవి సెలవులు కావాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం ఉదయం నుంచి ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇందువల్ల అంగన్వాడీ కేంద్రాలు మూతపడటంతో చిన్నారులకు మధ్యాహ్న భోజనం, గుడ్డు, ఇతర పోషకాహారాలు పంపిణీ చేయలేదు..అంగన్వాడీ ఉద్యోగులు విధులు బహిష్కరించడంపై సాంఘిక సంక్షేమశాఖ మంత్రి గీతా జీవన్ స్పందించారు. ఆమె శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, అంగన్వాడీ ఉద్యోగుల ఆందోళన కారణంగా పలు చిన్నారుల సంరక్షణ కేంద్రాలు మూతబడ్డాయి, జిల్లా ప్రణాళిక కార్యాలయాల ముందు ఆందోళనలో పాల్గొనే ఉద్యోగుల వివరాలను సంబంధిత అధికారుల ద్వారా సేకరిస్తున్నట్లు తెలిపారు.జీవో నెంబరు 117 సామాజిక సంక్షేమం, మహిళల దినం 2025 ఏప్రిల్ 30వ తేదీ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆరోగ్యం కోసం ఈ నెల 11 నుండి 25వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అంతేకాకుండా జాతీయ సెలవు, పండుగ రోజుల సెలవు, ఆదివారం సెలవు రోజుల్లో అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ఆహారం పంపిణీ యథావిధిగా వుంటుందన్నారు. వేతనం, డిఏ పెంపు తదితర రాయితీలు అందుకుంటున్న అంగన్వాడీ ఉద్యోగులు చట్టవిరుద్ధంగా ఆందోళనలో పాల్గొంటే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని మంత్రి మంత్రి హెచ్చరించారు.

## నవభావవతి అమరావతి

మహాకవులు జన సంక్షేమం కోసం సార్వకాలీన సంస్కారాలు ప్రబోధిస్తారు. సంఘర్షణలను ఎదుర్కొనే ధీశక్తి నిస్తారు. భావి లక్ష్యాలను నిర్దేశిస్తారు. మహాసంకల్పాలకు సంసిద్ధులను చేస్తారు. కాలం ఏదైనా అటువంటి సంస్కారాలు, ధీశక్తులు, లక్ష్యాలు, మహాసంకల్పాల అవసరం ఎప్పుడూ ఉంటుంది. వాటిని పసిగట్టి, అవాహన చేసుకుని, మమేకమై ప్రజలు ముందుకు నడిచినప్పుడు ఆధునిక ప్రజాస్వామ్యం పరిపక్వతను పొందుతుంది. అసాధ్యాలను సుసాధ్యం చేస్తుంది. అద్భుతాల సృష్టికి కేంద్రం అవుతుంది. ప్రధానమంత్రి మోదీ చేతుల మీదుగా అమరావతి పనులు పునఃప్రారంభమయ్యే నేటి శుభవేళ జనావళి అటువంటి పరిపక్వత దిశగా అడుగులేస్తేనే ఆంధ్ర ప్రగతిరథం పరుగులు పెడుతుంది. అమరావతి ఒక రాజధాని నగరం మాత్రమే కాదు.. అదొక భావన.. జాతి పునర్నిర్మాణ పరికల్పన.. నవ నిర్మాణానికి ప్రేరణ.. రూపుకట్టే భవితను తలచుకుని పొంగుకొచ్చే అనుభూతి.. సమష్టి శ్రేయోసాధనకు ఆలంబన.. అంటూ ఎన్నో విశేషణాలతో ఆంధ్ర ఆలోచనాపరులు తాదాత్మ్యం చెందొచ్చు. ఇవన్నీ సాధారణ జనబాహుళ్యంలో ఎంత త్వరగా ఉదయిస్తే అంత త్వరగా అమరావతి ఆంధ్రావళికి జయగీతి అవుతుంది. అద్భుతమైన వాస్తుకళ ఉట్టిపడే ఆకాశ భవనాలు కట్టుకుంటే సరిపోదు. సంపద సృష్టికి, మేధో ఉత్కృష్టతకు కొత్త భావాలకు వేదికగా అమరావతి వెలుగొందాలి. మధ్యయుగాల నావికులు తమ సాహసోపేత సముద్ర యాత్రలతో కొత్త ఖండాలు, పురాతన దేశాలను కనుగొన్నట్టే సమష్టి సంక్షేమాల కోసం అమరావతి కేంద్రంగా అన్వేషణలు జరగాలి. 'అభివృద్ధి చెందిన దేశాలు కష్టపడి ఏళ్ల తరబడి చేసిన దీర్ఘయాత్రని అభివృద్ధి చెందే దేశాలు ఒక మహాముందడుగులో అందిపుచ్చుకోవాలని' విక్రమ్ సారాభాయి అన్న మాటలు ప్రేరణగా తీసుకుంటేనే అమరావతి అభివృద్ధి నిజంగానే ఊపందుకుంటుంది.

తొలుత కర్నూలులో మజిలీ చేసి, అనంతరం భాగ్యనగరం నుంచి కదలి, తుదకు అమరావతికి చేరిన ఆంధ్ర రాజధాని కోసం సంకల్పాలు ఘనంగా చెప్పుకున్నా, నిర్మాణ పథకాలను పటిష్ఠంగా రూపొందించుకున్నా భవిష్యత్తు గండాలు లేకుండా చూసుకోవటం ప్రాణావసరం. రాజకీయ కక్షలకూ, స్వార్థాలకూ అయిదేళ్లపాటు అమరావతి మూగసాక్షిగా నిలిచిపోయింది. నవ్యాంధ్ర ఆశలు, సంకల్పాలే పునాదులై లేచిన మహానిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. రాజధాని లేని రాష్ట్రంగా కొనసాగిన చరిత్ర నవభారతంలో ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే దక్కింది. భాషాప్రయుక్త రాష్ట్రాలకు ఊపిరులు ఊది దేశంలో బలమైన సమాఖ్య వ్యవస్థ ఏర్పడటానికి కారణమైన ఆంధ్రకు ఆ దుస్థితి ఏర్పడుతుందని ఎవరూ ఊహించలేదు. ఒకటో రెండో విధానాలపై విబేధాలుంటే వాటిని ఉపసంహరించుకోవటమో, సంస్కరించటమో చాలా రాష్ట్రాల్లో జరిగింది. కానీ అందరి అమోదంతో ఏర్పాటైన రాజధానిని మూడుచోట్లకు మూడుముక్కలుగా విసిరివేయటానికి అయిదేళ్లపాటు అహర్నిశలూ పథకాలు రచించటం ఆంధ్రలో మాత్రమే జరిగిన వైపరీత్యం! దీన్ని ఎదుర్కోటానికి భూములు ఇచ్చిన రైతులు కనీవినీ ఎరగని రీతిలో ఆందోళనలు చేపట్టాల్సి రావటమూ ఎక్కడా జరగలేదు. రాష్ట్ర రాజధాని కోసం స్వచ్ఛందంగా భూములు ఇవ్వటానికి రైతులు ముందుకు రావటమే దేశచరిత్రలోనే ఒక అద్వితీయ సంఘటన అనుకుంటే దానికీ ఎన్నో దుష్ట లక్ష్యాలను, ప్రేరణలను అంటగట్టటం ఆంధ్రలోనే జరిగింది. అమరావతికి ఎదురైన రాజకీయ విఘ్నాలు కళ్లముందు మెదలుతున్నా నగర విస్తరణ కోసం అవసరమైన మరిన్ని భూములు ఇవ్వటానికి రైతులు మళ్ళీ సంసిద్ధత వ్యక్తంచేయటం గొప్పగానే భావించాలి. ఎకరం భూమి వదులుకోటానికీ రైతులు ముందుకురాని పరిస్థితే దేశంలో చాలా చోట్ల ఉంది. అమరావతికి ఆ పరిస్థితి లేదు. ఇప్పటికైతే ఎక్కడాలేని సానుకూలత ఇక్కడ ఉందనే చెప్పుకోవచ్చు. కాకపోతే భవిష్యత్తులో రాజధానిని అమరావతి నుంచి మార్చలేని విధంగా పార్లమెంటులో చట్టంచేయాలనే ప్రతిపాదన వచ్చింది. దానికి సాధ్యాసాధ్యాలు రాజ్యాంగబద్ధంగా ఉంటాయో లేవో కూడా స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంది. గతంలోని చేదు అనుభవాలు అటువంటి డిమాండ్లు తలెత్తేలా చేస్తున్నాయి. దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలైన తర్వాత పెట్టుబడులను ఆకర్షించటానికి ఏ రాష్ట్రం అవకాశాలను ఒకపట్టాన వదులుకోలేదు. పెట్టుబడులు ఇతరచోట్లకు పోకుండా రాష్ట్రాలు శతవిధాలుగా ప్రయత్నించాయి. ఏదో ఒకచోట ప్రాథమిక సౌకర్యాలను పటిష్ఠంగా ఏర్పాటుచేసి అక్కడికి పెట్టుబడులు తరలివచ్చేలా చేశాయి. అమరావతిలో మాత్రమే గడిచిన అయిదేళ్లలో ఆ ప్రక్రియకు గండికొట్టేలా వ్యవహారాలు జరిగాయి. పెట్టుబడులు పెట్టేవారు విధానాల్లో కొనసాగింపును కోరుకుంటారు. ఫలానాచోట రాజధాని ప్రాంతమనో, పారిశ్రామిక ప్రాంతమనో ఇచ్చిన హామీలను దృష్టిలో ఉంచుకునే పెట్టుబడులు పెట్టటానికి సంసిద్ధులు అవుతారు. అందుకే అమరావతి విషయంలో భవిష్యత్తులో మళ్లీ వెనకడుగులు పడకుండా చూడటమే పెద్ద సవాల్. జనబలంతోనే ఆ వెనుకడుగుల ప్రమాదం లేకుండా చూసుకోవచ్చు. అమరావతి అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా విధానాలు రూపొందించితే జనబలం వెన్నంటే ఉంటుంది. అదే అమరావతికి శ్రీరామరక్ష!

# పల్లె రాజకీయ పగలు - అభివృద్ధికి అడ్డుగోడలు




ఒకప్పుడు పల్లె జీవితం అనేది ఎంతో అందంగా, ఆనందంగా పరస్పర సహకారంతో, స్నేహబంధాలకు నిలయంగా వుండేది. గడిచిన తరాల్లో గ్రామాల్లో ప్రజలు భేదాభిప్రాయాలకంటే బంధాలకు, స్నేహాలకు ఎక్కువగా విలువ ఇచ్చేవారు. కానీ రాను రాను కొన్ని పల్లెల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువై వారి స్వార్థం కోసం పల్లె ప్రజలను కులాలుగా, వర్గాలుగా విడగొట్టి వారిలో వారికే పగలు, ప్రతీకారాలు వచ్చేలా చేసి గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడేలా చేస్తున్నారు,పల్లె గడ్డపై రాజకీయ చిచ్చు నెమ్మదిగా వ్యాపించి, ఐక్యతను చీల్చే విషంలా మారి మనుషుల మధ్య విద్వేషాన్ని పెంచుతున్నాయి

లిపచ్చని పల్లెల్లో రాజకీయ మంటలు

ప్రతి ఎన్నికలతో పాటె పల్లెల్లో విభేదాలు , పగలు, ప్రతీకారాలు పెరుగుతున్నాయి. వర్గాలుగా విడిపోయిన ప్రజలు చిన్నచిన్న విషయాల్లోను గొడవపడుతున్నారు. చివరికి ప్రాణాలు తీయటానికి కూడా వెనకాడని పరిస్థితికి వచ్చారు ఒకే ఊరిలో రెండు వర్గాలు, రెండు ధ్వజాలు. ఒకే ఉత్సవానికి వేర్వేరు వేదికలు ఉండడం మిత్రులుగా ఉన్నవారు శత్రువులుగా, శత్రువులుగా ఉన్నవారిని మిత్రులుగా మారడం కొన్నిసార్లు బంధువులను కూడా బద్ద శత్రువులుగా మారుస్తున్నాయి ఈ పల్లె రాజకీయాలు

**లిఐక్యత బదులు విభజన**

చాలా చోట్ల ఊరి పంచాయతీ సమావేశాలు అభివృద్ధి



చర్చల కోసం కాకుండా పరస్పర ఆరోపణలకు అడ్డాగా మారాయి. పంచాయతీ కార్యాలయం ఎదుట జరిగే సమావేశాల్లో అభివృద్ధి ప్రణాళికల గురించి కన్నా, పార్టీల గొడవలు, కార్యకర్తల కొట్లాటలు,ఎవరు ఎ పార్టీకి చెందినవారో అన్న విషయయాలె ప్రధానాంశాలు అవుతున్నాయి, పల్లెలో , పార్టీకో పెద్ద రాజకీయ నాయకుడు , అతని కింద చిన్న నాయకులు వారి పంతమే నెగ్గాలనే ఆలోచనలు వీటన్నిటి ఫలితంగా గ్రామ అభివృద్ధి పనులు నిలిచిపోయి, రాజకీయ కక్ష్యలు పెరిగిపోతున్నాయి

**ప్రభుత్వ పథకాల దుర్వినియోగం**

ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు అందించే అభివృద్ధి నిధులు, సంక్షేమ పథకాలు... ప్రజలందరికీ చేరాల్సిన దానికి బదులు వర్గ రాజకీయాలకు బలైపోతున్నాయి. నిత్యావసర సదుపాయాలు, ఉపాధి అవకాశాలు కొందరికి మాత్రమే పరిమితమవుతున్నాయి. అసలైన అర్హులైన అవసరమైన వారికి రాకుండా ఈ వర్గ రాజకీయాలు అడ్డుకుంటున్నాయి. చాలా మంది వృద్ధులు, మహిళలు, పేదలు ఈ సంక్షేమ పథకాలకు



దూరమవుతున్నారు

**అలాగే గ్రామ అభివృద్ధి కుంటుపడుతుంది**

గ్రామీణ యువతలో నిరాశ

ఒకప్పుడు గ్రామాభివృద్ధికి కలలు కన్న యువత రాజకీయ అసహనంతో అట్టుడుకుతున్నారు. వారి హృదయాల్లో నూతన ఆశలు మొలకెత్తాల్సిన సమయంలో, అవి నిరాశ మబ్బుల్లో మరుగునపడుతున్నాయి. "ఊరంతా కలిసికట్టుగా ఎదగాలి" అనే కలలు, "మా వర్గమే గెలవాలి" అనే కాంక్షలొ కనుమరుగైపోతున్నాయి

**గెలుపు అంటే ఏమిటి?**

ఒక పార్టీ గెలిచి మరొకటి పార్టీ ఓడినప్పుడు గ్రామం గెలవదు. గ్రామం గెలవడం అంటే ప్రతి ఇంట్లో వెలుగు నిండడం. ప్రతి కుటుంబంలో సంపద పెరగడం. గ్రామంలో పిల్లలకు మెరుగైన విద్య, వైద్య సేవలు అందడం. వృద్ధులకు గౌరవం లభించడం. ప్రభుత్వ పథకాలు బలహీన వర్గాల వారికి అందడం,గెలుపు అంటే సామూహిక అభివృద్ధి.

ఆలోచనా విధానం మారాలి

రాజకీయలు చేయడం, పార్టీలకు మద్దతుగా నిలవడం తప్పుకాదు ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ఓటరు ఎన్నికల ద్వారానే తన భవిష్యత్తు ను నిర్ణయించే నాయకున్ని ఎన్నుకునే హక్కు వుంది, కాని అది గ్రామ స్థాయిలో వ్యక్తిగత పగలు, ప్రతీకారాలకు సాధనంగా మారుతుంది, అందుకే గ్రామాల్లో ప్రజలు విచక్షణతో మెలగాలి, పెద్ద పెద్ద నాయకులు అంతా బాగానే ఉంటారు కాని గ్రామాల్లో సామాన్య కార్యకర్తలు మాత్రం కక్ష్యలతో జీవిస్తుంటారు.

ఇలా పగలు పెంచుకుంటూ పోతే మనుషులు మాత్రమే కాదు, పల్లె కూడా నాశనమవుతుంది. వర్గ, కుల బలహీనతల్ని వదిలి, గ్రామాన్ని బ్రతికించుకోవాలి, అభివృద్ధి పథంలో నడిపించుకోవాలి, రాజకీయం వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాక, గ్రామ సమష్టి శ్రేయస్సు కోసం చేయాలి .

తాత్కాలికమైన వాటి కోసం బంధాలను, స్నేహాలను దూరం చేసుకోవడం చాలా తప్పు

రాజకీయం ఎప్పుడూ అభివృద్ధికై వుండాలి కాని వినాశనానికి కాదు

**గ్రామాభివృద్ధే నిజమైన గెలుపులి**


ఈ రాజకీయ పగలను పక్కనపెట్టి, మళ్ళీ పల్లె సౌభ్రాతృత్వాన్ని, సహకారాన్ని తిరిగి తీసుకురావాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది. మన పల్లెను మళ్ళీ పచ్చగా, సస్యశ్యామలంగా మార్చడం ఎంతైన అవసరం,అభివృద్ధి మార్గంలో అందరూ కలిసికట్టుగా సాగితే. అదే ప్రజాస్వామ్యానికి నిజమైన విజయం ..

**జి. అజయ్ కుమార్**
**కాలామిస్ట్**

# మన నిశ్శబ్ద విప్లవం తీరే వేరు!

ఉత్తర భారతదేశంలో నిశ్శబ్ద విప్లవం ఒకటి జరిగి తీవ్ర సామాజిక మార్పులకు దారితీసిందంటే ఒకపట్టాన నమ్మలేం! ఒకనాటి ఉత్తరాది గురించి అంబేద్కర్ 1955లో అన్న మాటలను గుర్తుచేసుకుంటే ఆ విప్లవం ఇంకా విచిత్రంగా కనపడుతుంది. "ఉత్తర, దక్షిణాది మధ్య తేడా చాలా ఉంది. ఉత్తరాది సంప్రదాయశీల మైంది. దక్షిణాది పురోగమనభరితమైంది. ఉత్తరాది మూఢనమ్మకాలతో ఉంటే దక్షిణాది హేతుబద్ధంగా ఉంటుంది. విద్యలో దక్షిణాది ముందడుగు వేసింది. ఉత్తరాది వెనుకబడింది. దక్షిణాది సంస్కృతి ఆధునికమైంది. ఉత్తరాది సంస్కృతి ప్రాచీనమైంది" అంటూ ఎన్నో తేడాలను ప్రస్తావించిన అంబేద్కర్ ఉత్తరాది పాలనను దక్షిణాది ఎలా సహించగలదు? అన్న ప్రశ్నను కూడా లేవనెత్తారు. ఉత్తర%-%దక్షిణాదుల మధ్య తేడాల గురించి అంబేద్కర్‌కే గాక ఇప్పటికీ చాలా మంది మేధావులకు ఇలాంటి అభిప్రాయాలే ఉన్నాయి. దక్షిణాది నేతలు సైతం మూఢనమ్మకాలను పోత్సహిస్తున్నా రాజకీయ విమర్శలు చేసేటప్పుడు మాత్రం 'ప్రగతిశీల దక్షిణాది' అంటూ మాట్లాడుతూనే ఉన్నారు. రాజకీయ అంశంగా దక్షిణాది ప్రగతిశీలత మారినంత మాత్రాన ఆ భావనకు ఎంతోకొంత వాస్తవిక పునాది లేదని చెప్పలేం.రాజకీయాలపరంగా 1980ల నుంచి ఉత్తరాదిలో పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. అగ్రకులాల రాజకీయ ఆధిపత్యాన్ని తోసిపుచ్చే జైత్రయాత్రను అక్కడి బీసీలు ఆరంభించారని పేర్కొంటూ దాన్నొక నిశ్శబ్ద విప్లవంగా సూత్రీకరిస్తూ ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు క్రిస్టఫ్ జఫలాట్ 2003లో 500 పేజీల పుస్తకాన్నే రాశారు. దాని పేరు భారతీయ నిశ్శబ్ద విప్లవం. జఫలాట్ విశ్లేషణంతా ప్రధానంగా ఉత్తరాదికే పరిమితమైంది. బీసీలకు రిజర్వేషన్ల కల్పనలో దక్షిణాది ఎలా ముందుందో తగినంత లోతుగానే వివరించినా ఉత్తరాదిలో రాజకీయ మార్పులను వెల్లడించటమే ప్రధానంగా అందులో కనపడుతుంది.

దక్షిణాదిలో రిజర్వేషన్లకు వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. దేశంలో రిజర్వేషన్లు విస్తృతస్థాయిలో అమలవ్వటానికి దక్షిణాది ప్రయోగాలే ప్రేరణ. ఎగుడుదిగుడులు ఎదుర్కొన్నప్పటికీ ఉత్తరాదితో పోల్చితే చాలా ముందుగా దక్షిణాదిలో బీసీ రిజర్వేషన్లు అమలయ్యాయి. అవెన్నో మార్పులనూ తీసుకొచ్చాయి. దక్షిణాదిన ఉద్యోగాల్లో బీసీల శాతం నిర్దేశించిన కోటాలను దాటటమూ ఆ మార్పుల్లో భాగమే. ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్‌లో 1985 నాటికే ఉద్యోగుల్లో బీసీలు 28 శాతం ఉన్నారన్న విషయాన్ని జఫలాట్ ప్రస్తావించారు. ఓపెన్ కేటగిరీ పోస్టులకు సంబంధించి అగ్రకులాలతో పోటీపడటం బీసీలకు సాధారణమైంది. యాభైశాతానికి కాస్త అటూఇటూగా ఉద్యోగాలనూ విద్యారంగంలో సీట్లనూ దక్కించుకునే ప్రక్రియా మొదలైంది. మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల విషయంలో ఇది స్పష్టంగా కనపడుతోంది. ఇటీవల తెలంగాణ గ్రూప్%-%1 ఉద్యోగాల మెయిన్ పరీక్ష ఫలితాలను చూసినా ఇదే అర్థమవుతుంది. అత్యధిక మార్కులు సాధించిన 500 మందిలో 228 మంది బీసీ అభ్యర్థులే ఉన్నారు. అంటే 45.6శాతం మంది. ఇక ఎస్సీ (50), ఎస్టీ (38) అభ్యర్థులను కూడా కలుపుకొంటే మూడు వర్గాల వారు 63.2శాతం మంది అవుతారు. అధిక మార్కులు సాధించిన వందమంది జాబితానే తీసుకుంటే బీసీ అభ్యర్థులు 48శాతం ఉన్నారు. ఇక్కడే మరో విషయాన్ని కూడా స్పష్టంగా చూడొచ్చు. జనాభా శాతానికి అనుగుణంగా బీసీలు లక్ష్యానికి చేరువవుతుంటే ఎస్సీ, ఎస్టీల్లో ఇంకా దూరంలోనే ఉన్నట్లుగా గ్రూప్%-%1 ఫలితాలను చూస్తే అర్థం అవుతుంది. అధిక మార్కులు పొందిన 100 మందిలో ఎస్సీలు ముగ్గురు, ఎస్టీలు అయిదుగురు ఉండటమే దీనికి నిదర్శనం. అధిక మార్కులు వచ్చిన 500 ర్యాంకులను పరిగణనలోకి తీసుకుంటే ఎస్సీ, ఎస్టీ శాతాలు కొంత పెరిగినా నిర్దేశించిన వాటా కంటే తక్కువే ఉన్నారు.రిజర్వేషన్ల కోటాకు మించి బీసీలు ప్రగతి సాధిస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ సోమవారం శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టింది. ఇదో విచిత్రమైన సన్నివేశం.

అందుబాటులోని కొన్ని గణాంకాలను చూస్తే ఇప్పటికే 42 శాతం దరిదాపుల దాకా బీసీల ప్రాతినిధ్యం చేరినట్లు కనపడుతుంది! పోటీ పరీక్షల ఫలితాల విశ్లేషణా దీన్నే సూచిస్తోంది. ఇది పక్కాగా నిర్ధారణ కావాలంటే అధికారిక సమాచారం ఉండాలి. అటువంటి సమాచారాన్ని ప్రభుత్వం మాత్రమే వెల్లడించాలి. కులగణన సర్వేలో లభ్యమైన సమాచారాన్నీ ఇంతవరకూ బహిరంగపర్చలేదు. బిహార్ ప్రభుత్వం తాను చేపట్టిన కులగణన సమాచారాన్ని ధైర్యంగానే వెల్లడించింది. ఉద్యోగాల్లో ఏ కులం వారు ఎంతమంది ఉన్నారో తెలిపింది. తెలంగాణలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నం. బిల్లు లక్ష్యాలను వివరించే అనుబంధంలో స్థూలంగా కూడా అటువంటి సమాచారాన్ని పొందుపరచలేదు. బీసీలకు తగిన ప్రాతినిధ్యం లేదని బుసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ తేల్చిందని ప్రభుత్వం పేర్కొందే తప్ప సమగ్ర సమాచారాన్ని త్వరలో సభ ముందు ఉంచుతామనీ కూడా ప్రకటించలేదు. స్థానిక సంస్థలతో పాటు విద్యా, ఉద్యోగ విషయాల్లో రిజర్వేషన్లను పెంచేందుకు సిఫార్సులను చేసే పనినీ బుసాని కమిషన్‌కే అప్పగించారు. ఒకే వ్యక్తితో రెండు కమిషన్లు ఏర్పాటయ్యా యన్న మాట!విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యంలేదని గణాంకాలతో నిరూపిస్తేనే న్యాయ సమీక్షముందు చట్టం నిలబడే అవకాశం ఉంటుంది. ఉద్యోగులకు సంబంధించి కులాల లెక్కలను తీయటం ప్రభుత్వానికి పెద్ద కష్టం కాదు. కులం వెనుకబాటు ఆధారంగా కల్పించే రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని ఎందుకు దాటాల్సి వస్తోందో వాదించటానికి గణాంకాలే ఆధారం. న్యాయస్థానాలకు వాటిని సమర్పిస్తేనే 50 శాతం పరిధిని పునఃపరిశీలించే అవకాశం కొంతైనా ఉంటుంది. మండల్ కమిషన్ నివేదికలో బీసీలకు సంబంధించి అటువంటి సమాచారాన్ని పొందుపరచారు కాబట్టే 27 శాతం రిజర్వేషన్లు గట్టెక్కగలిగాయి. 1980ల నాటికి కేంద్రప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీల ప్రాతినిధ్యం ఎస్సీల కంటే తక్కువగా ఉందనే విషయాన్ని మండల్ కమిషన్ పేర్కొంది. ఆ అంశమే అప్పుడు కీలకంగా మారింది. ఏకసభ్య కమిషన్ అలా చేసి ఉంటే కులాలవారీ ఉద్యోగుల, విద్యార్థుల సమాచారాన్ని సేకరించి మదింపుచేసి ఉండాలి.జఫలాట్ విశ్లేషించినట్లుగా నిశ్శబ్ద విప్లవం ఉత్తరాది రాజకీయ రంగంలో కులాల బలబలాలను మార్చివేస్తున్నా కేంద్ర ఉద్యోగాల్లో బీసీల ప్రాతినిధ్యం ఇంకా ఆశించినంతగా పెరగటం లేదు.

27 శాతం రిజర్వేషన్లను ఇప్పటికీ బీసీలు ఉపయోగించుకోలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రచురించిన సామాజిక సంక్షేమ గణాంకాల నివేదిక కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంది. 2022 జనవరి 1 నాటికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 21.98శాతం మాత్రమే బీసీలు ఉన్నారు. అదే ఎస్సీ (16.82శాతం), ఎస్టీ (7.33 శాతం)లైతే వారికి నిర్దేశించిన రిజర్వేషన్లకు సమానంగానే ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం లభించింది.రాష్ట్రపతి ఆమోదాన్ని పొంది, కేసులేమైనా పడితే వాటినీ ఎదుర్కొని అనుకున్నట్లుగా 42శాతం రిజర్వేషన్లు తెలంగాణలో అమలైన పక్షంలో ఉద్యోగ, విద్యాముఖ చిత్రం బాగా మారుతుంది. విద్య, ఉద్యోగాల్లో జనాభాని మించి ప్రాతినిధ్యం బీసీలకు భవిష్యత్తులో లభించే అవకాశాన్నీ కొట్టేయలేం. ఆ పరిణామం ఎలాంటి మార్పులకు, ప్రతిస్పందనలకు దారితీస్తుందో ఇప్పుడే చెప్పలేం. కులాల వర్గీకరణను మరింత విస్తృతపరచాలనే డిమాండ్లు తలెత్తవచ్చు. సంపన్నశ్రేణిపై వివాదాలూ పెరగొచ్చు.

విద్యా, ఉద్యోగ విషయాల్లో పరిణామాలన్నీ దక్షిణాదిన ఒకే రీతిలో జరుగుతూ బీసీల ప్రాతినిధ్యం జనాభా శాతానికి మించి పెరిగితే దాన్నొక నిశ్శబ్ద విప్లవంగానూ భావించొచ్చు! తమిళనాడులో లాగా రాజకీయాధికారం కూడా అగ్రకులాల చేజారితే సామాజిక పరివర్తన సంపూర్ణమవుతుంది! ఈ సామాజిక పరిణామంతో సమస్యలన్నీ తీరతాయా? దాన్నొక నిజమైన సామాజిక విప్లవంగా భావించొచ్చా? అన్నది అప్పటికీ పెద్ద ప్రశ్నగానే ఉంటుంది. ఉద్యోగాల్లో ప్రాతినిధ్యాన్ని, రాజకీయ అధికారంలో మార్పులను కులదృష్టితో చూస్తే తమిళ సమాజమే ఆదర్శం అవుతుంది. కానీ ఆర్థిక అసమానతలతో పాటు అనేక సామాజిక సమస్యలు అక్కడ ఇంకా ప్రబలంగానే ఉన్నాయి. కొన్ని కులాలకు అనుచిత ఆధిపత్యమూ ఉంది. సత్తనాథన్ బీసీ కమిషన్ ఆ విషయాన్ని 1970ల్లోనే స్పష్టంచేసింది. మానవాభివృద్ధి సూచికలో కొంత మెరుగుగానే ఉన్నా మొత్తంగా తమిళనాడును అద్భుత ఆదర్శ నమూనాగా భావించే పరిస్థితి లేదు. ఆర్థిక అసమానతల వల్ల ఒకే కులంలో అనేక వర్గాలు పుట్టుకొచ్చాయి. అందుకే ఒక కులం మొత్తాన్ని ఒక వర్గంగా భావించే పరిస్థితి వేగంగా కనుమరుగైపోతోంది. ఉత్తర-దక్షిణాది తేడాలకు సంబంధించి మరొక విషయాన్ని కూడా ప్రస్తావించుకోవచ్చు. ఉత్తరాదిన రాజకీయాల్లో వచ్చిన నిశ్శబ్ద విప్లవం ఉద్యోగాల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెద్దగా పెంచలేదు.

## అద్వైత దీప్తి

భక్తి




ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతాలను 'త్రిమతాలు'గా వ్యవహరిస్తారు. వాటిని ప్రవచించినవారు శ్రీమధ్వాచార్యులు, శ్రీఆదిశంకరులు, శ్రీమద్రామానుజాచార్యులు. వారిలో ఆదిశంకరులు, రామానుజాచార్యుల మధ్య సుమారు 400 ఏళ్ళ కాల వ్యవధి ఉన్నప్పటికీ... వారిద్దరి జన్మ తిథి వైశాఖ శుద్ధ పంచమి (నేడు) కావడం విశేషం. వారు స్థిరపరచిన సంప్రదాయాలు ఈనాటికీ అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ... భక్తి, ఆధ్యాత్మికతలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ధర్మ సంస్థాపనకోసం ప్రతి యుగంలోనూ జన్మిస్తానన్నాడు శ్రీకృష్ణుడు. హిందూ ధర్మం శాఖోపశాఖలుగా చీలిపోయి, ఛాందసత్వం పెరిగిపోయి ధర్మానికి హాని కలిగినప్పుడు... దాన్ని చక్కదిద్ది, సన్మార్గాన్ని చూపించడానికి సాక్షాత్తూ శంకరుడే ఆదిశంకరునిగా అవతరించారంటారు పెద్దలు. జీవుడు, దేవుడు ఒకటేననే అద్వైతాన్ని ప్రబోధించడంతో పాటు అపారమైన ఆధ్యాత్మిక జ్ఞాన సంపదను గ్రంథరూపంలో అందించిన మహనీయుడు ఆదిశంకరాచార్యులు. భారతీయ తత్త్వ చింతనపై ఎన్ని తరాలైనా చెరగని ముద్రవేసిన ఆచార్యులలో ప్రథముడు, జగద్గురువు ఆది శంకరులు. బౌద్ధ, జైన మతాలను నాటి పాలకులు అవలంబించి, వాటి వ్యాప్తికి దోహదం చేయడంతో ప్రమాదంలో పడిన హిందూ ధర్మాన్ని పునరుద్ధరించడానికి ఆయన ఎనలేని కృషి చేశారు. ఆసేతు హిమాచలం పర్యటించారు. వైదిక మతాన్ని, అద్వైత సిద్ధాంతాన్ని వ్యాప్తి చేయడం కోసం దేశం నాలుగు దిక్కుల్లో పీఠాలు స్థాపించారు. వందల ఏళ్ళ తరువాత కూడా ఆ మఠాలు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వాన్ని అందిస్తున్నాయి. ఇది శ్రీశంకరుల సంకల్ప శుద్ధికి తార్కాణం.శ్రీ శంకరులు కేరళలోని కాలడి అనే గ్రామంలో జన్మించారు. ఆయన తల్లితండ్రులు ఆర్యాంబ, శివగురు. అయిదేళ్ళ వయసులో... తల్లి అనుమతితో ఆపత్సన్యాసాన్ని స్వీకరించిన శంకరులకు క్రమ సన్యాసాన్ని గోవింద భగవత్పాదులు అనుగ్రహించారు. తదనంతరం వారణాసి నగరంలో వ్యాసుని ఆదేశం మేరకు రచనా వ్యాసంగాన్ని చేపట్టారు. వ్యాస విరచిత ప్రస్థానత్రయమైన భగవద్గీతకు, ఉపనిషత్తులకు, బ్రహ్మసూత్రాలకు భాష్యాలు రాశారు. అలాగే, దేవతలను స్తుతిస్తూ ఆయన రచించిన శ్లోకాలు నేటికీ ప్రాచుర్యంలో ఉన్నాయి. శ్రీ శంకరులు పుట్టినప్పుడు ఆయనకు నిర్దేశితమైన ఆయుష్షు ఎనిమిదేళ్ళే. సన్యాసంతో మరో ఎనిమిదేళ్ళు, వ్యాసుడి అనుగ్రహంతో మరో పదహారేళ్ళు... మొత్తం ముప్పై రెండేళ్ళపాటు ఆయన ఈ భూమిపై జీవించారు. ఆ కాలంలోనే ఆయన అనన్య సామాన్యమైన అద్భుతాలెన్నో చేశారు. హిందూ ధర్మంలోని వివిధ శాఖలలో ఉన్న ఛాందస భావాలను, మూఢ విశ్వాసాలను శ్రీ శంకరులు తొలగించారు. దైవం అనే గమ్యాన్ని చేరడానికి ప్రయాణించే మార్గాలు వేరైనంత మాత్రాన... తమ మార్గమే గొప్పది అనే పిడివాదం తగదని బోధించారు. షణ్ముఖ స్థాపనాచార్యునిగా వినుతికెక్కారు. ఆ మత మార్గాల్లోని సాత్వికతను వెలికి తీసి, వారి వారి సంప్రదాయాలకు అనుగుణంగా తమ దేవతలను ఆరాధించడానికి వీలుగా... పంచాయతన పూజను ఏర్పాటు చేశారు. దేశంలో ఆలయ వ్యవస్థను పటిష్టం చేసి, పూజావిధానాలను నిర్దేశించారు.




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
ఆదివారం
04, మే, 2025


# మామిడి పండ్లు కొంటున్నారా?



ఇది మామిడి పండ్ల సీజన్. ఎక్కడ చూసినా నోరూరించే మామిడి పండ్లే కంటపడుతూ ఉంటాయి. అలాంటప్పుడు వాటిని తినకుండా ఉండలేం! అయితే ఆ పండ్లు సహజసిద్ధంగా పండినవేనా? లేదంటే అందుకోసం రసాయనాలను ఉపయోగించారా? ఎలా తెలుసుకోవాలి?

మామిడి పండ్లను మగ్గించడం కోసం క్యాల్షియం కార్బైడ్ అనే రసాయనాన్ని ఉపయోగిస్తూ ఉంటారు. ఈ రసాయనం ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఆ రసాయనం ఆనవాళ్లను ఇలా కనిపెట్టాలి. క్యాల్షియం కార్బైడ్ ఉపయోగించిన మగ్గించిన మామిడి పండ్లు, మొత్తంగా ముదురు పసుపురంగులో ఉంటాయి. వాటి పైన ఆకుపచ్చ రంగు అక్కడక్కడా ఉంటుంది. లేదంటే ఎక్కడా కనిపించదు. సహజసిద్ధంగా పండిన మామిడి పండ్లు తొడిమ దగ్గర తీపి వాసన వెదజల్లుతాయి. కానీ కృత్రిమంగా పండించినవి సింథటిక్ వాసన వెలువరిస్తాయి. అరమగ్గినట్టు కనిపిస్తున్నా, తాకినప్పుడు మరీ మెత్తగా ఉంటే, అవి క్యాల్షియం కార్బైడ్‌తో పండించినవి అని అర్థం.మామిడి పండులో ఒక భాగం పండిపోయి, మెత్తగా ఉండి, మిగతా పండంతా గట్టిగా ఉన్నా ఇలాగే అర్థం చేసుకోవాలి. తెలుపు లేదా బూడిరంగులోని పొడి పండ్ల మీద పైపొరగా పరుచుకుని ఉన్నా, ఆ పండ్లను అనుమానించాలి. పండ్ల మీద ముడతలు ఉన్నా, కృత్రిమంగా పండించినట్టు అనుమానించాలి. క్యాల్షియం కార్బైడ్‌తో నోరు, చర్మం, గొంతు మండుతాయి. ఎక్కువ పరిమాణాల్లో తీసుకున్నప్పుడు తలతిరుగుతుంది.

# వేడుకల్లో వెలిగేలా



పెళ్లిళ్ల సీజన్‌లోకి అడుగు పెట్టేశాం! మరి వేడుకల్లో వెలిగిపోవాలంటే అందుకోసం వేసుకునే మేకప్ కూడా వినూత్నంగా ఉండాలి. అదెలాగో తెలుసుకుందాం!

సన్‌స్క్రీన్ అవసరమేమేకప్ ముందు మాయిశ్చరైజర్, సన్‌స్క్రీన్‌లను తప్పనిసరిగా పూసుకోవాలి. వీటితో వేడుకల్లో లైట్ల వెలుగుకు చర్మం పాడవకుండా ఉంటుంది. మేకప్ కూడా ఎక్కువ సమయం పాటు తాజాగా ఉంటుంది.

**రెండు ఫౌండేషన్లు**

కెమెరా ఫ్లాష్ వెలుగుకు ముఖం మితిమీరి వెలిగిపోకుండా ఉండాలంటే, రెండు భిన్నమైన ఫౌండేషన్లు వేసుకోవాలి. ఇందుకోసం మ్యాట్, సాఫ్ట్ గ్లోయీ రకాలకు చెందిన ఫౌండేషన్లను కలిపి వేసుకోవాలి. జిడ్డు చర్మమైతే, నుదురు, ముక్కు, చుబుకం మీద మ్యాట్ ఫౌండేషన్, మిగతా ముఖమంతా డ్యూయీ ఫౌండేషన్ వేసుకోవాలి. తర్వాత లూజ్ పౌడర్ అద్దుకోవాలి.

**బ్లష్ ముఖ్యం**

పగటి వేళ వేడుకలకు హాజరయ్యేటప్పుడు ముదురు రంగు బ్లష్‌లకు బదులుగా... సహజసిద్ధంగా కనిపించే న్యాచురల్ లేదా రోజీ బ్లష్ ఎంచుకోవాలి. బుగ్గలతో పాటు, కొద్దిగా ముక్కు, చుబుకం మీద కూడా లైట్‌గా బ్లష్‌ను అద్దుకోవాలి.

ఐ షాడో ఇలా...ముఖం మొత్తంలో కళ్లూ, పెదవులే ఫోకల్ పాయింట్లు. కాబట్టి వాటి మీద ప్రత్యేక దృష్టి పెట్టాలి. పగలైనా, రాత్రైనా ముదురు రంగు షాడోలకు దూరంగా ఉండాలి. పేస్టెల్, సాఫ్ట్ మెటాలిక్ ఐ షాడోలను ఎంచుకోవాలి. ముడతలు పడకుండా ఉండేందుకు క్రీమీ షాడోలకు బదులు పౌడర్ ఐ షాడో ఎంచుకోవాలి. పౌడర్ ఐ షాడోలు మేకప్‌లో చక్కగా కలిసిపోయి, ఎక్కువసేపు ఉంటాయి.

**లవ్లీ లిప్‌స్టిక్**

ఎరుపు, ప్లమ్, మెరూన్ రంగు లిప్‌స్టిక్స్ వేడుకలకు బాగుంటాయి.

అలాగే ఐ షాడోకు మ్యాచ్‌అయ్యే లిప్‌స్టిక్ ఎంచుకోవాలి.

గ్లిట్టర్, పేస్టెల్, మోనోటోన్ రంగు లిప్‌స్టిక్స్ పగటిపూట, మెటాలిక్, ముదురు రంగు షేడ్స్ రాత్రి వేడుకలకు



# నైపుణ్యాల వైపు అడుగులు..

నైపుణ్యాల వైపు అడుగులు.. వృత్తి నైపుణ్యాలు పెంచుకోవడానికి చిన్నస్థాయి మహిళా వ్యాపారవేత్తలు ఆసక్తి చూపుతున్నారు. దాదాపు 70 శాతం మంది ఈ వైపుగా అడుగులు వేస్తున్నారు. భారత్ ఉమెన్ ఆస్పిరేషన్ ఇండెక్స్ - 2025 నివేదికలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

వృత్తి నైపుణ్యాలు పెంచుకోవడానికి చిన్నస్థాయి మహిళా వ్యాపారవేత్తలు ఆసక్తి చూపుతున్నారు. దాదాపు 70 శాతం మంది ఈ వైపుగా అడుగులు వేస్తున్నారు. భారత్ ఉమెన్ ఆస్పిరేషన్ ఇండెక్స్ %-% 2025 నివేదికలో ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దేశంలోని ద్వితీయశ్రేణి నగరాలు, చిన్నచిన్న పట్టణాలకు చెందిన 1,300 మందికిపైగా మహిళా వ్యవస్థాపకులు ఈ సర్వేలో పాల్గొన్నారు. వీరిలో అత్యధిక మంది 18 నుంచి 55 ఏండ్లలోపు వారే! సొంతంగా వ్యాపారాలను ప్రారంభించి సమర్థంగా నిర్వహిస్తున్నా.. సంస్థాగతంగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. తాము ఫైనాన్స్, మార్కెటింగ్‌తోపాటు డిజిటల్ కార్యకలాపాల్లో వెనకబడి పోయినట్లు 70 శాతం మహిళా వ్యాపార యజమానులు వెల్లడించారు.

రుణాలు, వ్యాపార నెట్‌వర్క్‌లు, సరైన ప్రాతినిధ్యం లేక.. తమ ఆశయాలు నీరుగారి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో సహచరుల మద్దతు, మార్గదర్శక అవకాశాలకు దూరం అవుతున్నామని చెప్పుకొచ్చారు. సొంతంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నా.. ఆర్థికంగా సొంత నిర్ణయాలు తీసుకోలేక పోతున్నారట. వీరిలో 52 శాతం మంది ఇప్పటికీ డబ్బుల కోసం కుటుంబ పెద్దల దగ్గర చేయి చాస్తున్నారట. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు తమను తక్కువ రుణ అర్హత కలిగినవారిగా భావిస్తున్నారని 54 శాతం మంది వెల్లడించారు కూడా. ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థలో లోతుగా పాతుకుపోయిన లింగ పక్షపాతాన్ని పట్టి చూపుతున్నదని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు.

ఇక తమకు ప్రభుత్వ రంగంతోపాటు మీడియాలోనూ తక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని మరో 49 శాతం మంది చెప్పుకొచ్చారు. ఇది కూడా మహిళల వ్యవస్థాపక సామర్థ్యాన్ని మరింత విస్తృతం చేయాల్సిన సామాజిక అవసరాన్ని సూచిస్తున్నది. 52 శాతం మంది ఇ-కామర్స్, ఎడ్‌టెక్ వంటి డిజిటల్ రంగాలలో పనిచేస్తున్నప్పటికీ.. వీరిలో 12 శాతం మంది మాత్రమే డిజిటల్ నైపుణ్యాలను కలిగి ఉన్నారట. ఈ అవరోధాలన్నీ తమ పురోగతికి ఆటంకం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాంతో, ఆయా రంగాల్లో నైపుణ్యాలను మెరుగుపర్చుకొని.. వ్యాపారాలను మరింత విస్తృతపర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ నివేదిక ఒక బ్లూప్రింట్ మాత్రమేనని.. ఈ రంగంలో వ్యవస్థాగత అంతరాలను అందుకు తగిన పరిష్కారాలను చూపాలని



తగ్గించాల్సిన అవసరం ఉన్నదని సర్వే ప్రతినిధులు చెబుతున్నారు. ఇందుకోసం బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు, వివిధ వేదికలు, విధాన రూపకర్తలు.. మహిళా వ్యవస్థాపకులకు అండగా నిలవాలని కోరుతున్నారు. వారు ఎదగడానికి సహాయపడాలనీ,

# నవ్వుల బాటసారి



పధ్నాలుగేళ్లకే తల్లిని పోగొట్టుకున్నారు. ఆ వయసులో పెళ్లి చేసుకోమని తండ్రి బలవంతం పెట్టడంతో... ఇల్లు వదిలి వెళ్లిపోయారు. అనుకోకుండా అమెరికా చేరి... ఉన్నత చదువులు చదివి... స్టాండప్ కమెడియన్‌గా నవ్వులు విరబూయిస్తున్నారు. స్క్రీన్ రైటర్‌గా... పాడ్ కాస్టర్‌గా... రచయితగా... వైవిధ్యమైన పాత్రలు పోషిస్తున్న ఆమె... ఇటీవల నటిగా మరో కొత్త పాత్రలో ఒదిగిపోయారు. అమెరికాలో స్థిరపడిన భారత స్టాండప్ కమెడియన్... యాభై ఏళ్ల జర్నా గార్గ్ ముచ్చట ఇది.

"చిన్నప్పటి నుంచే కలలు కనడం... ఆ కలను నిజం చేసుకోవడానికి అహర్నిశలూ శ్రమించడం... నా జీవితంలో ఇవేవీ లేవు. నా బాల్యం, కౌమారం అంతా ముంబయి మహానగరంలోనే సాగింది. పధ్నాలుగేళ్లప్పుడు అనారోగ్యంతో మా అమ్మ మరణించింది. కొద్ది రోజులకే నాకు పెళ్లి చేయాలని నిశ్చయించారు మా నాన్న. ఇప్పుడే పెళ్లి వద్దంటే... వినలేదు.

నాలో నేనే ఎంతో బాధపడ్డాను. నా చుట్టూ ఉన్న గోడలు మీద కూలుతున్న అనుభూతి. అందరూ ఉన్నా... ఒంటరినయ్యానన్న బాధ. నా ముందు ఉన్నవి రెండే దారులు... నాన్న చూసిన అబ్బాయిని పెళ్లి చేసుకోవడం. లేదంటే ఇల్లు వదిలి వెళ్లిపోవడం. టీనేజీ వయసు కదా... ఉడుకు రక్తం. నా దారి నేను చూసుకోవాలనుకున్నా. విశేషమేమంటే... అడుగు బయట పెట్టగానే బంధువులు, స్నేహితులు నా కోసం ఇంటి తలుపులు తెరిచారు. అది ఎంతో ధైర్యాన్నిచ్చింది. నేను ఎక్కడ ఉంటే అక్కడ నవ్వులు విరబూస్తాయని అందరూ అంటుండేవారు. వారందరూ నన్ను ఆదరించడానికి అది కూడా ఒక కారణమైంది.

**సాహసోపేత నిర్ణయం...**

అయితే ఇంటి నుంచి బయటకు వచ్చేశాక... ముంబయిలో ఎక్కువ రోజులు లేను. ఉన్నట్టుండి నా మనసు అమెరికా వైపు మళ్లింది. దానికి కారణం... మా అక్క. తను ఓహియోలోని ఆక్రన్‌లో ఉండేది. 'నేనూ అక్కడికి వచ్చేస్తా'నంటే సరేనంది. మరో ఆలోచన లేకుండా అమెరికా వెళ్లిపోయాను. అక్క, తన కుటుంబం నన్ను ఎంతో ఆదరించారు. నిజంగా నా జీవితంలోనే అది ఒక సాహసోపేత నిర్ణయం. 'యూనివర్సిటీ ఆఫ్ ఆక్రన్' నుంచి ఫైనాన్స్‌లో డిగ్రీ పూర్తి చేశాను. తరువాత 'కేస్ వెస్టర్న్ రిజర్వ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ లా'లో లా చదివాను. కాలేజీ రోజులను ఎంతో ఆస్వాదించాను.

పదహారేళ్లు ఇంట్లోనే...

చదువు అవ్వగానే 1998లో షలబ్ గార్గ్‌ను పెళ్లి చేసుకున్నాను. మాకు ముగ్గురు సంతానం. భర్త, పిల్లలు, వాళ్లకు కావల్సినవి చూసుకోవడం... పదహారేళ్లు ఇంట్లోనే గడిచిపోయాయి. ఒక రోజు మా పిల్లలు అన్నారు... 'అమ్మా... నువ్వు స్టాండప్ కమెడియన్‌గా ప్రయత్నించు' అని. పదిహేనేళ్లు ఇల్లాలి పాత్ర సమర్థవంతంగా పోషించిన నేను... పిల్లల ప్రోత్సాహంతో స్టాండప్ కమెడియన్‌గా కొత్త అధ్యాయం మొదలుపెట్టాను. 2018లో... న్యూయార్క్ నగరం... మైక్ పట్టుకొని వేదిక ఎక్కి తొలిసారి ప్రదర్శన ఇచ్చాను. పూర్తిస్థాయి స్టాండప్ కమెడియన్‌గా మారడానికి ఆ షో దోహదపడింది. మరుసటి ఏడాది అదే నగరంలో మరో ప్రదర్శన. నాటి నుంచి మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు.

స్క్రీన్ ప్లే...అయితే నేను హాస్య గుళికలు ఇవ్వడంతోనే సరిపెట్టుకోలేదు. ఎప్పటి నుంచో అంతర్లీనంగా దాగివున్న భావాలు అక్షరాలుగా బయటకు రావడం మొదలయ్యాయి. ఖాళీ దొరికినప్పుడు వాటన్నిటినీ కలం పట్టుకొని కాగితం మీద పెట్టేసేదాన్ని. ఆ క్రమంలోనే అనుకోని అవకాశం ఒకటి వచ్చింది... సినిమాకు స్క్రీన్ ప్లే రాయమని. అలా 'రీఅరేంజ్డ్' అనే చిత్రంతో రచయితను అయ్యాను. విశేషమేమంటే... ఆ చిత్రానికి 'ఆస్టిన్ ఫిలిమ్ ఫెస్టివల్'లో ఉత్తమ కామెడీ స్క్రీన్ ప్లే అవార్డు దక్కింది. పదకొండు వేల ఎంట్రీల్లో నాకు అవార్డు రావడం ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను.

ఆ తరువాత మరికొన్ని చిత్రాలకు కూడా స్క్రీన్‌ప్లే రాశాను. అంతేకాదు... ఇటీవలే నా జీవిత విశేషాలతో కూడిన సరదా పుస్తకం 'దిస్ అమెరికన్ ఉమన్' ఆవిష్కరణ జరిగింది. దానికి అద్భుతమైన స్పందన వస్తోంది.ఆత్మసంతృప్తి కోసం...బాధగా ఉన్నప్పుడు హాస్యం చికిత్సలా ఉపయోగపడుతుంది. మన దృక్పథాన్ని సానుకూలంగా మారుస్తుంది. ఇన్నేళ్ల నా ప్రయాణంలో నాకు బోధపడిన సత్యం ఇది. అందుకే సాధ్యమైనంత మందికి హాస్యం పంచడానికి ప్రయత్నిస్తున్నాను. అమెరికాలోని ప్రముఖ క్లబ్స్, ఇతర వేదికల్లో కూడా ప్రదర్శనలు ఇస్తున్నాను. ఇవన్నీ డబ్బు తీసుకొని చేసే షోలు. కానీ ఎలాంటి పారితోషికం తీసుకోకుండా కొన్ని స్వచ్ఛంద సంస్థల కోసం ఉచితంగా షోస్ చేస్తున్నాను. ఇది నా ఆత్మసంతృప్తి కోసం. ఈ ప్రయాణంలో ఎన్నో అవార్డులు గెలుచుకున్నాను. అవన్నీ నాకు ఎనలేని స్ఫూర్తిని, నూతనోత్తేజాన్ని ఇస్తాయి.


# ఏసీ గదుల్లో కాఫీ సువాసనలు!

ఏసీ గదుల్లో వాసన సాధారణమే. అంతేకాదు తలుపులు, కిటికీలు మూసి ఉంచే గదుల్లోనూ వాసన వస్తుంది. ఎప్పటికప్పుడు గాలి మారకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. ఇక మూసి ఉంచిన గదుల్లో, గోడకు తేమ ఉండే గదుల్లో పెరిగే ఫంగస్, ఆల్గే వల్ల వాసన ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఈ దుర్వాసన పోగొట్టేందుకు ఎయిర్ ఫ్రెష్‌నర్లను ఉపయోగిస్తుంటారు. అయితే, రసాయనాలతో తయారైనవి కాబట్టి, ఇవి గాలిని స్వచ్ఛంగా మార్చకపోగా కలుషితం చేస్తాయి. ఈ గాలిని పీల్చినప్పుడు నవజాత శిశువులు అనారోగ్యం పాలవుతారు. ఆస్తమా, శ్వాస సమస్యలు, అలర్జీ ఉన్నవాళ్లు కూడా ఇబ్బంది పడతారు.

ఇలాంటి సమస్యలు లేకుండా ఏసీ గదుల్లో, మూసి ఉన్న గదుల్లో సువాసన రావాలంటే కాఫీతో కూడా ఎయిర్ ఫ్రెష్‌నర్లు తయారు చేసుకోవచ్చు. దీనికోసం.. ఒక చిన్న మట్టిపాత్రలో కాఫీ గింజలు, దాల్చినచెక్క, వెనిలా పోయాలి. దీన్ని చిన్నమంట మీద ఉంచితే కాఫీ గింజలు, దాల్చినచెక్క వెనిలాలో ఉడుకుతున్నప్పుడు సువాసన వెదజల్లుతాయి. ఈ సహజమైన ఎయిర్ ఫ్రెష్‌నర్ ఉపయోగించడం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలూ రావు. ఇంకేం ఈ వేసవిలో రసాయనాలతో కూడిన ఎయిర్ ఫ్రెష్‌నర్స్ వాడకుండా అవసరమైనప్పుడల్లా కాఫీ అరోమాను ఆస్వాదించండి.



# కిడ్నీలో రాళ్లకు హెూమియో చికిత్స



మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఈ మధ్య కాలంలో చాలా మందిలో కనిపిస్తున్న సమస్య. ఒక సర్వే ప్రకారం భారత్‌లోని పురుషుల్లో 10.6 శాతం, స్త్రీలలో 7.1 శాతం ఈ సమస్యతో బాధపడుతున్నారని తేలింది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, స్థూలకాయం వంటివి దీనికి ప్రధాన కారణాలు. మన శరీరం ఒక భారీ కర్మాగారం లాంటివి. ఇందులో నిరంతరం రకరకాల జీవక్రియలు జరుగుతుంటాయి. వీటిలో మూడు విసర్జక అవయవాలు కీలక పాత్ర పోషిస్తాయి. అవి మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, చర్మం. వీటిల్లో 90 శాతం మలినాలను విసర్జించేది మూత్రపిండాలే. కిడ్నీలు రక్తంలోని విష పదార్థాలను, అదనపు నీటిని క్రమంగా తొలగిస్తుంటాయి. మన మూత్రపిండాలు రోజుకు 200 లీటర్ల రక్తాన్ని వడపోస్తాయి. నేటి ఆధునిక జీవన శైలిలో చాలామంది సరిపడా నీళ్లు కూడా తాగలేకపోతున్నారు. ఫలితంగా మూత్రపిండాల్లో రాళ్ల సమస్య పెరుగుతోంది. చాలా సందర్భాల్లో ఈ రాళ్లు చిన్నవిగా ఉండి, మూత్రంతో విసర్జింపబడతాయుయి. కొన్నిసార్లు రాళ్ల పరిమాణం పెద్దవిగా ఉండి, మూత్ర నాళాల్లో చిక్కుకుని తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి.

కారణాలుజి

అధిక బరువు, ద్రవపదార్థాలు సరిపడా తీసుకోకపోవడం

మూత్రావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్

జన్యుపరమైన ఇన్‌ఫెకనుఉ్ల

ఎక్కువగా వేడి వాతావరణంలో ఉండటం

వంశపారంపర్యం

కొన్ని రకాల మందుల వాడకం

లక్షణాలుజి

పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి

నీరసం, వికారం, తీవ్రమైన జ్వరం

మూత్రంలో రక్తం పడటం (దీన్ని హిమచ్యూరియా అంటారు)

మూత్రంలో మంట, చీము రావడం

జాగ్రత్తలుజి

నీటిని ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 4 లీటర్ల ద్రవ పదార్థాలు తీసుకోవాలి.

కిడ్నీలో ఆక్సెలేట్ రాళ్లు ఉంటే, ఆక్సలేట్ ఉండే పదార్థం, అంటే చాక్‌లెట్, పాలకూర, సోయా, ఎండు చిక్కుడు వంటివి తీసుకోకూడదు.

కాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. కాబట్టి అవి శరీరానికి అందేలా ఆహార నియమాలు పాటించాలి.

కూల్‌డ్రింక్‌లను అసలు ముట్టుకోకూడదు

**నిర్ధారణ పరీక్షలు**

కిడ్నీ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్, కిడ్నీ పరీక్ష రక్త పరీక్ష, మూత్ర పరీక్ష

**హెూమియో చికిత్స**

హెూమియోపతిలో శారీరక, మానసిక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లు తొలగించవచ్చు. రాళ్ల పరిమాణం, అవి ఏ వైపు ఏర్పడ్డాయో వంటి వివరాల ఆధారంగా మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. మ్యుఖ్యంగగాఆ బెరిబెరి వల్గరీస్, సరసపరిల్లా, కలెబారియకార్బ్, పెరిర బ్రావ, కొలొసింత్ మందులను డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి.


# హస్తకళాభరణం!

బంగారపు హంగులు లేవు. వెండికే సొంతమైన ధగధగల్లేవు. ముత్యాల మెరుపుల్లేవు. రత్నాల రాచ మర్యాదలూ లేవు. అయితేనేం, ఆ నగల వగలు చూడాల్సిందే. ధర తక్కువ. వైవిధ్యం ఎక్కువ. కళాత్మకతా అధికమే. ఏ చీర కట్టుకుంటే ఆ వన్నె హారం ధరించవచ్చు. అదే రంగు ఇయర్ రింగ్స్ సింగారించుకోవచ్చు. అంతేనా, ఎకోఫ్రెండ్లీ కూడా. బంకమన్ను, గుడ్డ పేలికలు, పూసలు, దారాలు, సహజమైన రంగులు.. ఇవే ముడి సరుకు. హ్యాండ్ మేడ్ హారాలే కాదు.. జుంకాలు, ముక్కుపుడకలు, గాజులు కూడా లభిస్తాయి.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్
ఆదివారం
04, మే, 2025






# ఇక అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా మార్కెట్లో ఇకపై మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లే ఎక్కువగా దర్శనమివ్వనున్నాయి. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాలో విక్రయించే ఐఫోన్లలో అధిక వాటా భారత్ నుంచి దిగుమతి చేసుకోనున్నట్లు యాపిల్ సీఈఓ టిమ్‌కుక్ వెల్లడించారు. అమెరికాలో విక్రయించే అధిక శాతం ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాట్, ఎయిర్‌పాడ్స్‌ను వియత్నాం ప్లాంట్ల నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర మార్కెట్లలో విక్రయించే ఐఫోన్లను మాత్రం చైనా నుంచి సమీకరించనున్నట్లు ఈ మార్చితో ముగిసిన రెండో త్రైమాసిక ఫలితాల విడుదల అనంతరం అనలిస్ట్ కాల్ కాన్ఫరెన్స్‌లో ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ సుంకాల అనిశ్చితి నేపథ్యంలో యాపిల్ ఈ నిర్ణయం తీసుకుంది. సుంకాలతో జూన్ క్వార్టర్లో 90 కోట్ల డాలర్ల (రూ.7,650 కోట్లు) మేర భారం పడవచ్చని కంపెనీ అంచనా వేసింది. యాపిల్ అక్టోబరు నుంచి తదుపరి సెప్టెంబరు వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది. ఎస్ అండ్ పీ గ్లోబల్ అధ్యయన నివేదిక ప్రకారం.. యాపిల్ గత ఏడాది అమెరికా మార్కెట్లో 7.59 కోట్ల ఐఫోన్లను విక్రయించింది. భారత్‌లో తయారవుతున్న యాపిల్ ఐఫోన్లలో అధిక శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. ఈ ఫిబ్రవరి 28తో ముగిసిన మూడు నెలల్లో మన ఐఫోన్ల ఎగుమతుల్లో అమెరికా వాటా 81.9 శాతంగా ఉంది. మార్చిలో ఇది 97.6 శాతానికి పెరిగింది.

## హైదరాబాద్‌లో అలఖ్ సర్‌తో మీట్-అప్ నిర్వహించిన ఫిజిక్స్ వాలాబీ నగరంలో 5 కొత్త కేంద్రాలను ప్రకటించింది

**హైదరాబాద్-నవభూమి:** విద్యా సంస్థ, ఫిజిక్స్ వాలా , ఇటీవల హైదరాబాద్‌లో అలఖ్ సర్‌తో మీట్-అప్ నిర్వహించింది. దీనికి 2500 మందికి పైగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు. అలఖ్ సర్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యలో కృషి, స్థిరత్వం మరియు కుటుంబ మద్దతు ప్రాముఖ్యతలపై దృష్టి సారించవలసిన అవసరాలను ఆయన వివరించారు. విద్యార్థులు చదువుకునేందుకు ఇస్తున్న సూచనలకు కట్టుబడి ఉండటానికి ప్రయత్నించాలని ఆయన ఈ కార్యక్రమం ద్వారా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అలఖ్ సర్ మాట్లాడుతూ, "విజయం అంటే తెలివైనవారు కావడం కాదు. ఆ మార్గం కష్టాలతో కూడుకున్నప్పటికీ కూడా మీ ప్రయాణంలో నిబద్ధతతో ఉండటం గురించి. మీ లక్ష్యాలను సాధించడానికి కృషి, మీపై నమ్మకం కోల్పోకుండా ఉండడం కీలకం" అని వివరించారు.

## గత ఆర్థిక సంవత్సరం ఫోర్త్ క్వార్టర్‌లో ఎస్‌బీఐ నికర లాభం ఎంతంటే..!



**హైదరాబాద్-నవభూమి:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజమైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. మార్చితో ముగిసిన గత ఆర్థిక సంవత్స రం నాలుగో త్రైమాసికంలో స్టాండలోన్ ప్రాతిపదికన ఎస్‌బీఐ రూ.18,642.59 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు ఆర్థిక ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే ఎస్‌బీఐ నికర లాభంలో 10 శాతం క్షీణత కనిపిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో ఎస్‌బీఐ రూ.20,698 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది.
సమీక్షా త్రైమాసికంలో ఎస్‌బీఐ బ్యాంక్ రూ.1,43,876 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.1,28,412 కోట్లుగా ఉన్నట్లు ఎస్‌బీఐ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొన్నది. జనవరి మార్చి మధ్య వడ్డీ రూపంలో రూ.1,19,666 కోట్లు ఆర్జించినట్లు బ్యాంక్ తెలిపింది. త్రైమాసిక ఫలితాల సందర్భంగా బ్యాంకు ఒక్కో షేరుకు రూ.15.90 చొప్పున డివిడెండ్ ప్రకటించింది. సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ అసెట్ క్వాలిటీ మెరుగైంది. స్థూల నిరర్ధక ఆస్తులు 2.24 శాతం నుంచి 1.82 శాతానికి తగ్గాయి. నికర నిరర్థక ఆస్తులు 0.57 శాతం నుంచి 0.47 శాతానికి తగ్గుముఖం పట్టాయి. ఏకీకృత ప్రాతిపదికన ఎస్‌బీఐ నికర లాభం 8 శాతం క్షీణించింది. గతేడాది జనవరి-మార్చి త్రైమాసికంలో రూ.21,384 కోట్లు కాగా.. ఈ సారి ఆ మొత్తం రూ.19,600 కోట్లుగా నమోదైంది. మొత్తం ఆదాయం రూ.1.64 లక్షల కోట్ల నుంచి రూ.1.79 లక్షల కోట్లకు పెరిగింది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరానికిగానూ స్టాండలోన్ ప్రాతిపదికన బ్యాంకు లాభం రూ.70,901 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఏడాది రూ.61,077 కోట్లతో పోలిస్తే 16 శాతం వృద్ధి కనబర్చింది.

## సర్కారీ అప్పులు తగ్గాలి.. అప్పడే దేశ క్రెడిట్ రేటింగ్ జూమ్

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రుణ భారం చాలా ఎక్కువగా ఉందని, ఇది తగ్గాలని.. అప్పుడే గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలు భారత క్రెడిట్ రేటింగ్‌ను పెంచుతాయని ఆర్థిక వ్యవహారాల (డీఈఏ) కార్యదర్శి అజయ్ సేథ్ అన్నారు. ఈ సర్కారీ అప్పులపై చెల్లించే వడ్డీ భారం కూడా మోయలేనివిధంగా తయారవుతున్నదని, దాన్ని దించుకోవాల్సిన అవసరం ఎంతో ఉన్నదనీ ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఐఎస్ఏఏసీ సెంటర్ ఫర్ పబ్లిక్ పాలసీ కాన్ఫరెన్స్‌లో అజయ్ మాట్లాడుతూ.. అప్పులు పెరుగుతూపోవడం మంచిదికాదన్నారు.
రేటింగ్ అప్‌గ్రేడ్ కోసం రేటింగ్ ఏజెన్సీలతో భారత్ ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తోందని వివరించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడానికి మితిమీరిన రుణ భారమేనంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఖర్చులకు సంబంధించి స్పందిస్తూ.. చాలావరకు సమతూకం లోపించిందన్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాభివృద్ధి కంటే రుణ నిధులను వ్యయాలను పెంచుకోవడానికే వినియోగిస్తున్నాయన్నారు. కాగా, ట్యాక్స్-టు-జీడీపీ రేషియో 20 శాతానికి చేరాలంటే 5-6 ఏండ్లు పట్టవచ్చున్నారు.

## రోజు రూ.80కే రీఛార్జ్ ప్లాన్..డేటాతోపాటు అన్ లిమిటెడ్ కాలింగ్

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇంటర్ నెట్ మొబైల్ లేకుండా ఉన్న వారు చాలా తక్కువ అని చెప్పవచ్చు. గ్రామాల్లో సైతం అనేక మంది స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో మొబైల్ వినియోగదారులను ఆకట్టుకునేందుకు టెలికాం కంపెనీలు అనేక ఆఫర్లను ప్రకటిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జియో రూ.895 దీర్ఘకాలిక రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. అధిక విలువ, సౌకర్యవంతమైన ఉపయోగం, దీర్ఘకాలిక సేవలను కలిగిన ఈ ప్లాన్ ద్వారా వినియోగదారులు ఏడాది పొడవునా నిరంతర కనెక్టివిటీని ఆస్వాదించవచ్చు. చౌక ధరలో అధిక ప్రయోజనాలు అందించే ఈ ప్లాన్, గ్రామీణ, శాశ్వత కనెక్టివిటీ కోరుకునే వినియోగదారులకు మంచి ఛాయిస్ అని చెప్పవచ్చు.

**రూ.895 ప్లాన్ ముఖ్యాంశాలు**
వ్యవధి: 336 రోజులు (నెలకు 28 రోజుల ప్రకారం)
కాల్ ఫీచర్లు: అన్ లిమిటెడ్ వాయిస్ కాలింగ్ (ఏ నెట్‌వర్క్ అయినా)
డేటా: ప్రతి 28 రోజులకు 2GB హై స్పీడ్ డేటా (మొత్తం 24%GB)
ప్రతి 28 రోజులకు 50 SMS (మొత్తం 600 %వామీ)
%అదనపు ప్రయోజనాలు: జియో టీవీ, జియో సినిమా, జియో క్లౌడ్, జియో యాప్‌లకు ఉచిత సబ్‌స్క్రిప్షన్

**రోజు వారీ ఖర్చు**
ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు ప్రకారం చూస్తే సుమారు రూ. 2.66 మాత్రమే, అంటే నెలకు రూ. 80 కంటే తక్కువ. ఇది కాలింగ్, తక్కువ డేటా ఉపయోగించే వినియోగదారులకు ఇది అనుకూలంగా ఉంటుంది.

**వృద్ధులకు చాలా ప్రత్యేకం**
ఈ ప్లాన్ వృద్ధుల కోసం ఎక్కువ సౌకర్యంగా ఉంటుంది. ఎందుకంటే ఇది వారికి తరచుగా రీచార్జ్ చేయాల్సిన అవసరాన్ని తొలగిస్తుంది. అలాగే, కాలింగ్, %SMS% వంటి అవసరాలను సంతృప్తి పరుస్తుంది.
ఈ ప్లాన్ ద్వారాఈ ప్లాన్ ప్రత్యేకంగా జియోఫోన్ వినియోగదారుల కోసం అందుబాటులో ఉంది. ఇతర స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఈ ప్లాన్‌ను ఉపయోగించలేరు. అయితే, వారు జియోఫోన్‌లోకి మారితే ఈ ప్లాన్‌ను ఉపయోగించుకోవచ్చు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సౌరశక్తిని వినియోగానికి సిగ్నిఫై , సెల్కో ఫౌండేషన్‌ల భాగస్వామ్యం









**న్యూఢిల్లీ-నవభూమి:** లైటింగ్‌లో ప్రపంచ అగ్రగామి అయిన Signify సెల్కో ఫౌండేషన్‌తో కలిసి తన ప్రధాన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమం 'స్వాస్థ్య కిరణ్' కింద కర్ణాటకలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను విజయవంతంగా సోలరైజ్ చేసింది. ఈ పరివర్తనాత్మక ప్రయత్నంతో గ్రామీణ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో లైటింగ్, నమ్మకమైన విద్యుత్తుకు అంతరాయం లేకుండా సేవల అందుబాటును నిర్ధారించడం, పేదలకు ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యతను గణనీయంగా పెంచే లక్ష్యాన్ని కలిగి ఉంది.
ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 kWp సోలార్ ప్యానెల్, 19.2 kWh బ్యాటరీ, 6 kVA సోలార్ PCU అమర్చగా, కీలకమైన ఆరోగ్య సంరక్షణ కార్యకలాపాలు, లైటింగ్, అవసరమైన వైద్య పరికరాలకు నిరంతర విద్యుత్ సరఫరాను ఇది హామీ ఇస్తుంది. ఈ ప్రయత్నంతో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏటా సుమారు 7,000 విద్యుత్ యూనిట్లు, మొత్తం 10 కేంద్రాలలో దాదాపు 70,000 యూనిట్లు ఆదా అవుతాయని అంచనా. దీనితో సంవత్సరానికి ?4.5 లక్షల ఆర్థిక ఆదా అవుతుందని అంచనా వేయబడింది. అదే సమయంలో సంవత్సరానికి సుమారు 50 మెట్రిక్ టన్నుల కర్బన్ ఉద్గారాలు తగ్గిపోతాయి- మెరుగైన ఆరోగ్య సంరక్షణ సరఫరాతో పాటు పచ్చదనం, మరింత స్థిరమైన వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. ప్రారంభోత్సవంలో తుమకూరు జిల్లా ఆరోగ్య కార్యాలయం, టి.బి. అధికారి డాక్టర్ మోహన్‌దాస్, సిరా బ్లాక్ తాలూకా ఆరోగ్య అధికారి డాక్టర్ సిద్ధేశ్వర, గ్రామ పంచాయతీ ప్రముఖులు పాల్గొన్నారు. గ్రామీణ ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్ట్ కీలక సహకారాన్ని వారు ప్రశంసించారు. సిగ్నిఫై-గ్రేటర్ ఇండియా మార్కెటింగ్, వ్యూహం, గవర్నమెంట్ అఫైర్స్, మరియు సీఎస్ఆర్ విభాగాధిపతి నిఖిల్ గుప్తా ఈ ప్రాజెక్ట్ గురించి వివరిస్తూ, "సిగ్నిఫైలో, మా కార్పొరేట్ సామాజిక బాధ్యతల ప్రతయ్నతాల ద్వారా సముదాయాలపై సానుకూల ప్రభావాన్ని సృష్టించేందుకు మా లైటింగ్ నైపుణ్యాన్ని ఉపయోగించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. మా స్వాస్థ్య కిరణ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రాజెక్ట్ గ్రామీణ కర్ణాటకలో కీలకమైన ఆరోగ్య సంరక్షణ సేవలకు శక్తినివ్వడానికి నమ్మకమైన మరియు స్థిరమైన శక్తిని అందించడం ద్వారా ఈ నిబద్ధతకు ఉదాహరణ. లక్షలాది మంది ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో సెల్కో ఫౌండేషన్‌తో భాగస్వామ్యం కావడం మాకు గర్వకారణం" అని పేర్కొన్నారు.
స్వాస్థ్య కిరణ్ ప్రాజెక్ట్ నాలుగు జిల్లాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కవర్ చేస్తుంది: తుమకూరులో 4, బెంగళూరు అర్బన్‌లో 3, కోలార్‌లో 1 మరియు మైసూర్‌లో 2. సముదాయం ప్రభావాన్ని పెంచేందుకు అధిక డెలివరీ పాయింట్లుగా పనిచేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరియు అధిక అవుట్ పేషెంట్ జనసమూహం ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపిక ప్రమాణాలు ప్రాధాన్యతనిచ్చాయి.
ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, సెల్కో ప్రతినిధి మాట్లాడుతూ "సెల్కో ఫౌండేషన్‌లో, పేద వర్గాలకు స్థిరమైన ఇంధన పరిష్కారాలను ప్రారంభించడానికి మేము కట్టుబడి ఉన్నాము. సిగ్నిఫైతో మా భాగస్వామ్యం గ్రామీణ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు నమ్మకమైన, 24 గంటలూ విద్యుత్తును పొందేలా నిర్ధారిస్తుంది. తద్వారా కీలకమైన ఆరోగ్య సేవలను సమర్థవంతంగా అందిస్తాయి" అని పేర్కొన్నారు. డీజిల్ జనరేటర్లపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా మరియు నిరంతరాయంగా ఇంధన లభ్యతను నిర్ధారించడం ద్వారా, ఈ ప్రాజెక్ట్ క్లీన్ ఎనర్జీని స్వీకరించడాన్ని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, సుమారు అర మిలియన్ గ్రామీణ, లాస్ట్ మైల్ లబ్ధిదారులకు ఆరోగ్య సంరక్షణ సరఫరాను బలోపేతం చేస్తుంది. ఈ ప్రయత్నం స్థిరమైన ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలకు ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. పునరుత్పాదక శక్తి ద్వారా సమ్మిళిత మరియు సమాన మైన ఆరోగ్య పరిష్కారాలను ప్రోత్సహించడంలో భాగస్వామ్యాల శక్తిని నొక్కి చెబుతుంది.

## ఒక్కసారి పెట్టుబడితో ప్రతినెలా రూ. 9 వేలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో సంపాదించిన ప్రతి రూపాయిని భద్రంగా ఉంచుకుంటూ, దానిపై కొంతైనా రాబడి పొందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కొందరు అధిక లాభాల కోసం రిస్క్ తీసుకునే పెట్టుబడుల వైపు మొగ్గుచూపితే, మరికొందరు మాత్రం ఎలాంటి ఒడుదొడుకులు లేకుండా స్థిరమైన ఆదాయాన్ని ఆశిస్తారు. అలాంటి వారికి పోస్టాఫీసు అందిస్తున్న మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ (%వీ×ూ%) ఒక చక్కటి పరిష్కారం. మీ పెట్టుబడికి పూర్తి భద్రతతో పాటు, ప్రతి నెలా మీ చేతికి కొంత మొత్తం అందుతూ ఉంటే మీ ఆర్థిక ప్రణాళిక ఎంత సులభంగా ఉంటుందో ఊహించండి. ముఖ్యంగా పదవీ విరమణ చేసిన సీనియర్ సిటిజన్లకు వారి నెలవారీ ఖర్చుల కోసం ఈ పథకం ఒక ఆశాకిరణంలాంటిది. ఖర్చులను అదుపులో ఉంచుకుంటూ, భవిష్యత్తు కోసం పొదుపు చేయడం తెలివైన ఆర్థిక నిర్వహణకు మొదటి మెట్టు. పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అలాంటి వారికి ఒక అద్భుతమైన అవకాశం. ఇందులో ఒకేసారి కొంత పెద్ద మొత్తాన్ని పెట్టుబడి పెట్టి, రాబోయే ఐదు సంవత్సరాల పాటు ప్రతి నెలా స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చు. మెచ్యూరిటీ తర్వాత మీ పెట్టుబడి మొత్తం కూడా వస్తుంది. ఈ పథకంలో మీ డబ్బు మార్కెట్ ఒడుదొడుకులకు గురికాదు, అంటే మీ పెట్టుబడి పూర్తిగా సురక్షితం. స్థిరమైన ఆదాయాన్ని అందించే పథకంగా ఇది ప్రజల్లో విశేషమైన ఆదరణ పొందింది. పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో ఖాతాను ఎవరైనా వ్యక్తిగతంగా లేదా గరిష్టంగా ముగ్గురు వ్యక్తులు కలిసి జాయింటుగా తెరవవచ్చు. అంతేకాదు, 10 సంవత్సరాలు నిండిన పిల్లల పేరు మీద వారి సంరక్షకులు (గార్డియెన్స్) కూడా ఖాతా తెరవడానికి అవకాశం ఉంది. ఈ పథకంలో కనీసం రూ. 1,000 పెట్టుబడి పెట్టవచ్చు. ఒకే వ్యక్తి పేరు మీద గరిష్టంగా రూ. 9 లక్షలు, అదే జాయింట్ ఖాతా అయితే గరిష్టంగా రూ. 15 లక్షల వరకు పెట్టుబడి పెట్టే అవకాశం ఉంది.

**వడ్డీ రేటు, రాబడి..**
ప్రస్తుతం ఈ పథకంపై 7.4 శాతం వార్షిక వడ్డీని పోస్టాఫీసు అందిస్తోంది. మీరు డిపాజిట్ చేసిన మొత్తంపై మెచ్యూరిటీ పూర్తయ్యే వరకు ప్రతి నెలా ఈ వడ్డీ మీ ఖాతాలో జమ అవుతుంది. అయితే, ఈ పథకం ద్వారా వచ్చే వడ్డీ ఆదాయం పన్ను పరిధిలోకి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**మెచ్యూరిటీ, ముందస్తు ఉపసంహరణ..**
పోస్టాఫీసు ఎంఐఎస్ ఖాతా తెరిచిన తేదీ నుంచి 5 సంవత్సరాలకు మెచ్యూరిటీ పూర్తవుతుంది. ఒకవేళ మీరు మెచ్యూరిటీకి ముందే డబ్బును ఉపసంహరించుకోవాలనుకుంటే, అప్పుడు పోస్టాఫీసు నిబంధనల ప్రకారం కొంత శాతం వడ్డీని మినహాయించి మిగిలిన మొత్తాన్ని మీకు తిరిగి ఇస్తుంది. కాబట్టి, దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ పథకంలో చేరడం మంచిది. ఎంత ఇన్వెస్ట్ చేస్తే ఎంతొస్తుంది?
ఉదాహరణకు, మీరు ఒంటరిగా ఖాతా తెరిచి రూ. 9 లక్షలు ఎంఐఎస్ స్కీమ్‌లో డిపాజిట్ చేస్తే, ప్రస్తుత వడ్డీ రేటు ప్రకారం మీకు ప్రతి నెలా సుమారుగా రూ. 5,550 ఆదాయం వస్తుంది. అదే మీరు జాయింట్ ఖాతా తెరిచి గరిష్టంగా రూ. 15 లక్షలు డిపాజిట్ చేస్తే, మీ నెలవారీ ఆదాయం దాదాపు రూ. 9,250 వరకు ఉంటుంది. మీ నెలవారీ ఖర్చులు, మీరు ఆశించే ఆదాయం ఆధారంగా మీరు ఎంత పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకోవచ్చు. ఉదాహరణకు రూ. 5 లక్షలు జమ చేస్తే.. నెలనెలా చేతికి రూ. 3083 చొప్పున వస్తుంది. పోనీ 3 లక్షలు మాత్రమే ఇన్వెస్ట్ చేస్తే అప్పుడు ప్రతి నెలా రూ. 1850 వడ్డీ వస్తుంది. కాబట్టి, మీ కష్టార్జితానికి భద్రతతో పాటు ప్రతి నెలా స్థిరమైన ఆదాయాన్ని పొందాలనుకుంటే, పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఒక మంచి ఎంపికగా నిలుస్తుంది. ఆలస్యం చేయకుండా ఈ పథకం పూర్తి వివరాలు తెలుసుకొని, మీ భవిష్యత్తును ఆర్థికంగా సురక్షితం చేసుకోండి.

## 'పెద్దన్న' ప్రతాపం.. బంగారం ధర భారీగా పడుతున్నా.. ఇక్కడ ఆ ఆనందమే లేదుగా..!



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం ప్రియులకు నిజంగా ఇది విచిత్రమైన పరిస్థితి. ప్రపంచ మార్కెట్‌లో పసిడి ధరలు కుప్పకూలుతుంటే.. మన దేశంలో మాత్రం ఆ ఆనందం ఆవిరైపోతోంది. అవును, అంతర్జాతీయంగా బంగారం ధరలు చల్లబడుతున్నా.. దేశీయంగా మాత్రం ఆ వేడి తగ్గడం లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో గత కొద్ది రోజులుగా బంగారం ధరలు కుప్పకూలుతున్నాయి! కొనుగోలుదారులకు పండగ చేసుకునే అవకాశాన్ని ఇస్తున్నాయి. కానీ ఇక్కడ మాత్రం ఆ ఆనందం అంతగా దక్కేలా లేదు. దీనికంతటికీ ప్రధాన కారణం.. తెర వెనుక 'పెద్దన్న' తన ప్రతాపం చూపిస్తున్నాడు - అదే అమెరికన్ డాలర్!
నిన్న మొన్నటి వరకు రికార్డు స్థాయిల్లో ఊగిసలాడిన బంగారం ధరలు.. అంతర్జాతీయంగా ఒక్కసారిగా దిగొచ్చాయి. శుక్రవారం నాటికి ఔన్స్ మేలిమి బంగారం ధర 3225 డాలర్లకు పడిపోయింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా కొనుగోలుదారులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ.. మన దగ్గర సీన్ రివర్స్! డాలర్ మాత్రం తన పట్టును బిగించింది. రూపాయి మారకం విలువ ఏకంగా రూ. 85కు సమీపంలో ఉండగా.. అంతర్జాతీయంగా కనిపించిన ధరల తగ్గుదల ఇక్కడ కనిపించకుండా పోయింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌ను పరిశీలిస్తే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. బుధవారం అర్ధరాత్రి సమయానికి 10 గ్రాముల స్వచ్ఛమైన బంగారం ధర రూ. 96,150 పలుకుతోంది. కిలో వెండి ధర కూడా రూ. లక్షపైనే ట్రేడ్ అవుతోంది. అంటే.. అంతర్జాతీయంగా బంగారం ధరలు ఆకాశం నుంచి నేలకు దిగొస్తున్నా.. డాలర్ దెబ్బకు అని మన దగ్గర మాత్రం ఆకాశంలోనే చక్కర్లు కొడుతోంది!

**డాలర్ మహిమ.. రూపాయికి పరీక్ష..**
అసలు ఈ డాలర్‌కు అంత పవర్ ఏంటి? బంగారం లాంటి విలువైన లోహాల వ్యాపారం అంతా డాలర్లలోనే జరుగుతుంది. ప్రపంచ మార్కెట్‌లో బంగారం కొనాలన్నా, అమ్మాలన్నా డాలర్లే ప్రామాణికం. ఒకవేళ అంతర్జాతీయంగా బంగారం ధర తగ్గినా.. డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనంగా ఉంటే.. ఆ తగ్గుదల పూర్తి ప్రయోజనం మనకు అందదు. రూపాయి విలువ పడిపోతే.. డాలర్లు పెట్టి కొనే బంగారం మనకు మరింత ప్రియమైనదిగా మారుతుంది.

**అక్కడ సంబరం..**
ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు తగ్గుతుంటే సంబరాలు చేసుకోవాలా? లేక డాలర్ దెబ్బకు మన దగ్గర ధరలు తగ్గడం లేదని నిట్టూర్చాలా? ఇది సగటు కొనుగోలుదారుడి మథన. ఒకవేళ డాలర్ కాస్త శాంతించి.. రూపాయి విలువ పుంజుకుంటే.. అప్పుడు అంతర్జాతీయంగా తగ్గిన ధరల ఫలం మనకూ అందుతుంది. బంగారం, వెండి ధరలు మరింత దిగివచ్చే అవకాశం ఉంటుంది.
మొత్తానికి.. బంగారం కొనాలనుకునే వారికి అంతర్జాతీయ మార్కెట్‌తో పాటు డాలర్ కదలికలు కూడా చాలా ముఖ్యం. రానున్న రోజుల్లో డాలర్ ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చూడాలి. అప్పుడే మన దేశంలో పసిడి ధరలు ఏ దిశగా కదులుతాయో అంచనా వేయగలం. ప్రస్తుతానికైతే.. అంతర్జాతీయంగా పసిడి చల్లబడినా.. మన దగ్గర మాత్రం డాలర్ వేడి కొనసాగుతూనే ఉంది!

## పాత బంగారం మార్చి.. కొత్త ఆభరణాలు తీసుకుంటున్నారా?



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్న వేళ.. పాత బంగారం అమ్మేసి కొత్త నగలు కొనుక్కోవాలని భావిస్తున్నారా? అయితే మీకు ఊహించని షాక్ తగలబోతోంది! అవును, పాత బంగారం మార్పిడిపై కూడా జీఎస్టీ వసూలు చేస్తున్నారని తెలియడంతో కొనుగోలుదారులు బెంబేలెత్తుతున్నారు. ధరల పెరుగుదలతోనే బెంబేలెత్తిపోతున్న సామాన్యులకు, ఈ జీఎస్టీ భారం మరింత గుదిబండలా మారుతోంది. అక్షయ తృతీయ సందర్భంగా బంగారం కొనుగోళ్లు జోరుగా సాగాయి. చాలామంది పాత బంగారాన్ని ఇచ్చి, కొంత సొమ్ము కలిపి కొత్త ఆభరణాలు కొనుగోలు చేశారు. అయితే, పాత బంగారం విలువపై జీఎస్టీ మినహాయింపు ఉండదని దుకాణదారులు తేల్చి చెప్పడంతో వినియోగదారులు నివ్వెరపోతున్నారు. "పాత బంగారం విలువతో సంబంధం లేకుండా, కొత్తగా కొనే ఆభరణాల మొత్తం బిల్లుపై జీఎస్టీ వసూలు చేస్తున్నాం" అని ప్రముఖ జ్యువెలరీ షాప్ మేనేజర్ ఒకరు స్పష్టం చేశారు. లక్ష రూపాయల విలువైన కొత్త బంగారు ఆభరణం కొంటే, దానిపై 3 శాతం జీఎస్టీ (ఐజీఎస్టీ 1.5%, సీజీఎస్టీ 1.5%) అదనంగా చెల్లించాల్సి వస్తోంది. అయితే, వినియోగదారులు మాత్రం తాము ఇచ్చే పాత బంగారం విలువను మినహాయించి, మిగిలిన మొత్తంపైనే జీఎస్టీ తీసుకోవాలని కోరుతున్నారు. ఉదాహరణకు, రూ. 60 వేల విలువైన పాత బంగారం ఇస్తే, మిగిలిన రూ. 40 వేలపైనే 3 శాతం జీఎస్టీ వేయాలని అడుగుతున్నారు. కానీ, వ్యాపారులు మాత్రం అలా కుదరదని ఖరాఖండిగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు వినియోగదారులు జీఎస్టీ భారం తప్పుతుందని చిన్నచిన్న వ్యాపారుల వద్ద బంగారం కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే, ఇలాంటి వాటిలో నాణ్యత ప్రమాణాలు ప్రశ్నార్థకంగా ఉంటాయని పెద్ద వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఒక వ్యక్తి ఇలా బయట కొన్న నాలుగు తులాల బంగారం అసలు 22 క్యారెట్లు లేదని, కేవలం 15 క్యారెట్లే ఉందని ప్రముఖ దుకాణంలో గుర్తించడంతో ఎక్స్ఛేంజ్‌కు తిరస్కరించారు.


**పాతదైనా.. కొత్తదైనా.. జీఎస్టీ తప్పదు!**
వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కమిషనర్ హరిత.. ఈ విషయంపై స్పష్టతనిచ్చారు. "ఎక్స్ఛేంజి కింద ఇచ్చే పాత బంగారం విలువపై జీఎస్టీ మినహాయింపు ఏమీ లేదు. మేము తనిఖీ చేసే సమయంలో, ఎంత బంగారం అమ్మి ఎంత బిల్లు వేశారు, దానిపై 3 శాతం జీఎస్టీ వసూలు చేశారా లేదా అనేదే చూస్తాం. పాత బంగారం విలువను మినహాయిస్తే కుదరదు. పూర్తిగా జీఎస్టీ చెల్లించి బిల్లు తీసుకుని బంగారం కొన్నవారికే భవిష్యత్తులో వాటిని లెక్కల్లో చూపడానికి, తిరిగి అమ్ముకోవడానికి సురక్షితంగా ఉంటుంది" అని ఆమె తేల్చి చెప్పారు.

**పన్నుల మీద పన్నుల భారం..**
ఇదిలా ఉంటే, బంగారం విక్రయంపై మరో రకమైన పన్ను భారం కూడా పొంచి ఉంది. అదే మూలధన లాభాల పన్ను మీరు కొన్న బంగారాన్ని మూడేళ్లలోపు విక్రయిస్తే వచ్చే లాభంపై మీ ఆదాయపు పన్ను శ్లాబ్ ప్రకారం పన్ను విధిస్తారు. అదే మూడేళ్ల తర్వాత విక్రయిస్తే, దానిని దీర్ఘకాలిక మూలధన లాభంగా పరిగణించి 20 శాతం పన్నుతో పాటు సెస్ కూడా చెల్లించాల్సి ఉంటుంది. అంటే, ఒకవైపు కొనుగోలు చేసేటప్పుడు జీఎస్టీ భారం, మరోవైపు విక్రయించేటప్పుడు మూలధన లాభాల పన్ను భారం సామాన్యుడికి తప్పడం లేదు. మొత్తానికి, బంగారం ధరలు మండిపోతున్న ఈ సమయంలో పాత బంగారం మార్చి కొత్తది కొనుక్కోవాలని భావిస్తే జీఎస్టీ రూపంలో మరో షాక్ తగలడం ఖాయం. కాబట్టి, కొనుగోలు చేసే ముందు అన్ని రకాల పన్నుల గురించి తెలుసుకోవడం తెలివైన పని.

## ఈ పోస్టల్ స్కీమ్స్‌లో చేరడం ఇక మరింత సులువు.. డిజిటల్ పద్ధతిలో ఖాతా తెరిచే సదుపాయం




**న్యూఢిల్లీ-నవభూమి:** వివిధ రకాల పోస్టాఫీస్ పథకాల్లో చేరే ప్రక్రియను భారత తపాలా శాఖ మరింత సులభతరం చేసింది. మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , టైమ్ డిపాజిట్ కిసాన్ వికాస్ పత్ర నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ లాంటి ఖాతాలను పూర్తి డిజిటల్ పద్ధతిలో తెరిచే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. కేవలం ఆధార్ బయోమెట్రిక్ ద్వారా ఆయా ఖాతాలు సులువుగా తెరిచే వెసులుబాటును కల్పించింది. పేపర్ వర్క్ అవసరాన్ని పూర్తిగా తప్పించింది. పోస్టాఫీసు సేవింగ్స్ ఖాతా తెరవడానికి తపాలాశాఖ ఈ ఏడాది జనవరి నుంచి ఆధార్ బేస్డ్ ఈ-కేవైసీ విధానాన్ని అనుసరిస్తోంది. ఏప్రిల్ 24 నుంచి దీన్ని మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ , టైమ్ డిపాజిట్ , కిసాన్ వికాస్ పత్ర నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ లాంటి పాపులర్ పథకాలకు విస్తరించింది. ఈ మేరకు తాజాగా ఓ సర్క్యులర్ జారీ చేసింది. పోస్టాఫీస్ కార్యాలయాల్లో ఆయా ఖాతాలన్నీ ఆధార్ ఈకేవైసీ సాయంతో సులువుగా తెరవవచ్చని పేర్కొన్నది. పైన పేర్కొన్న పోస్టాఫీస్ ఖాతాల్లో ఏదైనా తెరవాలంటే ఇప్పుడు డిపాజిట్ వోచర్, ఫిజికల్ ఫారాలు నింపాల్సి ఉంటుంది. ఇక నుంచి ఆ అవసరం ఉండదు. పూర్తిగా డిజిటల్ విధానంలో ఖాతా తెరువనున్నారు. అయితే కొత్తపద్ధతితోపాటు పాత పద్ధతిని కూడా అందుబాటులో ఉంచనున్నారు. కావాలనుకున్న వాళ్లు పేపర్ వర్క్‌తో కూడా ఖాతాను తెరవచ్చు. డిజిటల్ పద్ధతిలో ఖాతా తెరవడానికి వెళ్లినప్పుడు పోస్టల్ అసిస్టెంట్ తొలుత డిపాజిటర్ నుంచి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తారు. తర్వాత పేరు, స్కీమ్ టైప్, డిపాజిట్ మొత్తం లాంటి వివరాలు నమోదు చేస్తారు. వివరాలన్నీ ధ్రువీకరించుకున్నాక తుది సబ్మిషన్ కోసం మరోసారి ఖాతాదారు నుంచి బయోమెట్రిక్ వివరాలు సేకరిస్తారు. దాంతో లావాదేవీ పూర్తవుతుంది. డిపాజిట్ ఫారం నింపాల్సిన అవసరం రాదు. వివరాల నమోదు ప్రక్రియలో ఆధార్‌లోని తొలి 8 నంబర్లను పోస్టల్ సిబ్బంది మాస్క్ చేస్తారు. చివరి నాలుగు నంబర్లను సేకరిస్తారు. కాబట్టి భద్రతపై కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.



## విమానంలో ఉగ్రవాదులున్నట్లు ఈమెయిల్.. శ్రీలంకలో



**చెన్నై-నవభూమి:** తమిళనాడులోని చెన్నై నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు బయలుదేరిన ఆ దేశ విమానంలో ఐదుగురు అనుమానిత లష్కరే తోయిబా ఉగ్రవాదులున్నట్లు ఈమెయిల్ అందింది. దీంతో చెన్నై ఎయిర్‌పోర్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీలంకను అలెర్ట్ చేశారు. ఈనేపథ్యంలో కొలంబో చేరుకున్న ఆ దేశ విమానంలోని ప్రయాణికులను తనిఖీ చేశారు. శనివారం ఉదయం 11.05 గంటలకు చెన్నై ఎయిర్‌పోర్ట్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌కు ఒక ఈమెయిల్ అందింది. చెన్నై నుంచి కొలంబో వెళ్లే శ్రీలంకన్ ఎయిర్‌లైన్స్ విమానంలో ఐదుగురు అనుమానిత లష్కరే తోయిబా ఉగ్రవాదులు ఉన్నట్లు అందులో ఉంది. 'ఆ విమానంలో ఉన్న ఐదుగురు దక్షిణ భారతీయులైన పురుషులు లష్కరే కార్యకర్తలు. క్లీన్ ప్రొఫైల్, బాగా శిక్షణ పొందినవారు, ఎలాంటి అనుమానం లేదు' అని ఈమెయిల్‌లో పేర్కొన్నారు.

కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో చెన్నై విమానాశ్రయం అధికారులు అప్రమత్తమయ్యారు. నిఘా వర్గాల సమాచారంగా భావించారు. శ్రీలంకన్ విమానం అప్పటికే చెన్నై నుంచి బయలుదేరడంతో కొలంబో ఎయిర్‌పోర్ట్‌కు ఈ సమాచారం అందించి అలెర్ట్ చేశారు. దీంతో అక్కడ ల్యాండైన ఆ విమానంలోని ప్రయాణికులందరినీ తనిఖీ చేశారు. అయితే ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలను గుర్తించలేదని శ్రీలంక తెలిపింది. ఈ నేపథ్యంలో బెదిరింపు ఈమెయిల్‌గా దీనిని పరిగణించారు.

## మేనత్తను దోచేసి.. పోలీసులకు అడ్డంగా బుక్



**న్యూఢిల్లీ-నవభూమి:** ఊహకు అందని రీతిలో జరుగుతున్న నేరాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది కర్ణాటక రాష్ట్రం. గతంలో నేరాలతో ముడి పడిన ఉదంతాలు తక్కువగా ఉండేవి. ఇటీవల కాలంలో సంచలన నేరాలు కర్ణాటక రాష్ట్రంలో తరచూ జరుగుతున్నాయి. తాజాగా అలాంటి ఉదంతమే ఒకటి చోటు చేసుకుంది. పెద్ద వయస్కురాలైన మేనత్తకు సాయం చేస్తున్నట్లు నటించి..ఆమెను దోచేసిన షాకింగ్ వైనం వెలుగు చూసింది. అతగాడి పాడు పనిని పోలీసులు గుర్తించటంతో అందరూ అవాక్కు అయిన పరిస్థితి. కర్నాటకలోని అంజుటగి గ్రామానికి చెందిన 70 ఏళ్ల నింబవ్వ అనే పెద్ద వయస్కురాలికి నింగప్ప అనే మేనల్లుడు ఉన్నాడు. బంధువుల ఇంటికి బైక్ మీద తీసుకెళ్లిన ఇతగాడు.. తిరిగి వచ్చే వేళలో బండిలో పెట్రోల్ అయిపోయిందని.. దగ్గర్లో ఉన్న పెట్రోల్ బంకు వద్దకు వెళ్లి తీసుకొస్తానని చెప్పి రోడ్డు పక్కన బైక్ ఆపేశాడు. మేనత్తను అక్కడే ఉండమన్నాడు. పెట్రోల్ సీసా తీసుకొని వెళ్లిన అతడు.. కొద్దిదూరం వెళ్లిన తర్వాత తనతో తెచ్చుకున్న దుస్తుల్ని మార్చేసుకొని.. ముఖానికి రుమాలు కట్టుకొని.. మళ్లీ వెనక్కి వచ్చాడు. మేనత్తను కత్తితో బెదిరించి.. కంట్లో కారం జల్లి ఆమె నగల్ని దోచుకున్నాడు. కాసేపటికి ఏమీ ఎరగనట్లుగా తిరిగి వచ్చాడు. దొంగతనం గురించి తెలుసుకున్నట్లుగా నటించి..ఆమెను తీసుకొని పోలీస్ స్టేషన్ కు వెళ్లి కంప్లైంట్ ఇచ్చాడు. ఈ క్రమంలో పోలీసులకు అనుమానం వచ్చి అతడ్ని ప్రశ్నించగా.. సంబంధం లేని సమాధానాలు ఇవ్వటంతో అతగాడిని తమదైన శైలిలో విచారించారు. దెబ్బకు తాను చేసిన పాడు పనిని అంగీకరించాడు. దీంతో.. నింబవ్వతో సహా అందరూ షాక్ కు గురైన పరిస్థితి. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

## సరదా కోసం కొండెక్కితే కోట్ల నిధి దొరికింది..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రకృతి ఒడిలో ఆహ్లాదంగా గడుపుదామని పర్వతం పైకి హైకింగ్‌కు వెళ్లిన ఇద్దరు ఔత్సాహికులకు ఊహించని అదృష్టం వరించింది. చెక్ రిపబ్లిక్‌లోని ఈశాన్య పర్వత ప్రాంతాల్లో వారికి కోట్లాది రూపాయల విలువైన నిధి లభించింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఈ ఘటన వెలుగు చూసింది. చెక్ రిపబ్లిక్‌లోని సుందరమైన పోడ్క్రోనోసి పర్వతాల్లో ఇటీవల ఇద్దరు పర్యాటకులు హైకింగ్ చేస్తూ వెళ్లారు. అలా వెళ్తుండగా వారికి ఒక ప్రాంతంలో 598 బంగారు నాణేలు, విలువైన ఆభరణాలు, పొగాకు సంచులు కనిపించాయి. ఒక్కసారిగా అన్నింటినీ చూసిన ఆ పర్యాటకులు ఆశ్చర్యంతో నివ్వెరపోయారు. వెంటనే వారు ఈ విషయాన్ని అధికారులకు తెలియజేశారు. ప్రస్తుతం ఈ నిధి మొత్తం ఈస్ట్ బొహెమియన్ మ్యూజియంలో భద్రపరచబడింది. ఈ అద్భుతమైన ఆవిష్కరణ ఫిబ్రవరి నెలలో జరిగినప్పటికీ, మ్యూజియం అధికారులు తాజాగా ఈ విషయాన్ని వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న బంగారు నాణేలు సుమారు 1808 కాలం నాటివిగా గుర్తించారు. ఈ నాణేలు ఫ్రాన్స్, బెల్జియం, ఒట్టోమాన్ సామ్రాజ్యం వంటి వివిధ ప్రాంతాలకు చెందినవిగా నిర్ధారించారు. వీటిని 1921 తర్వాత, బహుశా సుమారు వంద సంవత్సరాల క్రితం ఏదైనా అనిశ్చిత పరిస్థితుల్లో భూమిలో దాచిపెట్టి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. మ్యూజియం ఉన్నతాధికారి ఒకరు ఈ విషయంపై మాట్లాడుతూ, "హైకర్స్ ఆ సంపదను మాకు చూపించినప్పుడు నేను తీవ్రంగా ఆశ్చర్యపోయాను. వీటిని ఇంకా సమగ్రంగా విశ్లేషించాల్సి ఉంది. అయితే, ప్రాథమిక అంచనా ప్రకారం, ఈ విలువైన లోహాల విలువ దాదాపు రూ. 2.87 కోట్లు (340,000 డాలర్లు) ఉండవచ్చు" అని తెలిపారు. విలువైన వస్తువులను నిధుల రూపంలో భూమిలో దాచిపెట్టడం అనేది చరిత్రపూర్వ కాలం నుంచి ఉన్న ఆచారమేనని, అనిశ్చిత పరిస్థితుల్లో భద్రత కోసం దాచి, తర్వాత తీసుకోవాలనే ఉద్దేశంతో ఇలా చేసి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలు ఈ నిధిని దాచి ఉండవచ్చనే వాదన కూడా ప్రచారంలో ఉంది. కాగా చెక్ రిపబ్లిక్ చట్టాల ప్రకారం, ఇలాంటి నిధులు లభించినప్పుడు, వాటి విలువలో పది శాతం వరకు నిధిని కనుగొన్న వ్యక్తులకు లభించే అవకాశం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రకృతిని ఆస్వాదిద్దామని వెళ్లిన వారికి ఈ విధంగా కోట్లలో నిధి లభించడం నిజంగా అపూర్వమైన సంఘటన అని చెప్పవచ్చు.

## ఆలయ స్విమ్మింగ్ పూల్‌లో రామలక్ష్మి జలకాలాట..



**న్యూఢిల్లీ-నవభూమి:** వేసవి కాలం కావడంతో దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. పలు రాష్ట్రాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాంతో జనం ఇళ్ల నుంచి అడుగు బయట పెట్టాలంటేనే భయంతో వణికిపోతున్నారు. మధ్యాహ్నం వేళల్లో ఎండ వేడి గురించైతే మాటల్లో చెప్పలేం. ఈ మండే ఎండలతో మనుషులే కాదు అన్ని జీవరాశులు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. వేసవి తాపానికి తాళలేక తమిళనాడు రాష్ట్రం రామేశ్వరంలోని రంగనాథస్వామి ఆలయ ఏనుగు రామలక్ష్మి ఆలయానికి సంబంధించిన స్విమ్మింగ్ పూల్‌లో జలకాలాడింది. ఈత కొలనులో దొర్లుతూ సేదదీరింది. రామలక్ష్మి ఈత కొలనులో జలకాలాడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోపై మీరూ ఓ లుక్కేయండి..

# ట్రాన్సాక్షన్‌లో చిన్న తప్పిదం.. ఆ విద్యార్థిని జీవితానికి వెలుగయ్యింది



**న్యూఢిల్లీ-నవభూమి:** సోషల్ మీడియా వేదికగా అప్పుడప్పుడు కొన్ని మానవత్వం వెల్లివిరిసన సంఘటనలు వెలుగు చూస్తుంటాయి. తాజాగా అలాంటి ఓ సంఘటనకు సంబంధించిన వివరాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది చదివిన ప్రతి ఒక్కరికి మనసు సంతోషంతో నిండిపోయిన ఫీలింగ్ కలుగుతుంది. ఇంతకు ఆ పోస్ట్‌లో ఏం ఉందంటే.. బ్యాంక్ ట్రాన్సాక్షన్‌లో చోటు చేసుకున్న చిన్న మిస్టేక్.. ఓ విద్యార్థిని జీవితానికి ఏ విధంగా బంగారు బాటలు వేసింది అనేదే ఈ కథనం. చిన్మయ్ హెగ్డే అనే వ్యక్తి ట్విట్టర్ వేదికగా పంచుకున్న అనుభవ సారాంశం ఇది.. "రెండు సంవత్సరాల క్రితం అంతర్జాతీయ ఖాతా నుంచి నా అకౌంట్‌లో 50 వేల రూపాయలు డిపాజిట్ అయ్యాయి. ఆ డబ్బులు నాకు చెందినవి కావు. దాంతో ఆ డబ్బులు ఎక్కడి నుంచి నా అకౌంట్‌లోకి వచ్చాయో తెలుసుకునేందుకు నేను బ్యాంకుకు వెళ్లాను. చెక్ చేస్తే.. రిజ్వాన్ అనే వ్యక్తి సౌదీ నుంచి ఆ డబ్బులు డిపాజిట్ చేసినట్లుగా తెలిసింది" అని రాసుకొచ్చాడు. అకౌంట్ నంబర్లో చిన్న తప్పు జరగడం వల్ల.. ఆ డబ్బులు నా ఖాతాలో పడ్డాయి. ఈ విషయం చెప్పడం కోసం నేను రిజ్వాన్‌కు కాల్ చేశాను. జరిగిన సంగతి వివరించాను. నా మాటలు విన్న వెంటనే అతడు ఏడ్వడం మొదలుపెట్టాడు. ప్లీజ్ సార్ ఈ డబ్బులు నా కుటుంబానికి చాలా చాలా అవసరం.. మిమ్మల్ని వేడుకుంటున్నాను.. ఆ డబ్బులును నా కుటుంబానికి పంపించండి అని రిక్వెస్ట్ చేశాడు. నేను రిజ్వాన్ కుటుంబానికి ఆ డబ్బులు తిరిగి ఇస్తానని మాట ఇచ్చాను. చెప్పినట్లుగానే రిజ్వాన్ దగ్గర నుంచి అతడి అడ్రెస్ తీసుకుని.. వాళ్ల ఇంటికి వెళ్లాను. అక్కడ పరిస్థితి చూసి నా గుండె ముక్కలయ్యింది. ఆ ఇళ్లు శిథిలావస్థకు చేరుకుని.. ఏ క్షణమైనా కూలిపోయే పరిస్థితిలో ఉంది. రిజ్వాన్ తండ్రి వీల్ ఛైర్‌లో కూర్చుని ఉన్నాడు. ఆయన ఒకప్పుడు భవన నిర్మాణ కార్మికుడిగా పని చేసేవాడంట. ఓసారి మూడో అంతస్తు నుంచి పడటంతో.. రెండు కాళ్లు విరిగిపోయి.. వీల్ ఛైర్‌కు పరిమితం కావాల్సి వచ్చిందని చెప్పాడు.

రిజ్వాన్ బీకామ్ పూర్తి చేశాడు. 92 శాతం మార్కులు సాధించాడు. కానీ కుటుంబ పోషణ కోసం డిగ్రీ అవ్వగానే విదేశాలకు వెళ్లాడు. రిజ్వాన్ చిన్న చెల్లి.. ఒకప్పుడు ప్రైవేటు స్కూల్‌లో చదివేది. తాను కూడా టాపరే. కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితి చితికిపోవడంతో.. ఇప్పుడు తాను ప్రైవేటు స్కూల్ ఫీజు కట్టలేక.. గవర్నమెంట్ స్కూల్‌కి మారింది.

పదో తరగతిలో 550 మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఎంఈవో మర్చిపోలేని బహుమతి

వారి పరిస్థితి చూసి నా హృదయం ద్రవించింది. ఆ కుటుంబానికి ఏదైనా సాయం చేయాలని అనిపించింది. దాంతో వారికి ఇచ్చే 50 వేల రూపాయలతో పాటుగా.. మరో 5000 రూపాయలు కూడా కలిపి వారికి ఇచ్చాను. ఇంటికి వచ్చాక మా నాన్నతో ఈ విషయం చెప్పాను. రిజ్వాన్ కుటుంబ పరిస్థితులు మా నాన్నను తీవ్రంగా కలిచి వేశాయి. ఆ కుటుంబానికి మరీ ముఖ్యంగా.. రిజ్వాన్ సోదరిచదువుకు సాయం చేయాలని భావించాడు.

తరువాతి రోజు నేను, మానాన్నతో కలిసి రిజ్వాన్ ఇంటికి వెళ్లాం. మానాన్న రిజ్వాన్ తండ్రితో ఇలా చెప్పాడు. మేం మీ చిన్న కుమార్తె చదువుకు కావాల్సిన సాయం చేస్తాం. ఆమెకు నచ్చిన దగ్గర తనను చదువుకొనివ్వండి అని అడిగాడు. అందుకు వారు కూడా అంగీకరించారు. ఆ తర్వాత అనుకున్నట్లుగానే మా నాన్న ప్రతి ఏటా రిజ్వాన్ చిన్న చెల్లి స్కూల్ ఫీజు చెల్లించేవాడు. నెలకు ఒకసారి నన్ను స్కూల్ దగ్గరకు వెళ్లి తన బాగోగులు తెలుసుకోమనేవాడు. అలా రిజ్వాన్ సోదరి ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాసింది. ఇవాళ రిజల్ట్ వచ్చింది. పదో తరగతిలో తాను మంచి మార్కులు సాధించింది. ఏకంగా 97 శాతం అనగా 620 మార్కులకు గాను 606 మార్కులు తెచ్చుకుంది. రిజల్ట్ చూసుకున్న తర్వాత తను నాకు కాల్ చేసి ఇలా చెప్పుకొచ్చింది.. రిజల్ట్ చూడగానే ముందగా నేను మీకే కాల్ చేశాను. మా అన్నకు కూడా ఇంకా ఈ విషయం చెప్పలేదు. మీరు నా సొంత అన్నలాగానే. అందుకే ముందుగా మీకే ఈ విషయం చెప్పాను అన్నది. తన మాటలు విన్న తర్వాత నా హృదయం భావోద్వేగంతో నిండిపోయింది. సంతోషంతో మాటల రాలేదు. ఆనాడు జరిగిన చిన్న తప్పిదం.. నేడు గొప్ప ఆశీర్వాదంగా మారింది అంటూ రాసుకొచ్చాడు. ఈ పోస్ట్ చూసిన ప్రతి ఒక్కరూ.. మా మనసు కూడా సంతోషంతో ఉప్పొంగిపోతుంది. మీరు ఆ విద్యార్థిని మంచి భవిష్యత్తు ఇచ్చారు.. మీరు చేసిన మేలు చిన్నది కాదు.. తనకు జీవితాన్ని ప్రసాదించారు.. మీలాంటి వాళ్లు సమాజానికి చాలా అవసరం అని కామెంట్స్ చేస్తున్నారు.

# స్కూటీ డ్రైవ్ చేసిన ఎద్దు.. వీడియో చూస్తే షాకవుతారు



**న్యూఢిల్లీ-నవభూమి:** మనుషులంటే సైకిల్ మొదలు రాకెట్ల వరకు దేన్ని అయినా హ్యాండిల్ చేయగలరు.. అలవోకగా నడిపించగలరు. ఎందుకంటే ఆయా వాహనాల మెకానిజం గురించి మనకు ఓ అవగాహన ఉంటుంది కనుక. అయితే అప్పుడప్పుడు జంతువులు కూడా వాహనాల మీద ప్రయోగాలు చేస్తుంటాయి. వాటిని డ్రైవ్ చేసి తమ సరదా తీర్చుంటాయి. తాజాగా ఈ కోవకు చెందిన వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. స్కూటీని చూసి మనసు పారేసుకున్న ఓ ఎద్దు.. సరాదగా దాన్ని డ్రైవ్ చేయాలని భావించింది. ఇంకేముంది స్కూటీ దగ్గరకు పోయి.. కొమ్ములతో హ్యాండిల్ పట్టుకుని.. కొద్ది దూరం చక్కా డ్రైవ్ చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఎద్దు డ్రైవింగ్ స్కిల్స్ చూసిన వాళ్లు.. అన్ బుల్ ఈవబుల్ అని కామెంట్స్ చేస్తున్నారు. ఆ వివరాలు.

ఈ విచిత్ర సంఘటన ఉత్తరాఖండ్, డెహ్రాడూన్ జిల్లా రిషికేష్, గుమానివాలా ప్రాంతంలో చోటు చేసుకుంది. రోడ్డు మీద ఉన్న సీసీటీవీ కెమరాల్లో ఎద్దు డ్రైవింగ్ స్కిల్స్ రికార్డ్ అయ్యాయి. ఈ సంఘటన మే 2, శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. నిర్మానుష్యమైన వీధిలో ఎద్దు ఒకటి నడుచుకుంటూ వెళ్తుంది. అలా వెళ్తున్న ఎద్దు కంట్లో ఓ ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న తెలుపు రంగు హీరో మ్యాస్ట్రో స్కూటీ పడింది. మరి దాని కలర్‌కి ఫిదా అయ్యిందో.. లేక స్కూటీ అని అర్థం అయ్యిందో తెలియదు కానీ.. ఆ ఎద్దు మాత్రం తెల్ల బుజ్జి స్కూటీ మీద ఓ రౌండ్ తిరిగి రావాలనుకుందేమో. ఇంకేముంది చుట్టుపక్కల జనాలు కూడా పెద్దగా లేరు. దాంతో ఆ ఎద్దు చక్కా స్కూటీ దగ్గరకు వెళ్లి.. తన కొమ్ములతో హ్యాండిల్‌ను పట్టుకుని.. కొద్ది దూరం ముందుకు నడిపించుకుంటూ వెళ్లింది. పర్లేదు నాకు కూడా డ్రైవింగ్ వచ్చింది అనుకుందో ఏమో.. ఓ పక్కకు ఆపి వెళ్లిపోయింది. ఇక అదే రోడ్డులో ఓ తల్లి తన కుమార్తెను స్కూల్ నుంచి ఇంటికి తీసుకెళ్తుంది. ఎద్దు స్కూటీని డ్రైవ్ చేస్తున్న దృశ్యం ఆమె కంటపడి భయంతో వణికిపోయింది. అయితే ఇక్కడ ఎద్దు నిజంగానే స్కూటీని డ్రైవ్ చేయలేదు. రోడ్డు కాస్త వాలుగా ఉండటంతో.. అలా కిందకు వెళ్లిపోయి.. ఓ చోట గేటుకు తగిలి ఆగిపోయింది. ఆ తర్వాత ఎద్దు కూడా అక్కడ నుంచి వెళ్లిపోయింది. సుమారు 32 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియో ఇంటర్నెట్‌ని షేక్ చేస్తుంది. వీడియో చూసిన నెటిజనులు అన్ బుల్ ఈవబుల్.. మాకన్నా బాగా డ్రైవ్ చేస్తున్నావ్ కదా.. స్కూటీ మీద ఎద్దు షికారు సూపరో సూపరు అని కామెంట్స్ చేస్తున్నారు. జంతువులకు మనకన్నా తెలివితేటలు కాస్త ఎక్కువే అంటున్నారు.

## మణిపూర్‌లో జాతి హింసకు రెండేళ్లు.. ఇంఫాల్‌లో బంద్



**ఇంఫాల్-నవభూమి:** మణిపూర్‌లో మైతీ, కుకీ జాతుల మధ్య హింస మొదలై రెండేళ్లు పూర్తయ్యాయి. జాతి హింస రెండో ఏడాది సందర్భంగా శనివారం ఇంఫాల్ లోయలో 'సింత లెప్పా'గా వ్యవహరించే బంద్ పాటించారు. దీంతో రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. విద్యా, వ్యాపార సంస్థలను మూసివేశారు. ప్రజా రవాణా సేవలను నిలిపివేశారు. అశాంతి తలెత్తే అవకాశం ఉండటంతో ఇంఫాల్ అంతటా భద్రతా దళాలను మోహరించారు. కాగా, మణిపూర్ సమగ్రతపై సమన్వయ కమిటీ శనివారం ఖుమాన్ లాంపక్ స్టేడియంలో మణిపూర్ పీపుల్స్ కన్వెన్షన్ నిర్వహించింది. ప్రజలు రోజువారీ కార్యక్రమాలను నిలిపివేసి ఈ సమావేశానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేసింది. మణిపూర్‌లో కొనసాగుతున్న సంక్షోభంపై చర్చించడంతోపాటు హింసాకాండలో మరణించిన వారికి కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి అర్పించనున్నారు. మరోవైపు కుకీ, జో ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న స్వదేశీ గిరిజన నాయకుల వేదిక శనివారాన్ని 'విభజన దినోత్సవం'గా పాటించింది. జాతుల సంఘర్షణకు ఏకైక పరిష్కారం ప్రత్యేక పరిపాలన అని ఈ తెగలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే తమను కుకీల్లో కలపడానికి ఇష్టపడని థాడౌ కమ్యూనిటీకి చెందిన థాడౌ ఇన్పి మణిపూర్ (టీఐఎం) మే 3ను 'శాంతి దినోత్సవం'గా జరుపుతున్నది. కాగా, ఆదిపత్య మైతీ తెగకు ఎస్టీ హోదాను అధికార బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని కుకీలు తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ నేపథ్యంలో 2023 మే 3 నుంచి మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణ మొదలైంది. రెండేళ్లుగా కొనసాగిన హింసాకాండలో 250 మందికిపైగా మరణించగా సుమారు 60,000 మంది నిరాశ్రయులయ్యారు. అయితే హింసను ప్రేరేపిస్తున్నట్లుగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ ఏడాది ఫిబ్రవరి 9న సీఎం ఎన్ బిరేన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. మణిపూర్‌లో శాంతిభద్రతల పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సిఫార్సుతో ఫిబ్రవరి 13 నుంచి రాష్ట్రపతి పాలన అమలవుతున్నది.

## 4న తెరుచుకోనున్న బద్రీనాథ్ ఆలయ ద్వారాలు.. 4000 కిలోల పూలతో డెకరేషన్..



**ఉత్తరాఖండ్-నవభూమి:** ఉత్తరాఖండ్ లోని శ్రీ బద్రీనాథ్ ఆలయ ద్వారాలు ఈ నెల 4న తెరుచుకోనున్నాయి. ఈ క్రమంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. మొత్తం 4000 కిలోల పూలతో అలంకరించారు. దాంతో ఆలయం శోభాయమానంగా మెరిసిపోతోంది. భక్తులు పోటీపడి ఫొటోలు తీసుకుంటున్నారు. కాగా బద్రీనాథ్ ఆలయ ద్వారాలు ప్రతి ఏడాది వేసవి సీజన్‌లో మే మొదటి వారంలో తెరుచుకుంటాయి. ఈ ఏడాదికి మే 4న భక్తుల దర్శనార్థం ఆలయ ద్వారాలు తెరువనున్నారు. ఆదివారం ఆలయ ద్వారాలు తెరుచుకోనున్న నేపథ్యంలో శనివారం రంగురంగులతో పూలతో ముస్తాబు చేశారు. ఆలయాన్ని పూలతో అలంకరించిన వీడియోను బద్రీనాథ్ ఆలయ కమిటీ సోషల్ మీడియాలో షేర్ చేసింది.


# పాకిస్థాన్‌కు భారత్ మరో గట్టి దెబ్బ



**శ్రీనగర్--నవభూమి:** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో భారత్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. 26 మంది అమాయక పర్యటకుల ప్రాణాలు తీయడాన్ని ఏమాత్రం జీర్ణించుకోలేకపోతుంది. ముఖ్యంగా ఈ దాడికి కారణం పాకిస్థాన్ ఉగ్రవాదులేనని గుర్తించిన సర్కారు.. ఆ దేశంపై అనేక రకాలుగా ఒత్తిడి తీసుకు వస్తోంది. ఇప్పటికే సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు చేయడంతో పాటు ఆ దేశ పౌరులను తిరిగి పంపించింది. అలాగే ఆ దేశ విమానాలను మన గగనతలంలోకి రాకుండా చర్యలు చేపట్టింది. ఇవి మాత్రమే కాకుండా ఆ దేశానికి వెళ్లే ఇతర వనరులు, అవకాశాలను కూడా కట్ చేస్తూ.. దాయాది దేశానికి చుక్కలు చూపిస్తోంది. ఈక్రమంలోనే మరో షాకింగ్ నిర్ణయం తీసుకుని పాకిస్థాన్‌పై పగ తీర్చుకుంటుంది. ముఖ్యంగా ఈ దేశం నుంచి మన దేశానికి వచ్చే అన్ని రకాల ఉత్పత్తులపై నిషేధం విధించింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దౌత్యపరంగా ఇస్లామాబాద్‌కు అనేక రకాల ఆంక్షలు విధించిన మోదీ సర్కారు.. తాజాగా పాకిస్థాన్ నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై నిషేధం విధించింది. ఈ విషయాన్ని నేరుగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన ద్వారా తెలిపింది. పాకిస్థాన్ నుంచి భారత దేశానికి ప్రత్యక్ష దిగుమతులు చాలా తక్కువగా ఉన్నప్పటికీ.. కొన్ని వస్తువులు పరోక్ష మార్గంలో, మూడో దేశాల ద్వారా దేశంలోకి ప్రవేశిస్తున్నాయి.

అయితే వీటన్నిటిపై భారత్ నిషేధం విధించింది. అనుమతులు ఉన్నప్పటికీ.. ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా పాకిస్థాన్ నుంచి అనుమతించబోమని వివరించింది. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. అలాగే ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి అని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కూడా స్పష్టం చేసింది. 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచే దాయాది దేశం నుంచి అనేక వరకు దిగుమతులు తగ్గించుకున్న భారత్.. ఆ దేశ ఉత్పత్తులపై 200 శాతం సుంకం విధించింది. ప్రస్తుతం కొన్ని రకాలా ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనె గింజెలు వంటి వాటిని మాత్రమే పాక్ నుంచి దిగుమతి చేసుకుంటుంది. అయితే ఈ దిగుమతుల విలువ చాలా తక్కువ. ప్రపంచ వ్యాప్తంగా భారత్ జరుపుతున్న వాణిజ్యంలో ఇది కేవలం 0.1 శాతం మాత్రమే.

# పీఓకేలో యుద్ధ వాతావరణం



**శ్రీనగర్--నవభూమి:** పహల్గాంలో అమాయక పర్యాటకులను దారుణంగా చంపేసిన ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధం వస్తుందేమో అనే భయం అందరిలోనూ నెలకొంది. ఆ దెబ్బకు గట్టిగా బదులివ్వాలని ఇండియా కూడా రెడీ అవుతుంది. సైనిక చర్య తీసుకునే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ క్రమంలోనే ఇండియా చాలా స్ట్రాంగ్ డెసిషన్లు తీసుకుంటూ పాకిస్తాన్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇండియా, పాకిస్తాన్ బోర్డర్‌లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎల్వోసీ దగ్గర పాక్ సైనికులు పదే పదే కవ్వింపు చర్యలకు దిగుతున్నారు. కుప్వారా, బారాముల్లా, పూంచ్, అక్నూర్, నౌషేరా సెక్టార్లలో పాక్ బలగాలు చేస్తున్న ఆగడాలను ఇండియా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. ఇక ఇండియా తమపై యుద్ధానికి వస్తుందనే భయంతో పాకిస్తాన్ ఒకవైపు తన సైన్యాన్ని సిద్ధం చేసుకుంటూనే మరోవైపు అక్కడి ప్రజలకు కూడా కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌పై ఇండియా దాడి చేస్తుందనే భయంతో పాక్ అక్కడి ప్రజలకు సైనిక శిక్షణ ఇస్తోంది. అంతేకాదు, పీఓకేలో బంకర్లను కూడా రెడీ చేస్తున్నారు. ఏ క్షణమైనా ఇండియా దాడి చేసే అవకాశం ఉందని అక్కడి ప్రజలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, మందులు సిద్ధం చేసుకోవాలని పాకిస్తాన్ ప్రభుత్వం ఆర్డర్ వేసింది. మదర్సాలపై దాడి చేస్తారని టెన్షన్ ఇంకా, యుద్ధానికి కూడా రెడీగా ఉండాలని అక్కడి ప్రజలకు చెప్పారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఉగ్రవాదుల శిక్షణ శిబిరాలకు అడ్డాగా మారిందని ఇండియా భావిస్తోంది. అందుకే ఆ మదర్సాలపై ఇండియా టార్గెట్ చేస్తుందని పాకిస్తాన్ భయపడుతోంది. వైసీపీ పరిస్థితి మారదా? చిన్న పిల్లలకు కూడా ఆయుధ శిక్షణ పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని దాదాపు వెయ్యి మదర్సాలను పది రోజుల పాటు మూసేశారు. పీఓకేలో పిల్లలకు కూడా పాకిస్తాన్ ఆయుధ శిక్షణ ఇస్తోంది. ఇది నిజంగా చాలా ఆందోళన కలిగించే విషయం. ఏదేమైనా భయం గుప్పిట్లో ఉన్న పాకిస్తాన్ యుద్ధం వస్తుందనే టెన్షన్‌లో పీఓకేలోని తమ ప్రజలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఇండియా తీసుకుంటున్న చర్యలు పాకిస్తాన్‌ను బాగా భయపెడుతున్నాయి. తమ భూభాగంపై ఇండియా దాడి చేస్తుందేమో అనే భయంతో అక్కడి ప్రభుత్వం ప్రజలను సిద్ధం చేస్తోంది. రెండు నెలలకు సరిపడా రేషన్ సిద్ధం చేసుకోమని చెప్పడం, బంకర్లు తవ్వించడం, సైనిక శిక్షణ ఇవ్వడం చూస్తుంటే, పాకిస్తాన్ నిజంగానే యుద్ధం వస్తుందని భయపడుతున్నట్లుంది. మరోవైపు, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను ఉగ్రవాదుల స్థావరంగా ఇండియా భావిస్తోంది. ఒకవేళ ఇండియా సైనిక చర్యకు దిగితే, ఆ ప్రాంతంలోని ఉగ్ర శిబిరాలను టార్గెట్ చేసే అవకాశం ఉంది. అందుకే పాకిస్తాన్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. అయితే, చిన్న పిల్లలకు ఆయుధ శిక్షణ ఇవ్వడం అనేది చాలా ప్రమాదకరమైన విషయం. ఇది ఉగ్రవాదాన్ని మరింత పెంచే అవకాశం ఉంది.

## బీ కేర్‌ఫుల్.. పలు రాష్ట్రాల్లో పిడుగుల వాన.. ఐఎండీ హెచ్చరిక

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పిడుగుల తో కూడిన వర్షం పడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం (ఇండియన్ మెటియరోలాజికల్ డిపార్టుమెంట్ హెచ్చరించింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరిగా అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. రాజస్థాన్ మధ్యప్రదేశ్ విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార్కండ్, ఒడిశా, బీహార్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

తూర్పు రాజస్థాన్ మొదలు పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, ఒడిశా, బీహార్ మీదుగా గంగాపరివాహక పశ్చిమబెంగాల్ వరకు పిడుగుల వాన పడే ప్రమాదం ఉందని ఐఎండీ పేర్కొంది. పైన పేర్కొన్న అన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కూడా పడే అవకాశం ఉందని తెలిపింది. అదేవిధంగా అసోం, కర్ణాటక, ఉత్తరాఖండ్‌లోని వేర్వేరు ప్రాంతాల్లో జల్లులు కురుస్తాయని వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని తెలిపింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ | ఆదివారం 04। మే। 2025

## ఎవరినీ బాధపెట్టే ఉద్దేశం తనకు లేదు..క్షమాపణలు తెలిపిన విజయ్



టాలీవుడ్ సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల చేసిన వ్యాఖ్య లు వివాదాస్పదమయిన విషయం తెలిసిందే. గత నెల 26న జరిగిన తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. ట్రైబల్ అనే పదం వాడడు. అయితే ఈ వ్యాఖ్యలు ఆదివాసులను అవమానించేలా ఉన్నాయని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ ఆరోపించడంతో పాటు హైదరాబాదులోని ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గిరిజనులను అవమానించేలా మాట్లాడడం దారుణమని, విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు ఈ వ్యాఖ్యలను పలు ఆదివాసి సంఘాలు తప్పుబట్టడమే కాకుండా క్షమాపణలు చెప్పాలని కోరాయి.తాజాగా ఈ వివాదంపై విజయ్ దేవరకొండ క్షమాపణలు తెలుపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ తెగల వారిని తాను ఎంతో గౌరవిస్తానని, వారిని దేశంలో అంతర్భాగంగా భావిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎవరినీ బాధపెట్టే లేదా లక్ష్యంగా చేసుకునే ఉద్దేశం తనకు ఏమాత్రం లేదని విజయ్ తేల్చి చెప్పారు. అలాగే దేశం ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చే సమయంలో, తన సోదరుల వలె భావించే భారతీయులలో ఏ ఒక్క వర్గాన్ని కూడా తాను ఉద్దేశపూర్వకంగా ఎలా వేరు చేస్తానని ఆయన ప్రశ్నించారు.తాను ఉపయోగించిన "ట్రైబ్" అనే పదం చారిత్రక మరియు నిఘంటువు అర్థంను ఉద్దేశించి వాడానని విజయ్ వివరించారు.



## అప్పటికీ ఇప్పటికీ అమ్మడు అదే డిమాండ్..!

వారానికో సినిమా రిలీజ్ అవుతుంది. అందులో నటించేందుకు హీరోయిన్స్ వస్తున్నారు. కానీ వారిలో సక్సెస్ అయ్యే హీరోయిన్స్ మాత్రం చాలా తక్కువ. అలాంటి పరిశ్రమలో తమకంటూ ఒక స్టార్ స్టేటస్ తెచ్చుకుని మెప్పించడం అంటే మామూలు విషయం కాదు. అంతేకాదు ఆ స్టార్ డం ని దశాబ్దాలుగా కొనసాగించడం మరీ కష్టం. అలా స్టార్స్ కి ఏమాత్రం తగ్గని విధంగా తన సత్తా చాటుతూ హీరోయిన్స్ లో చాలా ప్రత్యేకంగా ఉంటుంది కోలీవుడ్ స్టార్ హీరోయిన్ నయనతార. ఓ పక్క కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే మరోపక్క ఫిమేల్ సెంట్రిక్ సినిమాలతో అదరగొట్టేస్తుంది. కోలీవుడ్ లో ఒకదశలో నయనతార సినిమా వస్తుంది అంటే స్టార్ హీరోలు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. ఐతే తమిళ్‌తో పాటు తెలుగులో కూడా నయనతార సినిమాలు చేస్తూ వచ్చింది. తెలుగులో స్టార్ హీరోలతో నటిస్తూ అదరగొట్టేస్తుంది. ఐతే కొన్నాళ్లుగా తమిళ సినిమాలకే పరిమితమైంది నయనతార. ఈమధ్యనే బాలీవుడ్ లో కూడా తన మార్క్ చూపించే ప్రయత్నం చేసింది. షారుఖ్ ఖాన్ జవాన్ లో నటించి బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించింది నయనతార. ఇక ఈమధ్యలోనే ఒక తెలుగు సినిమా కోసం నయనతారని కలిశారట మేకర్స్. అనిల్ రావిపూడి డైరెక్షన్ లో చిరంజీవి చేస్తున్న సినిమాలో హీరోయిన్ గా నయన్ ని తీసుకునే ప్లాన్ లో ఉన్నారట. చిరుతో ఆల్రెడీ సైరా నరసింహా రెడ్డి, గాడ్ ఫాదర్ సినిమాల్లో నటించింది నయనతార. ఇప్పుడు అనిల్ తో చేసే సినిమాలో కూడా నయన్ నటిస్తుందని టాక్. ఐతే ఈ సినిమాలో నటించేందుకు గాను అమ్మడు 18 కోట్ల దాకా డిమాండ్ చేస్తుందని తెలుస్తుంది. రెమ్యునరేషన్ విషయంలో ఎలాంటి కాంప్రమైజ్ అవ్వని నయన్ అంత ఇస్తేనే సినిమా చేస్తానని అంటుందట. ఐతే నయన్ ఉంటే సినిమాకు మంచి బజ్ వస్తుందని ఆమెతో చర్చిస్తున్నారని తెలుస్తుంది. మెగా మూవీలో నయన్ కన్ఫర్మ్ అయితే తప్పకుండా సినిమాకు ప్లస్ అవుతుందని చెప్పొచ్చు. చిరుతో నయనతార నటించడం గురించి త్వరలోనే అఫీషియల్ అప్డేట్ వస్తుంది. ఈ సినిమాను 2026 సంక్రాంతికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తో 300 కోట్లు కొట్టిన అనిల్ రావిపూడి డైరెక్షన్ లో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ఈ సినిమా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.







## టాలీవుడ్ హీరోయిన్ల ప్రెగ్నెన్సీ లో నిజమెంత?

హీరోయిన్ల మీద రూమర్లు రావడం చాలా కామన్. పెళ్లికి ముందు ఫలానా హీరోతో రిలేషన్ లో ఉందని, ఫలానా వ్యక్తిని పెళ్లి చేసుకోనుందని రూమర్లు వస్తే పెళ్లి తర్వాత ప్రెగ్నెన్సీ గురించి వార్తలొస్తుంటాయి. ఒకప్పుడు ఇలాంటి వార్తలు, గాసిప్పులు బాలీవుడ్ లో ఎక్కువగా వినిపించేవి. అది ఇప్పుడు టాలీవుడ్ కి కూడా వ్యాపించింది. ఈ నేపథ్యంలో టాలీవుడ్ లోని ఇద్దరు హీరోయిన్లు ప్రెగ్నెంట్స్ అని వార్తలొస్తున్నాయి. వారు మరెవరో కాదు, శోభితా ధూళిపాళ మరియు లావణ్య త్రిపాఠి. వరుణ్ తేజ్ తో ఆరేళ్ల పాటూ రిలేషన్ లో ఉన్న లావణ్య, 2023లో అతన్ని పెళ్లి చేసుకుని మెగా కోడలైన విషయం తెలిసిందే. ఇప్పుడు వారిద్దరూ తమ మొదటి బిడ్డను కనబోతున్నారని తెగ వార్తలు వినిపిస్తున్నాయి. ఆల్రెడీ ఈ విషయంపై మెగా ఫ్యాన్స్ సెలబ్రేషన్స్ కూడా చేసుకుంటూ మెగా జంటకు విషెస్ తెలియచేస్తున్నారు. పెళ్లి చేసుకున్న తర్వాత కూడా లావణ్య తన యాక్టింగ్ కెరీర్ ను కంటిన్యూ చేస్తున్న విషయం తెలిసిందే. రీసెంట్ గా లావణ్య షూటింగ్ నుంచి కొంత బ్రేక్ తీసుకోవడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరుతుంది. లావణ్య ప్రెగ్నెంట్ అవడం వల్లే షూటింగ్ నుంచి బ్రేక్ తీసుకుందని అంటున్నారు. లావణ్యతో పాటూ శోభితా ధూళిపాల చుట్టూ కూడా ఇవే వార్తలు తిరుగుతున్నాయి. అక్కినేని నాగచైతన్య, శోభిత గత డిసెంబర్ లో పెళ్లి చేసుకోగా ఇప్పుడు వీరిద్దరూ ఓ బిడ్డకు జన్మనివ్వబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. రీసెంట్ గా నాగ చైతన్య తన ఇన్‌స్టాలో కొన్ని ఫోటోలను షేర్ చేశాడు. ఆ ఫోటోల్లో చైతన్య ఎలాంటి క్లూ ఇవ్వకపోయినప్పటికీ నెటిజన్లు మాత్రం శోభిత ప్రెగ్నెంట్ అంటూ మాట్లాడుకుంటున్నారు. దానికి తగ్గట్టే శోభిత రీసెంట్ గా జరిగిన 2025 సమ్మిట్ కు తన భర్త చైతన్య తో కలిసి హాజరైంది. అయితే శోభిత ఎప్పటిలా కాకుండా ఈసారి కాస్త భిన్నంగా చీరలో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించడంతో పాటూ, రీసెంట్ గా శోభిత పెద్దగా తన కెరీర్ ను లైట్ తీసుకోవడం ఈ వార్తలను బలపరుస్తున్నాయి. వాస్తవమేంటో తెలీదు కానీ మెగా, అక్కినేని ఫ్యాన్స్ మాత్రం ఆల్రెడీ ఈ విషయాన్ని సెలబ్రేట్ చేసుకుంటూ ఫుల్ జోష్ లో ఉన్నారు.

## మెగా లెగసీని ముందుకు తీసుకెళ్తున్న ఉపాసన



రామ్ చరణ్ భార్య, మెగా కోడలు ఉపాసన కామినేని కొణిదెల తన కుటుంబ లెగసీని ముందుకు తీసుకెళ్తోంది. కేవలం మెగా కోడలుగా ఉండటం మాత్రమే కాకుండా ఆ పేరుని ముందుకెలా తీసుకెళ్లాలనే ఆలోచనతో ఎంతో ముందుచూపుతో వ్యవహరిస్తూ ఉంటుంది ఉపాసన. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ఎప్పుడూ ఏదొక అప్డేట్ ఇస్తూ ఉండే ఉపాసన తన అత్త సురేఖతో కలిసి అత్తమ్మాస్ కిచెన్ అనే ఇన్‌స్టంట్ ఫుడ్ బిజినెస్ ను స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ అత్తమ్మాస్ కిచెన్ లో రామ్ చరణ్ తల్లి సురేఖ రెడీ టు ఈట్ బ్రాండ్ ను మొదలుపెట్టి, అందులో తెలుగు సంప్రదాయ వంటకాలను ఈనాటి ట్రెండ్ కు సరిపోయేలా తయారుచేసి అందరి ప్రశంసల్ని అందుకున్నారు. అత్తమ్మాస్ కిచెన్ బ్రాండ్ ను ఉపాసన ఎంతో యాక్టివ్ గా ప్రమోట్ చేస్తూ అందరినీ ఎట్రాక్ట్ చేస్తోంది. అత్తమ్మాస్ కిచెన్ ను మరో మెట్టు పైకి తీసుకెళ్లేందుకు ఉపాసన కొత్త అడుగు వేసింది. అందులో భాగంగా ఉపాసన ఓ ప్రత్యేక డిజిటల్ ఫీచర్ ను ఎంచుకుంది. మా వెబ్‌సైట్ ను విజిట్ చేసి ఆర్డర్ చేయడానికి అతమ్మ సైన్ పై క్లిక్ చేయండి అంటూ ఆమె రీసెంట్ గా పోస్ట్ చేసింది. క్లిక్ చేయగానే సురేఖ చేత్తో చేసిన సైన్ వచ్చేలా ఓ బ్రాండ్ ఎలిమెంట్ ను క్రియేట్ చేసింది ఉపాసన. అయితే ఇది కేవలం ఉపాసన చేస్తున్న స్మార్ట్ మార్కెటింగ్ మాత్రమే కాదు, అత్తమ్మాస్ కిచెన్ ను ఉపాసన ఎంతో పర్సనల్ గా తీసుకుని మరీ దాన్ని ముందుకు తీసుకెళ్తుంది. ఉపాసన చేసిన ఈ స్మార్ట్ మూవ్ తమ మెనూలోని ప్రతీ వంటకం కేవలం రెసిపీ బుక్ లో నుంచి కాకుండా తమ వంటింట్లో నుంచే తయారవుతుందని అర్థమయ్యేలా చేసింది. ఫ్యామిలీ మెమొరీస్ ను పబ్లిక్ ఎక్స్‌పీరియెన్స్ గా మార్చి ఉపాసన తనలోని వ్యాపారవేత్తను మరోసారి నిరూపించుకుంది. మహిళా కమీషన్ సీరియస్ ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ఓ వీడియోను పోస్ట్ చేస్తూ అందులో కొత్త ఆవకాయ తయారయ్యాక దాన్ని పూజా మందిరంలో పెట్టి లక్ష్మీ దేవి పూజ చేశారు. అత్తా కోడలు ఇద్దరూ పూజ చేసిన వీడియోను అత్తమ్మాస్ కిచెన్ సోషల్ మీడియాలో షేర్ చేసి, ఈ సీజన్ ను మా అత్తమ్మ కొత్త ఆవకాయతో మొదలుపెట్టడంటూ షేర్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతుంది.

## ప్రభాస్ దీపికా రొమాన్స్.. కెవ్వు కేక..!



రెబల్ స్టార్ ప్రభాస్ బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనె కలిసి లాస్ట్ ఇయర్ కల్కి 2898 సినిమా చేశారు. సినిమాలో ఇద్దరు కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నారు కానీ అందులో వారి మధ్య ఎలాంటి కెమిస్ట్రీ లేదు. ఎందుకంటే కల్కి కథ ఆ సెటప్ అంతా వేరు. ఐతే దీపికతో ప్రభాస్ రొమాన్స్ చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఈ క్రమంలో అలాంటి వారికి ఒక గుడ్ న్యూస్ బయటకు వచ్చింది. ప్రభాస్ సందీప్ వంగ కాంబోలో వస్తున్న సినిమాలో హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలా అన్న వేట మొదలైంది. బాలీవుడ్ నుంచి కొందరిని సౌత్ స్టార్ హీరోయిన్స్ ఇలా అందరిని అనుకుని ఫైనల్ గా దీపిక పదుకొనె ఐతే పర్ఫెక్ట్ అనుకున్నారట. ప్రభాస్ తో దీపిక ఆల్రెడీ కల్కి చేసింది. కాకపోతే ఆ సినిమా లో వారిద్దరు కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నారు కానీ ఎలాంటి రొమాన్స్ లేదు. అందుకే సందీప్ స్పిరిట్ లో దీపికని తీసుకున్నారట. ప్రభాస్ తో నటించేందుకు దీపిక పదుకొనె కూడా ఓకే అనేసిందట. ఐతే సందీప్ వన సినిమాలో హీరో హీరోయిన్ రొమాన్స్ గురించి తెలిసిందే. ప్రభాస్ దీపిక ఇద్దరు సినిమాలో తప్పకుండా రొమాన్స్ తో అదరగొట్టేస్తారని ఫిక్స్ అవ్వొచ్చు. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ మూడు సినిమాలతోనే సందీప్ సినిమా బ్రాండ్ ఏంటన్నది చూపించాడు. ఇప్పుడు ప్రభాస్ తో చేసే స్పిరిట్ ని కూడా అందుకు ఏమాత్రం తగ్గకుండా చేస్తున్నాడు. ప్రభాస్ స్పిరిట్ తప్పకుండా ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పించేలా చేస్తుందని అంటున్నారు. పెళ్లైనా సరే దీపిక జోరు ఎక్కడ తగ్గట్లేదు. ప్రస్తుతం అమ్మడు కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ తో కింగ్ సినిమాలో నటిస్తుంది. షారుఖ్ తో ఇప్పటికే ఐదు సినిమాల్లో నటించిన దీపిక పదుకొనె ఆరోసారి జత కడుతుంది. ప్రభాస్ తో దీపిక కూడా కల్కి 1 లో నటించగా కల్కి 2లో కూడా ఈ ఇద్దరు స్క్రీన్ షేర్ చేసుకోనున్నారు. ఐతే స్పిరిట్ లో ప్రభాస్, దీపిక జోడీ మాత్రం ఫ్యాన్స్ కి ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందిస్తుందని అంటున్నారు.



## చాలా రోజుల తర్వాత దర్శనం ఇచ్చిన రానా-మిహికా జంట.. వెకేషన్‌లో ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారుగా..!

టాలీవుడ్ ప్రముఖ నటుడు దగ్గుబాటి రానా లీడర్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వగా, బాహుబలి సినిమాతో దేశ వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకున్నాడు.ఆ తర్వాత ప్రధాన పాత్రలో సినిమాలు చేస్తూనే సపోర్టింగ్ రోల్స్‌లో కూడా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు. ఓవైపు నిర్మాతగా చిన్న సినిమాలను ఎంకరేజ్ చేస్తూనే తను కూడా పలు సినిమాలలో ప్రధాన పాత్రలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నాడు. అయితే రానా ఈ మధ్య సినిమాలలో కనిపించింది చాలా తక్కువ. షోలు కూడా చేసింది లేదు. సోషల్ మీడియాలో పలకరించింది కూడా చాలా తక్కువ. అయితే చాలా రోజుల తర్వాత రానా తన భార్య మిహికాతో కలిసి కనిపించడంతో పిక్స్ వైరల్ అవుతున్నాయి.రానా, మిహికాలు 2020 ఆగస్టు 8న పెళ్లి చేసుకున్నారు. కరోనా సమయంలో వీరి పెళ్లి జరగడంతో పెద్దగా ప్రముఖులు ఎవరు హాజరు కాలేదు. వివాహం జరిగినప్పటి నుండి ఈ జంట ఎంతో అన్యోన్యంగా ఉంటూ వస్తూ ఉన్నారు. ఆ మధ్య మిహికా ప్రగ్నెంట్ అని ప్రచారం జరిగింది. కాని దానిపై క్లారిటీ లేదు. అయితే అమెరికా వెకేషన్లో భాగంగా న్యూయార్క్ టైమ్స్ వద్ద స్టైలిష్ లుక్స్ లో దిగిన పిక్స్ మిహిక షేర్ చేసింది. ఇందులో ఇద్దరు చాలా క్యూట్‌గా కనిపించారు. మిహికా అయితే హీరోయిన్‌ని మించిన అందంతో కనిపిస్తుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో రానా, మిహికా ఫొటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి.ఇక ఇదిలా ఉంటే కరోనా టైమ్ లో హౌస్ పార్టీ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకున్న రానా అందులో తెలిసినవాళ్లందర్నీ యాడ్ చేసుకున్నాడట. అలా ఓ సారి మిహికా పరిచయం కాగా, వారంలోనే రానా ప్రపోజ్ చేయడంతో షాక్ అయిందట మిహిక.నిజంగానే చెప్పాడా లేదంటే ప్రాంక్ చేస్తున్నాడా అని ముందు డౌట్ పడిందట. పెళ్లి చేసుకుంటా అని రానా క్లారిటీ ఇవ్వడంతో మిహికా కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట.

## చాన్నాళ్లకి పెద్ద ఈవెంట్‌లో సందడి చేయబోతున్న సమంత..

అందాల ముద్దుగుమ్మ సమంత ఇటీవల సినిమాల స్పీడ్ తగ్గించింది. దీంతో జనాలతో ఇంటరాక్షన్ కూడా తగ్గింది. గతంలో అంటే మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్స్ లేదంటే సినిమా ప్రమోషన్స్ సమయంలో కనిపించి సందడి చేసేది. కాని ఇప్పుడు అలా లేదు. స్లో అండ్ స్టడీగా వెళుతుంది. స్టార్ హీరోయిన్ గా సూపర్ ఫామ్ లో ఉన్న టైంలోనే సడెన్ గా బ్రేక్ తీసుకున్నారు సమంత. హెల్త్ ఇష్యూ కారణంగా కెరియర్ లో లాంగ్ బ్రేక్ తీసుకోవడం, అదే సమయంలో ఓటీటీ ఆఫర్స్ రావడంతో సిల్వర్ స్క్రీన్ కు




మరింత గ్యాప్ ఇచ్చారు చెన్నై చంద్రం. ఇక సమంత ఇప్పుడు నటి మాత్రమే కాదు నిర్మాత కూడా. ఓవైపు ఓటీటీ ప్రాజెక్ట్స్ లో నటిస్తూ , తను స్వయంగా నటించే సినిమాతోనే ప్రొడక్షన్ స్టార్ట్ చేయాలని భావించింది. కాని ఆ ప్రాజెక్ట్ డిలే కావడంతో శుభం అనే చిన్న సినిమాను ఆడియన్స్ ముందుకు తీసుకొస్తున్నారు%ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఇందులో ప్రవీణ్ కాండ్రేగుల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రియ కొంతం, షాలిని కొండేపూడి.. పలువురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో హారర్ కామెడీ సినిమాగా చిత్రాన్ని రూపొందించారు. మే 9న వరల్డ్ వైడ్‌గా విడుదల కానున్నఈ మూవీ ట్రైలర్ ఇప్పటికే విడుదల కాగా, దీనికి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే మూవీ రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్ స్పీడ్ పెంచింది. మే 4న వైజాగ్‌లోని ఆర్‌కే బీచ్‌లో సాయంత్రం 5 గంటల నుంచి ప్రీ రిలీజ్ ఈవెంట్ జరపనుంది.ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం ఓ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ ఈవెంట్‌కి సమంత హాజరు కానుందా, వస్తే తన సినిమాల గురించి ఏవైన అప్‌డేట్స్ ఇస్తుందా, ఎలాంటి ఆసక్తికర విషయాలు పంచుకోబోతుంది అని ఆమె అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అల్లు అర్జున్ స్టైల్‌పై కామెంట్.. జర్నలిస్ట్‌కి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన బన్నీ వాసు



టాలీవుడ్ నటుడు, ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ బ్రహ్మానందం వైరల్ మీమ్ అయిన నెల్లూరు పెద్దారెడ్డి తాలూకా టీ షర్ట్ ధరించి వార్తల్లోకి ఎక్కిన విషయం తెలిసిందే. దీంతో బన్నీ వేసుకున్న టీ షర్ట్ వైరల్ గా మారింది. అయితే ఈ విషయం గురించి ఒక టాలీవుడ్ జర్నలిస్ట్ బన్నీకి వార్తల్లో ఉండడం ఎలాగో బాగా తెలుసు అంటూ ఒక ట్వీట్ వేశారు. అయితే ఈ విషయం స్పందించిన నిర్మాత బన్నీ వాసు జర్నలిస్ట్‌కి గట్టి కౌంటర్ ఇచ్చాడు.ప్రపంచం గర్వించదగ్గ బ్రహ్మానందం గారి లాంటి ఒక హాస్య నటుడిపై బన్నీ గారు తన అభిమానం చూపించడం కూడా తప్పైపోయిందా..? దాన్ని కూడా ఇలా వక్రీకరించాలా సార్..? ఆయన వేసుకున్న టీ షర్టు మీద ఇలాంటి లాజిక్ అప్లై చేస్తారా..? అక్కడ తన అభిమాన హాస్యనటుడు పై బన్నీ గారి ప్రేమ మీకు కనిపించలేదా..? మీ దృష్టిలో బ్రహ్మానందం గారిని బన్నీ గారు హైలైట్ చేసిన పాజిటివ్ కోణం మీకు కనబడలేదు కానీ అందులో ఇలాంటి కోణం ఒకటి వెతికారు.వీలైతే గొడవలు ఆపుదాం.. మంచి విషయాలను పాజిటివ్ గా చెబుదాం. నాకు స్ఫూర్తినిచ్చిన మనిషి చిరంజీవి గారు అంటూ జాతీయ వేదికపై నిన్ననే బన్నీ గారు చాలా బాగా మాట్లాడారు. ఆ వీడియో మీ నాలెడ్జ్ లో రాలేదనుకుంటా.. అలాంటివి మీరు పట్టించుకోరు. అలాంటి వాటిని హైలెట్ చేస్తే మనసులో మాట కొంచెం పాజిటివ్ గా కనిపిస్తుంది. ఇటువంటివి రాస్తే కాస్త మంచి జరుగుతుంది. ఇప్పటికే ఉన్న పొగ చాలు.. ఇంకా కొత్తవి ఎందుకు సార్..? అంటూ బన్నీ వాసు రాసుకోచ్చాడు.

## ప్లేఆఫ్ రేసులో కేకేఆర్ నిలవాలంటే ఆర్ఆర్ గండం దాటాలి..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఐపీఎల్‌లో భాగంగా డిపెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో తలపడ నున్నది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి ప్లేఆఫ్ రేసులో నిలువాలని కేకేఆర్ కృతనిశ్చయంతో ఉన్నది. లీగ్ దశలో ఇంకా కేకేఆర్ మూడు మ్యాచులు ఆడాల్సి ఉంది. జట్టు అన్ని మ్యాచుల్లో గెలిస్తే 17 పాయింట్లతో సులభంగా టాప్-4లో ప్రవేశిస్తుంది. కేకేఆర్ ఈ నాలుగు మ్యాచులను హెూంగ్రౌండ్‌లోనే ఆడనున్నది. రాజస్థాన్‌తో మ్యాచ్ తర్వాత బుధవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో సొంత మైదానంలో బుధవారం ఆడనున్నది. ఆ తర్వాత మే 10న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మే 17న ఆడనున్నది. సన్‌రైజర్స్ జట్టు తడబడుతుండగా.. ఆర్‌సీబీ మాత్రం ఫుల్ ఫామ్‌లో ఉన్నది.ఈ క్రమంలో కోల్‌కతాలో చివరి మ్యాచ్ ఆసక్తికరంగా మారనున్నది. కేకేఆర్ ప్రస్తుతం సొంత మైదానంలో ఆడబోయే రెండు మ్యాచులపై దృష్టి సారించింది. ఈ సీజన్‌లో రాజస్థాన్, చెన్నై జట్లు ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించాయి. రెండు జట్లు ఒత్తిడి లేకుండా మైదానంలోకి అడుగు ఎట్టనుండగా.. ఆ రెండు జట్లను ఎదుర్కోవడం అంత తేలికేం కాదు. కేకేఆర్ జట్టుకు ఆందోళన కరమైన విషయం ఏంటంటే.. హెూంగ్రౌండ్‌లో జట్టు పేలవ ప్రదర్శన. ఈడెన్ గార్డెన్స్ కేకేఆర్ ఒకప్పుడు బలమైన జట్టుగా ఉండేది. కానీ, ఈ సారి ఇప్పటి వరకు హెూంగ్రౌండ్‌లో ఆడిన ఐదు మ్యాచుల్లో కేవలం ఒకదాంట్లో మాత్రమే గెలవగలిగింది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా పూర్తిస్థాయిలో జరుగలేదు. దాంతో రెండుజట్లకు ఒక్కో పాయింట్ లభించింది. కేకేఆర్ స్పిన్నర్లు బౌన్స్‌ను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యారు. అలాగే, బ్యాట్స్‌మెన్ సైతం ఆశించిన మేర రాణించలేకపోయారు. బ్యాటింగ్‌లో దూకుడు తగ్గింది. గతేడాది జట్టు దూకుడు కొనసాగించి టైటిల్‌ను సాధించింది. గత సీజన్‌లో అద్భుతంగా రాణించిన రింకు సింగ్.. ఈ సారి ఎనిమిది మ్యాచుల్లో కేవలం 169 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

## సూర్యవంశీ పక్కదారి పట్టకుండా బీసీసీఐ కాపాడుకోవాలి..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఒకే ఒక సెంచరీతో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని తనవైపు తిప్పుకున్న టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ. 14 ఏళ్ల చిరు ప్రాయంలో తన సెంచరీతో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. భవిష్యత్ టీమిండియాకు ముఖచిత్రంగా నిలిచాడు. దీంతో, అతడి భవిష్యత్తుకు ఢోకా ఉండదన్న వ్యాఖ్యలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అయితే, భారత క్రికెట్ సంబంధించి ప్రతి తరంలోనూ ఇలాంటి అద్భుత యువ క్రీడాకారులు తెరపైకి వచ్చారు. కొందరు మాత్రమే అంచనాలను అందుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించారు. మరికొందరు క్రికెట్ ప్రపంచంలోని పేరు ప్రఖ్యాతులు, డబ్బు చూసి పక్కదారి పట్టి కెరీర్‌ను నాశనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ కోచ్ గ్రెగ్ ఛాపెల్ కీలక వ్యాఖ్యలు చేశారు. సూర్యవంశీని కాపాడుకోవాలంటూ బీసీసీకి సూచన చేశారు.తన కాలమ్‌లో గ్రెగ్ ఛాపెల్.. సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "సచిన్ టెండుల్కర్ విజయానికి అతడి టాలెంట్ మాత్రమే కాదు. అతడి భావోద్వేగ పరిణితి, సచిన్‌కు చక్కటి మార్గనిర్దేశనం చేసిన చిన్ననాటి కోచ్, బాహ్య ప్రపంచపు సర్కస్‌లో పడి దారి తప్పకుండా కాపాడిన కుటుంబం సచిన్ విజయానికి కారణం. వినోద్ కాంబ్లీ సచిన్ అంత ప్రతిభావంతుడే. కానీ చిన్న వయసులో వచ్చిన గుర్తింపును హ్యాండిల్ చేయలేకపోయాడు. క్రమశిక్షణ తప్పాడు. చివరకు ఎంత వేగంగా ఎదిగాడో అంతే వేగంగా పతనమయ్యాడు. ప్రథ్వీ షా కూడా మరో యువ సంచలనం.

## పహల్గామ్ దాడి, ఆసియా కప్‌పై ప్రభావం.. జరగకపోతే ఎవరికి నష్టం..

**న్యూఢిల్లీ-నవభూమి:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22, 2025న జరిగిన ఉగ్రదాడి భారతదేశాన్ని కుదిపేసింది. బైసరన్ వ్యాలీలో జరిగిన ఈ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా, హిందువులను లక్ష్యంగా చేసుకున్న ఈ ఘటన 2008 ముంబై దాడుల తర్వాత అత్యంత ప్రాణాంతకంగా నిలిచింది. ఈ దాడి భారత్-పాకిస్థాన్ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపడమే కాక, సెప్టెంబర్‌లో జరగాల్సిన ఆసియా కప్ 2025 (%ూంఱఝ జబజూ% 2025) టోర్నమెంట్‌పై కూడా ప్రభావం చూపేలా ఉంది. అయితే ఈ దాడి ఆసియా కప్‌ను ఎలా ప్రభావితం చేస్తుంది.
ఆసియా కప్ 2025 పాకిస్థాన్?లో జరగాల్సి ఉంది. అయితే, పహల్గామ్ దాడికి పాకిస్థాన్‌లోని లష్కరే తోయిబాతో సంబంధం ఉన్న రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించినట్లు ప్రకటించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్?లో ఆడటం సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జాతీయ భద్రతను ప్రాధాన్యతగా భావిస్తూ, టోర్నమెంట్‌లో పాల్గొనకపోవచ్చని సంకేతాలు వస్తున్నాయి. వీసాలను రద్దు చేయడం..గతంలోనూ భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు క్రికెట్‌ను ప్రభావితం చేశాయి. 2019 పుల్వామా దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక క్రికెట్ ఆగిపోయింది. ఈసారి కూడా పహల్గామ్ దాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్థాన్?పై కఠిన చర్యలు తీసుకుంటుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**